


visit us @ http://epaper.suryaa.com

# సూర్య

నేటి దినపత్రిక
www.suryaa.com

సోమవారం | 18 డిసెంబర్ 2023 | హైదరాబాద్

సంపుటి 17 | సంచిక 57
| పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi




అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం - హేమంత ఋతువు, మార్గశిర మాసం శుక్ల షష్ఠి రా.6.29, ధనిష్ఠ ఉ 6.33, శతభిషం తె.4.53 వర్జ్యం. మ.1.15 నుంచి 2.44 వరకు
రాహుకాలం ఉ.7.30 నుంచి 9.00 వరకు, దుర్ముహూర్తం మ.12.16 నుంచి 1.00 వరకు తిరిగి మ.2.29 నుంచి 3.13 వరకు

## ఇంటింటికి రాముడొస్తున్నాడు



● అలాంటి వారు ఇతరుల దృష్టిని ఆకర్షించలేరు ● పార్లమెంట్‌లో భద్రత ఉల్లంఘనపై ఆందోళన ● పార్లమెంట్‌లో భద్రత ఉల్లంఘన సహించరానిది ● ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని ఆదేశం ● లోతైన దర్యాప్తు జరిపి సూత్రధారులను కఠినంగా శిక్షిస్తాం ● ప్రధాని మోడీ ప్రకటన ● దీనిపై రాజకీయం చేయవద్దని ప్రతిపక్షాలకు హితవు

పార్లమెంట్‌లో భద్రత ఉల్లంఘనపై ప్రధాని నరేంద్ర మోడీ మరొక సారి ఆందోళన వ్యక్తం చేశారు. పార్లమెంట్‌లో ఈ నెల 13న జరిగిన ఘటన ఆందోళన కలిగిస్తోందని, ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని, మూలాలను బయటకు తీయాలని ప్రధాని మోడీ సూచించారు. ఇది చాలా తీవ్రమైన విషయమని ప్రధాని మోడీ పేర్కొంటూ, దాడిపై లోతైన దర్యాప్తు జరిపి సూత్రధారులను కఠినంగా శిక్షిస్తామని చెప్పారు. ఘటనపై రాజకీయం చేయవద్దని ప్రతిపక్షాలకు ఆయన హితవు పలికారు. ఇదే కాకుండా జమ్మూ కాశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు, 5 రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు, బీజేపీ గెలిచిన మూడు రాష్ట్రాల్లో కొత్త వారిని ముఖ్యమంత్రిగా ఎన్నుకోవడం, రామ మందిరం, ఇండియా కూటమి, సంక్షేమ పథకాల అమలు, ప్రపంచ పరిస్థితులతో సహా అనేక అంశాలపై ప్రధాని మోడీ మాట్లాడారు. హిందీ పత్రిక 'దైనిక్ జాగరణ్'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రధాని పలు విషయాలు పంచుకున్నారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ మరొక సారి చరిత్రాత్మక విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అదే సమయంలో రామ మందిర ప్రారంభోత్సవాన్ని ప్రత్యేక రోజుగా మోడీ అభివర్ణించారు.



6లో


## హస్తినకు సీఎం రేవంత్ రెడ్డి



● రేపు హైకమాండ్‌తో చర్చ ● మంత్రివర్గ విస్తరణపై అగ్ర నేతలతో భేటీ ● ఇక కార్పొరేషన్ పదవుల పందేరానికి శ్రీకారం ● అధిష్ఠాన వర్గం గ్రీన్ సిగ్నల్ ఇచ్చే అవకాశం ● పార్లమెంట్ ఎన్నికలపై ముందస్తు వ్యూహం ఖరారు ● ఆరు గ్యారెంటీలపై మల్లికార్జున ఖర్గేకు వివరించనున్న ముఖ్యమంత్రి

వివరాలు-3లో

## కేరళలో కరోనా కొత్త సబ్ వేరియంట్



6లో

● 79 ఏళ్ల వృద్ధురాలిలో కొత్త జేఎన్.1 సబ్ వేరియంట్ ● వృద్ధురాలి శాంపిల్‌ను జీనోమిక్స్ కన్సార్షియం పరిశీలించగా సబ్ వేరియంట్ ఉనికి వెల్లడి

## బదలీల కుదుపు : ఐఏఎస్‌లకు స్థాన చలనం



3లో

● 11 మందికి పోస్టింగులు ● ఎలక్షన్ కమిషన్ బదలీ చేసిన శ్రీనివాస్ రాజు, శ్రీదేవిలకు సైతం పోస్టింగ్‌లు ● ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

## వైసీపీకి రిటైర్మెంట్ టైమ్ దగ్గరపడింది

● పాలన అంటే వాళ్లకు కామెడీ అయిపోయింది ● వైసీపీలో మాట్లాడే వారిలో ఎక్కువ మంది ఐటమ్ రాజాలు, ఐటమ్ రాణులే : జనసేన ప్రధాన కార్యదర్శి నాగబాబు



2లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## ఏపీతో వైసీపీ ఆడుకుంటోంది




2లో

రాష్ట్ర వ్యాప్త పర్యటన ద్వారా తొమ్మిదిన్నరేళ్లలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేసిన అభివృద్ధిని ప్రజలకు తెలియజేస్తున్నామని కేంద్ర మాజీ మంత్రి, ఏపీ బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి తెలిపారు. ఆదివారం మీడియాతో మాట్లాడుతూ జిల్లా వాసుల కోసం 216 జాతీయ రహదారి రూ. 316 కోట్లతో అభివృద్ధి చేశాం

## రైతుల త్యాగం వృథా కానివ్వం

● జగన్ తప్పులు సరిచేస్తాం ● అక్రమ మైనింగ్‌తో జనావాసాల్లోకి ఏనుగులు ● తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు



2లో

నాలుగేళ్లుగా ఆంధ్రప్రదేశ్‌ను రాజధాని లేని రాష్ట్రంగా సీఎం జగన్ మోహన్ రెడ్డి మార్చారని తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు దుయ్యబట్టారు. స్వీయ ఆర్థికాభివృద్ధి ప్రాజెక్టు అమరావతిని 4 ఏళ్లుగా నిర్వీర్యం చేశారని ఆయన మండిపడ్డారు. ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు. అత్యాశ, అసూయతో జగన్ తీసుకున్న విధ్వంసకర నిర్ణయాల వల్ల భూములు ఇచ్చిన వేల మంది రైతులు రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు.

## సీఎం రేవంత్ రెడ్డితో ఆర్బీఐ మాజీ గవర్నర్ భేటీ

● ముఖ్యమంత్రి నివాసానికి రఘురాం రాజన్ ● రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, అభివృద్ధిపై చర్చ ● డిప్యూటీ సీఎం భట్టి, ఐటీ మంత్రి శ్రీధర్ బాబు హాజరు



వివరాలు-3లో

## అంతా ఇంతే!



మీ నాలుగేళ్ల పాలన జగనాసుర పాలన అంటున్నారు సార్

## జగన్ విధ్వంసానికి నాలుగేళ్లు

● ప్రజా రాజధాని అమరావతి అజరామరమై నిలుస్తుంది ● సీఎం జగన్‌రెడ్డి మహిళలను మోసం చేశాడు ● కాపులకు గతంలో అమలు చేసిన సంక్షేమ పథకాలను పునరుద్ధరిస్తాం ● టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్

మూడు ముక్కలాటతో ప్రజా రాజధాని అమరావతిని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి నాశనం చేశారని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ అన్నారు. రాజధాని అమరావతి పరిరక్షణ ఉద్యమానికి నేటితో నాలుగేళ్లు పూర్తైన సందర్భంగా లోకేశ్ ట్వీట్ చేశారు. జగన్ విధ్వంసం ఆరంభించి నాలుగేళ్లు పూర్తయ్యాయి. రూ.వేల కోట్ల విలువైన భవనాలను శిథిలం చేశారు. భూములు ఇచ్చిన రైతులను హింసించారు. రోడ్లు, మౌలిక సదుపాయాలు ధ్వంసం చేయించారు. జగన్ అరాచక పాలన మూడు నెలల్లో ముగిసిపోతుంది. ప్రజా రాజధాని అమరావతి అజరామరమై నిలుస్తుందని లోకేశ్ పేర్కొన్నారు.



2లో

## సౌతాఫ్రికాపై భారత్ ఘన విజయం

● టీ20లా ముగిసిందిగా ● సఫారీలను చిత్తు చేసిన యువ టీమిండియా ● బౌలింగ్, బ్యాటింగ్‌లో అదరగొట్టిన యువ భారత్ ● అరంగేట్రంలోనే అదరగొట్టిన కొత్త కుర్రాడు ● జోహన్నెస్‌బర్గ్‌లో తొలి వన్డే మ్యాచ్ దక్షిణాఫ్రికాపై 8 వికెట్ల తేడాతో నెగ్గిన టీమిండియా

దక్షిణాఫ్రికా పర్యటనలో భాగంగా వన్డే మ్యాచ్‌ల సిరీస్‌లో టీమిండియా శుభారంభం చేసింది. బంతితో, బ్యాటుతో రాణించి సొంత గడ్డపై ప్రొటీస్ జట్టును భారత్ చిత్తు చేసింది. ఫలితంగా 3 మ్యాచ్‌ల సిరీస్‌లో 1-0తో ఆధిక్యంలోకి భారత్ వెళ్లింది.



5లో

## 10 లక్షలకు పైగా ఓట్ల తొలగింపునకు టిడిపి కుట్ర : ఎంపి విజయసాయిరెడ్డి




విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : వైఎస్ఆర్ సిపికి అనుకూలంగా ఉన్న ఓట్ల తొలగింపే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ కుట్రలు చేస్తుందని రాజ్యసభ,వైఎస్ఆర్ సిపి జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి అన్నారు. ఈ మేరకు సోషల్ మీడియాలో ఆదివారం ఒక ప్రకటనను విడుదల చేశారు..మై పార్టీ డ్యాష్ బోర్డు.కామ్ పేరుతో ఓటర్ల వ్యక్తిగత సమాచార సేకరణను ఆ పార్టీ ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు. చనిపోయారని, నకిలీవని, వలస పోయారని, రెండు చోట్ల ఓట్లు ఉన్నాయని, రకరకాల సాకులు చూపిస్తూ ఓట్ల తొలగింపుకు దరఖాస్తులు చేస్తుందని చెప్పారు. ఓటర్ల జాబితాలో అక్రమాలకు పాల్పడడం ద్వారా ఎన్నికల్లో గెలుపొందడానికి కుట్రలు చేయడం టిడిపికి అలవాటు గా మారిందని ఆయన అగ్రహం వ్యక్తం చేశారు.

వైద్య రంగంలో ఏపీ నెంబర్ వన్ : ప్రైవేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సదుపాయాలు, వైద్యులు అందుబాటు, శానిటేషన్ ఇతర సదుపాయాలు కల్పనపై సీఎం జగన్ నేతృత్వంలోని ప్రభుత్వం మొదటి నుంచి ప్రత్యేకంగా దృష్టి సారించిందని చెప్పారు.. నాడు నేడు కింద ప్రభుత్వ ఆసుపత్రుల రూపురేఖల్లో సమూల మార్పులు తీసుకొచ్చిందన్నారు. ఫలితంగా ప్రభుత్వాసుపత్రిలో స్వచ్ఛత పరిశుభ్రమైన వాతావరణంలో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయన్నారు. దేశంలోనే కాయకల్ప గుర్తింపు కలిగిన అత్యధిక ఆసుపత్రులు మన రాష్ట్రంలో ఉండడం ఇందుకు నిదర్శనంగా నిలుస్తోందని చెప్పారు.

# రైతుల త్యాగం వృథా కానివ్వం

**● జగన్ తప్పులు సరిచేస్తాం ● అక్రమ మైనింగ్‌తో జనావాసాల్లోకి ఏనుగులు**
**● తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు**



అమరావతి, సూర్య బ్యూరో ప్రతినిధి : నాలుగేళ్లుగా ఆంధ్రప్రదేశ్‌ను రాజధాని లేని రాష్ట్రంగా సీఎం జగన్ మోహన్ రెడ్డి మార్చారని తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు దుయ్యబట్టారు.

స్వీయ ఆర్థికాభివృద్ధి ప్రాజెక్టు అమరావతిని 4 ఏళ్లుగా నిర్వీర్యం చేశారని ఆయన మండిపడ్డారు. ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు. అత్యాశ, అసూయతో జగన్ తీసుకున్న విధ్వంసకర నిర్ణయాల వల్ల భూములు ఇచ్చిన వేల మంది రైతులు రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు.

తెలుగుదేశం అధికారంలోకి రాగానే 3 నెలల్లో జగన్ చేసిన తప్పులన్నీ సరిచేస్తామని హామీ ఇచ్చారు.

రైతుల త్యాగం వృథా కాదని ఈ సందర్భంగా చంద్రబాబు భరోసా ఇచ్చారు.

అక్రమ మైనింగ్‌తో ఏనుగులు జనావాసాల్లోకి ఏనుగులు : చిత్తూరు జిల్లా కలెక్టర్‌కు టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు లేఖ రాశారు.

కుప్పం నియోజకవర్గంలో ఏనుగుల దాడులను అరికట్టాలని లేఖలో కోరారు. అక్రమ మైనింగ్‌తో అవి జనావాసాల్లోకి వస్తున్నాయని, ఏనుగుల దాడుల్లో ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని పేర్కొన్నారు.

# బీసీలకు విజయవాడ ఎంపీ సీటు కేటాయించాలి

విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం ఆధ్వర్యంలో హోటల్ ఐలాపురం కన్వెన్షన్ సెంటర్లో బీసీ మేధావుల సమావేశం జరిగినది. ఈ సమావేశంలో విజయవాడ పార్లమెంటరీ పరిధిలోని ఏడు నియోజకవర్గాల నుండి దాదాపు 30 పైగా కుల సంఘాలు పాల్గొని చర్చించి ఏక వాక్య తీర్మానంగా విజయవాడ ఎంపీ సీటు బీసీలకు కేటాయించాలని కోరారు. ఈ సమావేశానికి సభా అధ్యక్షత వహించిన బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఎన్ మారేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న ప్రధాన పార్టీల అధ్యక్షులకు వైయస్ జగన్మోహన్ రెడ్డి కి, ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిజెపి పార్టీ అధ్యక్షులు జనసేన పార్టీ అధ్యక్షులకు ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం తరఫున విజయవాడ పార్లమెంటు చరిత్రను పరిశీలించి బీసీలకు విజయవాడ ఎంపీ సీటు కేటాయించాలని విజ్ఞప్తి చేస్తున్నాం. 1952 నుండి 2019 వరకు 17 సార్లు పార్లమెంటుకు ఎన్నికలు జరిగితే ఒక్కసారి కూడా బీసీకి అవకాశం రాకపోవడం దురదృష్టకరం. దాదావు 70 సంవత్సరాలు పైగా ఒకే సామాజిక వర్గం చేతిలో విజయవాడ ఎంపీ సీటు ఉండడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. ప్రస్తుతం విజయవాడ పార్లమెంటు పరిధిలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉంటే రెండు నియోజకవర్గాలు రిజర్వ్ ఉండగా మిగతా ఐదు నియోజకవర్గాల్లో ఒక్క బీసీ ఎమ్మెల్యే కూడా లేకపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. విజయవాడ పార్లమెంటు పరిధిలో 16 లక్షల జనాభా ఉంటే దానిలో 8 లక్షల పైగా మైనార్టీలతో కలుపుకొని బీసీలు ఉన్నారని, ఎస్సీ ఎస్టీ సోదరులు 4 లక్షలు ఉన్నారు కావు సోదరులు రెండు లక్షలు ఉన్నారు మొత్తం జనాభాగా 14 లక్షలు కలిగి ఉన్నారని చెప్పారు. ఇప్పటికే ఎస్సీ ఎస్టీ, బీసీ, మైనార్టీలు, కావు సోదరులు మద్దతు కూడగట్టామని, రాబోయే రోజుల్లో విస్తృత స్థాయిలో బీసీ సమావేశాలు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. రాబోయే సమావేశం తిరువూరు నియోజకవర్గంలో నిర్వహించనున్నామని, నూటికి నూరు శాతం బెజవాడ గడ్డ బీసీల అడ్డా అని వచ్చే ఎన్నికల్లో నిరూపించబోతున్నామని తెలియజేస్తున్నాం. రాజకీయాలకు కేంద్ర బిందువు రాజకీయ చైతన్యానికి మారుపేరు విజయవాడ పార్లమెంటు స్థానాన్ని బీసీలకు కేటాయించాలని అన్ని పార్టీలను కోరుతున్నామన్నారు. విజయవాడ సీటు బీసీకి కేటాయించాలని డిమాండును ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం ఆధ్వర్యంలో బలంగా తీసుకెళ్తామని తెలియజేస్తూ దీనికి మీడియా సహాయ సహకారాలు కావాలని కోరుతున్నాం. రాబోయే రోజుల్లో మిగతా మీడియా సంస్థలు , ప్రింట్ మీడియా సహాయ సహకారాలు ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘానికి కావాలని కోరారు.

# సామాజిక న్యాయానికి చాంపియన్ జగన్




**● రైతుల ముసుగులో టీడీపీ పెయిడ్ ఆర్టిస్టులు నాలుగేళ్ల పండుగ చేసుకుంటున్నారు ● అమరావతిలో చంద్రబాబు దోపిడీకి అడ్డుకట్ట వేసి నాలుగేళ్లు అయింది ● కొంత మంది వ్యక్తులు దాన్ని రియల్ ఎస్టేట్‌గా మార్చి వేల కోట్లు దండుకున్నారు ● జగన్ వచ్చిన తరువాత వారికి న్యాయం జరుగుతోంది ● చంద్రబాబు కులరాజధాని కడుతున్నాడని, సంపద కొడుక్కి దోచిపెడుతున్నాడని పవన్ ఆనాడు అన్నాడు ● ఇప్పుడు సిగ్గు శరం, చీమూ నెత్తురు లేకుండా చంద్రబాబు చంకనాకుతున్నాడు**

గోపాలపురం, నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి : ఏ ముఖ్యమంత్రి జగనన్నలాగా సామాజిక న్యాయం పాటించలేదని హోం మంత్రి తానేటి వనిత కొనియాడారు. జ్యోతిరావు పూలే, బాబు జగ్జీవన్‌రామ్ ఆశయాలను సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆచరణలో చూపారన్నారు. తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గంలో జరిగిన సామాజిక సాధికార బస్సు యాత్రలో మంత్రులు కారుమూరి నాగేశ్వరరావు, చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, ఎమ్మెల్యే తలారి వెంకట్రావ్‌లతో కలిసి వనిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. స్కూళ్లలో డ్రాప్ అవుట్స్ ఉండకూడదని అమ్మ ఒడి పథకాన్ని సీఎం జగన్ తీసుకువచ్చారు. గతంలో మన పిల్లల కోసం ఆలోచించిన సీఎంను చూశారా? సీఎం జగన్మోహన్ రెడ్డి మన బిడ్డల చదువులు, ఆరోగ్యం కోసం కృషి చేస్తున్నారు. మహిళా సాధికారత కోసం చేయూత, కావు నేస్తం, ఇచ్చారు. అగ్ర వర్ణాల్లో ఉన్న పేదలను గుర్తించిన సీఎం మన జగనన్న 32లక్షల ఇళ్ళ స్థలాలు ఉచితంగా ఇచ్చారు. మహిళకు పుట్టింటి కానుకగా ఇంటి స్థలాన్ని ఇచ్చారుఅని వనిత చెప్పారు. గ్రామ సచివాలయం వ్యవస్థతో జగనన్న పాలన మన ముంగిటకు చేర్చారు. ప్రజల్లోకి వెళ్ళలేక ప్రతి పక్షాలు.. చిన్న పిల్లల ట్యాబ్‌లపై బురద చల్లుతున్నారు. ట్యాబ్‌లను సైతం రాజకీయలకు వాడుకుంటున్నారు. మీ పిల్లలు ఇంగ్లిష్ మీడియం చదవవచ్చు కానీ పేదలు చదవ కూడదా...?దళితులకు పెద్ద పీట వేస్తూ నన్ను హోం మంత్రిని చేశారని వనిత తెలిపారు. మంత్రి చెల్లుబోయిన మాట్లాడుతూ మహిళా సాధికారితకు సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పెద్ద పీట వేశారు.చంద్ర బాబు ఒక అబద్ధం. పిల్లనిచ్చిన మామను వెన్నుపోటు పొడిచాడు. వైఎస్ఆర్ ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇస్తే దానిలో కోతలు పెట్టాడు. రైతులు, డ్వాక్రా మహిళలను రుణమాఫీ పేరు చెప్పి మోసం చేశాడు. 2లక్షల 60వేల కోట్ల రూపాయలను పేదలకు ఇచ్చింది సీఎం జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. మంత్రి కారుమూరి మాట్లాడుతూ ఏపీలో 11శాతం ఉన్న పేదరికాన్ని ఆరు శాతానికి సీఎం జగన్మోహన్‌రెడ్డి తగ్గించారు. దోపిడీ దారులు చంద్రబాబు హయాంలో ఉండేవారు. సీఎం జగన్మోహన్ రెడ్డి హయాంలో అమ్మ ఒడితో పిల్లలను బడిబాట పట్టేలా చేశారు. రూ.65వేల కోట్లు పిల్లల విద్యకు ఖర్చు పెట్టారు. పెత్తందారులు, ఎల్లో మీడియా, చంద్రబాబు పేద పిల్లల విద్య పై విషం చిమ్ముతున్నారు. పిల్లల భవిష్యత్తు కోసం కృషి చేసింది సీఎం జగన్మోహన్‌రెడ్డిఅని తెలిపారు.

# జగన్ విధ్వంసానికి నాలుగేళ్లు

**● ప్రజా రాజధాని అమరావతి అజరామరమై నిలుస్తుంది ● సీఎం జగన్‌రెడ్డి మహిళలను మోసం చేశాడు ● కాపులకు గతంలో అమలు చేసిన సంక్షేమ పథకాలను పునరుద్ధరిస్తాం**
**● టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్**

విశాఖపట్నం, సూర్య ప్రధాన ప్రతినిధి : మూడు ముక్కలాటతో ప్రజా రాజధాని అమరావతిని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి నాశనం చేశారని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ అన్నారు. రాజధాని అమరావతి పరిరక్షణ ఉద్యమానికి నేటితో నాలుగేళ్లు పూర్తన సందర్భంగా లోకేశ్ ట్వీట్ చేశారు. జగన్ విధ్వంసం ఆరంభించి నాలుగేళ్లు పూర్తయ్యాయి. రూ.వేల కోట్ల విలువైన భవనాలను శిథిలం చేశారు. భూములు ఇచ్చిన రైతులను హింసించారు. రోడ్లు, మౌలిక సదుపాయాలు ధ్వంసం చేయించారు. జగన్ అరాచక పాలన మూడు నెలల్లో ముగిసిపోతుంది. ప్రజా రాజధాని అమరావతి అజరామరమై నిలుస్తుందని లోకేశ్ పేర్కొన్నారు.



సీఎం జగన్‌రెడ్డి మహిళలను మోసం చేశాడు : జగన్ అధికారంలోకి రావడానికి చాలా హామీలు ఇచ్చి మహిళలను మోసం చేశాడని తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తెలిపారు. ఆదివారం నాడు పెందుర్తి నియోజకవర్గం పరవాడలో నారా లోకేష్‌ని డ్వాక్రా మహిళలు, కావు సామాజికవర్గీయులు కలిశారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ కావు రిజర్వేషన్ల విషయంలో మాటతప్పి మడమతిప్పాడు. కావు రిజర్వేషన్ల విషయంలో గతంలో అసెంబ్లీలో చేసిన తీర్మానానికి, టీడీపీ కట్టుబడి ఉంది. కావులకు గతంలో అమలు చేసిన సంక్షేమ పథకాలను పునరుద్ధరిస్తామని నారా లోకేష్ పేర్కొన్నారు.

అధికారంలోకి వచ్చిన వెంటనే జీఓ 229 అమలు చేస్తాం : తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే జీఓ 229 అమలు చేస్తామని టీడీపీ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. ఆదివారం పరవాడ సంతబయలు వద్ద పంచగ్రామల ప్రజలతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నారా లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ పంచగ్రామాల ప్రజలు పడుతున్న బాధలు నాకు తెలుసు. ఈ సమస్య పై నాకు పూర్తి అవగాహన ఉంది. 12 వేల ఎకరాలు, 18 వేల ఇళ్లకు సంబంధించిన సమస్య ఇది. లక్ష మంది ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. పిల్లల పెళ్లిళ్లు, చదువులు, వైద్యం, ఇతర అవసరాల కోసం ఆస్తులు అమ్ముకునే హక్కు లేకుండా పోయింది. కనీసం ఇంటి రిపేర్లు చేసుకునే పరిస్థితి లేదు. ఈ సమస్య పరిష్కారానికి కృషి చేసింది చంద్రబాబు. జీఓ 578 తీసుకొచ్చి రెగ్యులరైజ్ చేయాలని టీడీపీ ప్రభుత్వం ప్రయత్నించింది.వైఎస్ రాజశేఖర్‌రెడ్డి డబ్బులు కట్టొద్దు. నేను వచ్చి ఉచితంగా రెగ్యులరైజ్ చేస్తానని చెప్పారు. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత కమిటీ వేసి సమస్యను మరింత జటిలం చేశారు. ఈ సమస్య పరిష్కారానికి చంద్రబాబు ప్రయత్నం చేశారు. టీడీపీ మంత్రులు, ఎమ్మెల్యేలు పంచగ్రామాల సమస్య పరిష్కారానికి కృషి చేశారని నారా లోకేష్ తెలిపారు.



జీఓ 229 అమలు కాకుండా వైసీపీ కాలక్షేపం : వైసీపీ లీగల్ సెల్‌లో పనిచేసే వారు కోర్టుకి వెళ్లి జీఓ 229 అమలు కాకుండా చేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే నెలలో సమస్య పరిష్కరిస్తానని పాదయాత్ర సమయంలో జగన్‌రెడ్డి హామీ ఇచ్చాడు. బిల్డప్ బాబాయ్ అదీప్ రాజ్ ఎమ్మెల్యే అయిన వెంటనే సమస్య పరిష్కారం చేస్తానని చెప్పి చెతులెత్తేశాడు. నాలుగున్నరేళ్లుగా కమిటీ పేరుతో వైసీపీ ప్రభుత్వం కాలక్షేపం చేసింది. ఈ జీవోపై ఒక్క అడుగు ముందుకు వెళ్లలేదు. సమస్య పరిష్కారానికి కృషి చేసింది టీడీపీ. సమస్య పరిష్కారం కాకుండా అడ్డుకుంది వైసీపీ. మన ప్రభుత్వం వచ్చిన వెంటనే ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తాం. ఇళ్ల సమస్యతో పాటు రైతుల సమస్యను కూడా పరిష్కరిస్తాం. టీడీపీ హయాంలో ఇళ్లు రిపేర్లు చేసుకోవడానికి అవకాశం ఇచ్చాం. వైసీపీ ప్రభుత్వం కనీసం రిపేర్లు కూడా చేయలేదని నారా లోకేష్ పేర్కొన్నారు.

## వైసీపీకి రిటైర్మెంట్ టైమ్ దగ్గరపడింది



నెల్లూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : వైసీపీ నాయకులకు పరిపాలన అంటే పెద్ద కామెడీ అయిపోయింది. చివర్లో నోట్లు ఇస్తే ఓట్లు వేస్తారనే గుడ్డి నమ్మకంతో ఈ నాలుగున్నరేళ్లు అభివృద్ధిని గాలికొదిలేశారు. ఎన్నికలకు మరో మూడు నెలలే సమయం ఉంది. ఈ విలువైన కాలంలో మనందరం కలసికట్టుగా వైసీపీ వైఫల్యాలను ప్రజా క్షేత్రంలో ఎండగట్టగలిగితే రాష్ట్రం నుంచి వైసీపీని తరిమేయొచ్చని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ నాగబాబు గారు అన్నారు. మనం పోరాడుతున్నది ఒక బ్రహ్మ రాక్షసుడుతో... కలసికట్టుగా పని చేయకపోతే ఆ రాక్షసుడుని ఓడించలేమన్నారు. ఆదివారం నెల్లూరు నగరంలోని రవీంద్రనాథ్ ఠాగూర్ హాల్ లో నెల్లూరు సిటీ, కొవూరు, సూళ్ళూరుపేట నియోజకవర్గ జనసేన నాయకులు, జన సైనికులు, వీర మహిళలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగబాబు మాట్లాడుతూ జనసేన పార్టీ అనేది కుటుంబం. జన సైనికులు, వీర మహిళలే పార్టీకి ఆక్సిజన్. ఎన్ని ఒడిదొడుకులు ఎదురైనా వాళ్ల అండతోనే పార్టీ దశాబ్ద కాలంగా ఏ ఆటంకం లేకుండా ముందుకు నడుస్తోంది. పార్టీలో జన సైనికుడు, వీర మహిళలకు మించిన పెద్ద పదవి ఏదీ లేదు. అధినేత పవన్ కళ్యాణ్, పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ ఒకటికి పదిసార్లు ఆలోచించాకే పార్టీలో ఎవరికైనా బాధ్యతలు ఇస్తారు. వాళ్లు నియమించిన వ్యక్తిని ఎవరైనా తక్కువ చేయడం, కించపరచడం వంటివి చేస్తే అది పవన్ కళ్యాణ్ , మనోహర్ ని అవమానించినట్లే.

హాఫ్ బ్రెయిన్ మంత్రులు పాలిస్తున్నారు : ఒక మంత్రేమో పథకాలు ముఖ్యమా? రోడ్లు ముఖ్యమా? అని అడుగుతాడు. ఇంకో మంత్రి ఎక్కువ మంది చదువుకోవడం వల్ల రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య పెరిగింది అని మాట్లాడతాడు. స్థానిక వైసీపీ ఎమ్మెల్యే ఇరిగేషన్ మంత్రిగా ఉన్న సమయంలో పోలవరం ప్రాజెక్టును ఏడాదిలో పూర్తి చేస్తామని ప్రగల్భాలు పలికాడు. వైసీపీ పాలన నాలుగున్నరేళ్లు పూర్తయినా ప్రాజెక్టులో పురోగతి లేదు. తర్వాత వచ్చిన ఇరిగేషన్ మంత్రిని పోలవరం ఎప్పుడు పూర్తవుతుంది అని అడిగితే త్వరలోనే పూర్తి చేస్తాం అని చెప్పారు. ఇప్పుడు అదే ప్రశ్న వేస్తే ఎప్పుడు పూర్తవుతుందో చెప్పలేం అని మాట్లాడుతున్నాడు. పాలన అంటే వైసీపీ నాయకులకు పెద్ద కామెడీ అయిపోయింది. ఇలాంటి హాఫ్ బ్రెయిన్ వ్యక్తులు మంత్రులుగా మన రాష్ట్రాన్ని పాలిస్తుంటే అభివృద్ధి ఇంకెక్కడ జరుగుతుంది. వైసీపీ పార్టీ నుంచి మీడియా ముందుకు వచ్చి మాట్లాడేవాళ్లలో చాలా మంది ఐటమ్ రాజాలు, ఐటమ్ రాణులే ఉన్నారు. ఎప్పుడు ఏం మాట్లాడతారో వాళ్లకే తెలియదు. కొవూరు ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి అయితే నోటికి ఏదీ వస్తే అది మాట్లాడతారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాలన చూసి వైఎస్ జగన్ కు ఓటు వేసినట్లు... ప్రసన్నకుమార్ రెడ్డి తండ్రి నల్లపురెడ్డి శ్రీనివాస్ రెడ్డి ని చూసి ఆయన్ను గెలిపించారు. ఆయన ఎప్పుడు ఏం మాట్లాడతాడో ఆయనకే తెలియదు. నోటికొచ్చినట్లు మాట్లాడతాడు. తిరుమల ఘాట్ రోడ్డులో ఒక చిన్నారిని చిరుతపులి చంపేస్తే తల్లిదండ్రుల మీద అనుమానం ఉంది అంటాడు. ఇంకో వైసీపీ మంత్రి ఆడబిడ్డలపై అత్యాచారం జరిగితే తల్లిదండ్రుల పెంపకం సరిగా లేదని మాట్లాడతారు. చివరకు వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి సైతం పవన్ కళ్యాణ్ పై వ్యక్తిగత విమర్శలు చేస్తాడు. ఏం ముఖ్యమంత్రి కుటుంబ వ్యక్తిగత విషయాలు మాకు తెలియదా? వాళ్ల తాత ముత్తాతల చరిత్ర మొత్తం తెలుసు.

## ఒకచోట చెల్లని నేతలు మరోచోట చెల్లుతారా?



శ్రీకాకుళం, సూర్య బ్యూరో ప్రతినిధి : రాష్ట్రంలో సహజ వనరుల్ని వైసీపీ నేతలు దోపిడీ చేస్తున్నారని టీడీపీ ఏపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఆరోపించారు. రూ.వేల కోట్ల విలువైన క్వార్ట్జ్‌ను మంత్రి కాకాణి అక్రమంగా విక్రయిస్తున్నారని, ఆయనపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఒకచోట చెల్లని నేతలు మరోచోట చెల్లుతారా?: వైసీపీ ప్రభుత్వం వెంటిలేటర్‌పై ఉందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. శ్రీకాకుళం జిల్లా టీడీపీ కార్యాలయంలో పార్టీ శ్రేణులతో సమావేశమైన ఆయన ఈనెల 20వ తేదీన యువగళం పాదయాత్ర ముగింపు సభపై దిశానిర్దేశం చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ సీఎం జగన్ సహా వైసీపీ నేతలు అందరూ అవినీతిలో కూరుకుపోయారని ఆరోపించారు. ఒక నియోజకవర్గంలో చెల్లని వైసీపీ నేతలు మరోచోట చెల్లుతారా అని ప్రశ్నించారు.

## ఆంధ్ర రాష్ట్రంతో వైసీపీ ప్రభుత్వం ఆడుకుంటోంది



ఏలూరు, సూర్య బ్యూరో ప్రతినిధి : రాష్ట్ర వ్యాప్త పర్యటన ద్వారా తొమ్మిదిన్నరేళ్లలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేసిన అభివృద్ధిని ప్రజలకు తెలియజేస్తున్నామని కేంద్ర మాజీ మంత్రి, ఏపీ బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి తెలిపారు. ఆదివారం మీడియాతో మాట్లాడుతూ జిల్లా వాసుల కోసం 216 జాతీయ రహదారి రూ. 316 కోట్లతో అభివృద్ధి చేశాం. జిల్లాలో 75 కోట్లతో పలు రైల్వేస్టేషన్ల అభివృద్ధి చేశాం. కోటిపల్లి– నర్సాపురం రైల్వే లైన్ పనులకు 75 శాతం కేంద్ర ప్రభుత్వం నిధులు ఇచ్చింది.. కానీ ఏపీ ప్రభుత్వ వాటా 25 శాతం నిధులు విడుదల కాలేదు. రూ. 330 కోట్ల కేంద్ర నిధులతో నర్సాపురం మండలం సరిపల్లి గ్రామంలో ఆక్వా పార్క్ ఏర్పాటు చేశాం. జిల్లాకు లక్షా 5 వేల ఇళ్లను కేంద్రం మంజూరు చేస్తే ఎన్ని ఇళ్లు నిర్మించారో జగన్ ప్రభుత్వం సమాధానం చెప్పాలి. జగన్ ప్రభుత్వం రూ .170 కోట్లకు టిడ్కో గృహాలను తాకట్టు పెట్టి పేదలకు నోటీసులు ఇవ్వడం దారుణం. రాష్ట్ర ప్రభుత్వ చేస్తున్న అన్యాయాలపై ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడుతున్నారు. సాగు నీరు కాల్వల అభివృద్ధికి కేంద్ర నిధులు ఇస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తూ రైతులకు అన్యాయం చేస్తోంది. ఆడుదాం ఆంధ్ర పథకం కాదు.. ఆంధ్ర రాష్ట్రంతో వైసీపీ ప్రభుత్వం ఆడుకుంటోంది. రాష్ట్రంలో వైసీపీ నిరంకుసత్వ పరిపాలన సాగుతోందిని దగ్గుబాటి పురందేశ్వరి పేర్కొన్నారు.

## ఆంధ్ర రత్న భవన్‌లో పట్టాభికి నివాళి

విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : విజయవాడ ఆంధ్ర రత్న భవన్ లో శ్రీ భోగరాజు పట్టాభి సీతారామయ్యకు ఘన నివాళులు అర్పించారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆర్ .శ్రీరామమూర్తి ఆధ్వర్యంలో పట్టాభి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ముఖ్యఅతిథిగా విజయవాడ నగర అధ్యక్షులు నరహరశెట్టి నరసింహారావు విచ్చేశారు.ఆంధ్రా బ్యాంకు వ్యవస్థాపకులుగా కాంగ్రెస్ పార్టీ అగ్రనులుగా ఎదిగిన పట్టాభి ని క్రమశిక్షణ గల నాయకుడు శ్రీరామమూర్తి కొనియాడారు. పట్టాభి సీతారామయ్య చిత్రపటానికి నివాళులు అర్పించిన వారిలో రాష్ట్ర ఉపాధ్యక్షులు వి .గురునాథం ,జనరల్ సెక్రెటరీ మహమద్ అన్సారి, షేక్ నాగూర్ ,వాణిజ్య విభాగం ఛైర్మన్ గణేష్ కుమార్ ,ఇమ్రాన్ తో పాటు పలువురు కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొని ఘన నివాళులు అర్పించారు



## కేంద్ర సర్వీస్ నుంచి తెలంగాణ రాష్ట్ర సర్వీసులోకి ఆమ్రపాలి రాక

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్:కేంద్రంలో విధులు నిర్వహించిన ఐఏఎస్ అధికారిణి ఆమ్రపాలి తిరిగి తెలంగాణకు వచ్చారు. హైదరాబాద్ మెట్రో డెవలప్ మెంట్ అథారిటీ కమిషనర్ గా ఆమెకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కీలక బాధ్యతలు అప్పగించింది. దేశవ్యాప్తంగా తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఆమ్రపాలి డైనమిక్ ఆఫీసర్ గా పేరు సంపాదించుకున్నారు.సొంత ఊరు ప్రకాశం జిల్లా ఒంగోలు శివారులోని ఎన్ అగ్రహారం. ఇక్కడ ఆమె కుటుంబానికి సొంత ఇల్లు ఉంది.ఆమ్రపాలి తండ్రి పేరు కాటా వెంకటరెడ్డి. ఆయన అదే జిల్లా టంగుటూరు మండలం ఆలకూరపాడుకు చెందిన మేనకోడలు పద్మావతిని పెళ్లి చేసుకున్నారు. ఆయన చిన్నతనంలో అగ్రహారంలో విద్యనభ్యసించారు. తన భార్య సొంత ఊరైన ఆలకూరపాడు స్కూల్లో చదువుకున్నారు. టంగుటూరులో హైస్కూలు విద్య, ఒంగోలు సీఎస్ఆర్ శర్మ కళాశాలలో ఇంటర్, డిగ్రీ చేశారు. విశాఖపట్నంలోని ఆంధ్రా యూనివర్సిటీలో పీజీ పూర్తి చేసి అదే యూనివర్సిటీలో ఎకనమిక్స్ ప్రొఫెసర్గా ఉద్యోగంలో చేరారు.వెంకటరెడ్డి తన ఇద్దరు కుమార్తెలను బాగా చదివించారు. ఆమ్రపాలితో పాటు ఆమె సోదరి మానస గంగోత్రి 2007 బ్యాచ్కు చెందిన ఐఆర్ఎస్ అధికారిణి. ప్రస్తుతం ఆమె కర్ణాటక కేడర్లో ఆదాయపు పన్ను శాఖ విభాగంలో విధులు నిర్వహిస్తున్నారు. ఐఆర్ఎస్లో మానస 184వ ర్యాంక్ సాధించారు. ఆమె భర్త ప్రవీణ్ కుమార్ 2010 బ్యాచ్కు చెందిన తమిళనాడు ఐపీఎస్ అధికారి. ప్రస్తుతం అక్కడే పనిచేస్తున్నారు.ఆమ్రపాలి విశాఖపట్నంలో ఉన్నత చదువులు చదివారు. 2010 ఐఏఎస్ బ్యాచ్కు చెందిన ఆమె 39వ ర్యాంక్ సాధించారు. తర్వాత ట్రైనీ ఐఏఎస్గా, జాయింట్ కలెక్టర్గా, నగర కమిషనర్గా పనిచేశారు. 2018లో వరంగల్ జిల్లా అర్బన్, రూరల్ కలెక్టర్గా పనిచేశారు. ఆ తర్వాత కేంద్రానికి వెళ్లి,అక్కడ పీఎంవోలో కీలక బాధ్యతలు చేపట్టారు. ఇప్పుడు తెలంగాణకు తిరిగి వచ్చేశారు. 2018 ఫిబ్రవరి 18న వివాహం జరిగింది. ఆమె భర్త జమ్మూకు చెందిన షమీర్ శర్మ. ఆయన 2011 ఐపీఎస్ బ్యాచ్. ప్రస్తుతం డామన్ డయ్యూ కేంద్రపాలిత ప్రాంతంలో ఎస్పీగా విధులు నిర్వహిస్తున్నారు.

# హస్తినకు సీఎం

- మంత్రివర్గ విస్తరణపై అగ్ర నేతలతో భేటీ ● ఇక కార్పొరేషన్ పదవుల పందేరానికి శ్రీకారం
- అధిష్ఠాన వర్గం గ్రీన్ సిగ్నల్ ఇచ్చే అవకాశం ● పార్లమెంట్ ఎన్నికలపై ముందస్తు వ్యూహం ఖరారు
- ఆరు గ్యారెంటీలపై మల్లికార్జున ఖర్గేకు వివరించనున్న ముఖ్యమంత్రి
- మరో నాలుగింటిపై ముహూర్తం ఖరారు అయ్యే ఛాన్స్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: అసెంబ్లీ ఎన్నికలలో సంచలన విజయం సాధించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీనామినేటెడ్ పదవులపై దృష్టి సారించింది. మరోవైపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం మంత్రివర్గ విస్తరణతో పాటు నామినేటెడ్ పదవులపై దృష్టి పెట్టారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టాన వర్గం పెద్దలతో చర్చించినంత అనంతరం దీనికి సంబంధించి స్పష్టత రానున్నది. ఇప్పటికే ఒకసారి ఢిల్లీ వెళ్ళినప్పటికీ క్యాబినెట్ విస్తరణ పై హైకమాండ్వేచి చూసే ధోరణిని అవలంబించాలని సూచించింది. ఈ పరిణామాల నేపథ్యంలోనేముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళ్తున్నారు. ఈ నెల 19న ఢిల్లీలో పార్టీ ముఖ్య నేతలతో రేవంత్ సమావేశం కానున్నారు. మంత్రివర్గ విస్తరణ,నామినేటెడ్ పదవుల పైన హైకమాండ్ తో చర్చించనున్నారు. త్వరలో లోక్ సభ ఎన్నికలు జరగనుండటంతో ముందుగా పదవుల పంపిణీ ద్వారా పార్టీలో జోష్ తేవాలని భావిస్తున్నారు. లోక్ సభ అభ్యర్థుల విషయంలోనూ ఇప్పటికే ఒక జాబితా సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. ఇక, మంత్రివర్గ విస్తరణలో ఛాన్స్ దక్కేదెవరనే చర్చ మొదలైంది. రేవంత్ రెడ్డి పాలనలో,పార్టీలో కీలక నిర్ణయాల దిశగా అడుగులు వేస్తున్నారు. పార్టీలో ముఖ్య నిర్ణయాలకు హైకమాండ్ అనుమతితోనే అమలు చేయనున్నారు. ఈ క్రమంలో భాగంగా మంత్రివర్గ విస్తరణ దిశగా కసరత్తు పూర్తి చేసినట్లు తెలుస్తోంది. ఈ సారి ఢిల్లీ పర్యటనలో పూర్తిగా పార్టీ పరంగా నియామకాలకు సంబంధించిన చర్చలు,ఆమోదం తీసుకోనున్నట్లు సమాచారం. తెలంగాణ మంత్రివర్గంలో మరో ఆరుగురికి అవకాశం ఉంది.వారి కోసమే కొన్ని ప్రధాన శాఖలను పెండింగ్ పెట్టారు. అందులో హోం శాఖతో పాటుగా విద్యా, సాంఘిక సంక్షేమం, మున్సిపల్ వంటి కీలక శాఖలు ఉన్నాయి. ప్రస్తుత కేబినెట్ లో నిజామాబాద్, అదిలాబాద్, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలకు ప్రాతినిధ్యం దక్కలేదు. మిగిలి ఉన్న ఆరు స్థానాలకు 15 మంది పోటీ పడుతున్నారు. ఇందులో ఎమ్మెల్యేలుగా ఓడిన వారు ఉన్నారు. సీఎం రేవంత్ ఇప్పటికే తన టీంలో ఎవరికి అవకాశం ఇవ్వాలో నిర్ణయం తీసుకున్నారు. గ్రేటర్ హైదరాబాద్ నుంచి మైనంపల్లి హనుమంతరావు పేరు రేసులో ఉన్నా,లోక్ సభ ఎన్నికల్లో మైనంపల్లిని మల్కాజ్ గిరి నుంచి బరిలోకి దింపాలనే ఆలోచన నడుస్తోంది. అంజన్ కుమార్ యాదవ్, మధుయాష్కి పేర్లు కూడా పరిశీలనలో ఉన్నాయి.షబ్బీర్ అలీ, అంజన్ కుమార్ యాదవ్ కు మంత్రులుగా అవకాశం ఇచ్చి ఎమ్మెల్సీలుగా ఎంపిక చేస్తారని సమాచారం. ఆదిలాబాద్ నుంచి గడ్డం బ్రదర్స్ మధ్య పోటీ నడుస్తోంది. చెన్నూరులో గెలిచిన వివేక్, బెల్లంపల్లిలో గెలిచిన వినోద్ కేబినెట్ బెర్త్ కోసం సోనియాను కలిసారు. రేవంత్ రెడ్డి తనకు అవకాశం ఇస్తారని వివేక్ నమ్మకం తో ఉన్నారు. నిజామాబాద్ నుంచి షబ్బీర్ అలీ పేరు ప్రధానంగా వినిపిస్తోంది.షబ్బీర్ అలీ పార్టీలో సీనియర్ కావటంతో నిజామాబాద్ అర్బన్లో ఓడినప్పటికీ ఎమ్మెల్సీ ఇచ్చి కేబినెట్లోకి తీసుకునే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. వీళ్లతో పాటు బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావ్ కూడా కేబినెట్ ప్రయత్నాల్లో ఉన్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నుంచి మల్రెడ్డి రంగారెడ్డి పేరు పరిశీలనలో ఉన్నాయి.హైదరాబాద్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థులు ఎవరూ గెలవలేదు. అయినప్పటికీ మైనార్టీ కోటాలో ఫిరోజ్ఖాన్ పోటీలో ఉన్నా,షబ్బీర్ అలీకి ఓకే అయితే ఫిరోజ్ఖాన్కి అవకాశాలు సన్నగిల్లుతాయి. అదే సమయంలో కీలకమైన హోం శాఖ ఎవరికి అప్పగిస్తారనేది తేలాల్సి ఉంది. ఆ దిశగా పెద్ద ఎత్తున చర్చ సాగుతోంది. దీంతో కేబినెట్ విస్తరణ – శాఖల ఖరారు పైన ఆసక్తి కొనసాగుతోంది. ఇదిలా ఉండగా ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన అనంతరం రేవంత్ రెడ్డి పాలనాపరంగా దూసుకెళ్తున్నారు. దూకుడుగా నిర్ణయాలు తీసుకుంటున్నారు. దీంతో విపక్షాల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. ఇప్పటికే వారం రోజుల్లో రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయాలు సాహసోపేతంగా మారాయి.ముఖ్యమంత్రి పనితీరును కూడా అధిష్టాన వర్గం పెద్దలు కూడా జాగ్రత్తగా గమనిస్తున్నారు. పార్టీలో సీనియర్లు మరియు సీనియర్ మంత్రులు కూడా ముఖ్యమంత్రికి సహకరిస్తున్నారు. దీంతో అధిష్టాన వర్గానికి ఎలాంటి ఫిర్యాదులు కూడా లేవు. మంత్రివర్గ నిర్మాణం పూర్తి కావడం మరియు కార్పొరేషన్ పదవుల భర్తీ పూర్తయిన తర్వాత కాంగ్రెస్ పార్టీలో లుకలుకలకు సంబంధించి ఒక స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఇదిలా ఉండగా తన ఢిల్లీ పర్యటనలో ముఖ్యమంత్రి అఖిలభారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో భేటి కానున్నారు. ఈ సందర్భంగానే మరో నాలుగు గ్యారెంటీ కాంగ్రెస్ పథకాలపై కూడా చర్చించే అవకాశాలు ఉన్నాయి.

## సీఎం రేవంత్తో ఆర్బీఐ మాజీ గవర్నర్ భేటీ

- ముఖ్యమంత్రి నివాసానికి రఘురాం రాజన్
- రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, అభివృద్ధిపై చర్చ
- డిప్యూటీ సీఎం భట్టి, ఐటీ మంత్రి శ్రీధర్ బాబు హాజరు



తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆర్బీఐ మాజీ గవర్నర్ రఘురాం రాజన్ కలుసుకున్నారు. ఆదివారం ఉదయం జూబ్లీహిల్స్ లోని సీఎం నివాసానికి వెళ్లిన రాజన్.. సీఎం రేవంత్ తో భేటీ అయ్యారు. కేంద్ర ప్రభుత్వానికి ఆర్థిక సలహాదారుగా కూడా వ్యవహరించిన రఘురాం రాజన్ తో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆర్థిక పరిస్థితి, అభివృద్ధిపై వారు చర్చించినట్లు అధికార వర్గాలు తెలిపాయి. తన నివాసానికి వచ్చిన రఘురాం రాజన్ ను సీఎం రేవంత్ రెడ్డి ముందుగా శాలువాతో సత్కరించారు. భట్టి, శ్రీధర్ బాబుతో కలిసి బొకేతో రాజన్ ను స్వాగతించారు. అనంతరం రాష్ట్రంలో ఆర్థిక సమస్యలపై చర్చించినట్లు సమాచారం. నిధుల సమీకరణకు అనుసరించాల్సిన విధానాలపై రఘురాం రాజన్ సూచనలు తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ సమావేశంలో సీఎం, మంత్రులతో పాటు సీఎస్ శాంతికుమారి, స్పెషల్ ఫైనాన్స్ సెక్రటరి రామకృష్ణారావు, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరి శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన కొండా సురేఖ

- ఎక్స్గ్రేషియా పెంచే ఫైలుపై తొలి సంతకం ● అనంతరం అధికారులతో సమీక్ష ● సురేఖకు మంత్రి పొన్నం ప్రభాకర్ , పలువురు ప్రముఖుల అభినందన



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: తెలంగాణ అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రిగా కొండా సురేఖ ఆదివారం రాష్ట్ర సచివాలయంలో బాధత్యతలు స్వీకరించారు. అనంతరం కీలక ఫైలుపై సంతకం చేశారు. వన్యప్రాణుల దాడుల్లో చనిపోయిన వారి కుటుంబాలకు ఎక్స్గ్రేషియా పెంచే ఫైలుపై మంత్రి కొండా సురేఖ తొలి సంతకం చేశారు. దీనిపై త్వరలో ఉత్తర్వులు జారీ కానున్నాయి.ప్రస్తుతం రూ. 5 లక్షలుగా ఉన్న పరిహారం రూ. 10 లక్షలకు ప్రభుత్వం పెంచనుంది. దీనికి సంబంధించిన ఉత్తర్వులు త్వరలో వెలువడుతాయని మంత్రి సురేఖ తెలిపారు. మరోవైపు, వివిధ కార్యక్రమాలు, ఉత్సవాలకు ఏనుగులను ఇతర రాష్ట్రాల నుంచి తెచ్చుకునేందుకు అనుమతిస్తూ మరో ఫైల్ పై ఆమె సంతకం చేశారు.అనంతరం అటవీ శాఖపై మంత్రి కొండా సురేఖ సమీక్ష నిర్వహించారు. హరితహారం ద్వారా ఇప్పటి వరకు జరిగిన పచ్చదనం పెంపు, వచ్చే ఏడాది లక్ష్యాలపై మంత్రి ఆరా తీశారు. కంపా పథకం ద్వారా చేపట్టిన పనులను, నిధుల వివరాలను మంత్రి కొండా సురేఖ అడిగి తెలుసుకున్నారు. అటవీ, దేవాదాయ శాఖలో ప్రస్తుత సిబ్బంది, కొత్తగా నియామకాలకు ఉన్న అవకాశాలను అధికారులు తెలిపారు.త్వరలోనే శాఖల వారీగా పూర్తి స్థాయి సమీక్షా సమావేశాలు చేపడతామని మంత్రి కొండా సురేఖ తెలిపారు. కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో తయారు చేసిన పోస్టర్లను మంత్రి ఆవిష్కరించారు. కొండా సురేఖ బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి మంత్రి పొన్నం ప్రభాకర్, పలువురు ఎమ్మెల్యేలు, నేతలు, అటవీ శాఖ ఉన్నతాధికారులు, సిబ్బంది హాజరై అభినందనలు తెలియజేశారు.

## కమ్మ కులం తల వంచే పని చేయను



తెలంగాణ బ్యూరోప్రతినిధి: కమ్మ జాతి చరిత్ర గర్వ కారణమని, పౌరుషం దాతృత్వం కలిగిన కమ్మ జాతి దేశం అభివృద్ధి కోసం ఎంతో కృషి చేసిందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం ఆయన శ్రీ సీతారామ కమ్మ వారి సేవా సమితి ఆధ్వర్యంలో భద్రాచలంలో నిర్మాణం చేసిన నూతన వసతి గృహాన్ని ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కమ్మ జాతికి ఎవరి దయ దాక్షిణ్యాలు అవసరం లేదని, తల వంచే జాతి కాదని, నేలను నమ్ముకున్న జాతి కమ్మ జాతి అని అన్నారు. ఏ రంగంలో చూసినా కమ్మ జాతి ఇతర కులాల అభివృద్ధిలో పాటు పడతామని, కమ్మ కులం తల వంచే పని చేయనని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. భద్రాద్రి శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆశీస్సులతో మంత్రి పదవి దక్కిందన్నారు. శ్రీ రాముడు నడయాడిన పుణ్య భూమి అభివృఎద్ధికి తన జీవితం అంకితం చేస్తానన్నారు. ఉగాది నాటికి రెండో వారధి పూర్తి చేస్తామన్నారు. తన రాజకీయ లక్ష్యం.. గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్య శ్యామలం చేస్తానని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తాతా మధు, పొట్ల నాగేశ్వరరావు, కొండబాల, తాళ్లూరి పంచాక్షరయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డికి మాజీ డీఎస్పీ నళిని లేఖ



తెలంగాణ బ్యూరోప్రతినిధిః ఉద్యమకారులపై లాఠీచార్జి చేయలేనంటూ డీఎస్పీ పదవికి రాజీనామా చేసిన మాజీ అధికారిణి నళిని సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. తనపై సీఎం చూపించిన అభిమానానికి ఆమె కృఎతజ్ఞతలు తెలిపారు. సీఎం ఆత్మీయత తన హృఎదయానికి గొప్ప స్వాంతన కలిగించిందని, తన కళ్లు చెమ్మగిల్లుతు న్నాయంటూ భావోద్వేగంతో ఈ లేఖ రాశారు. తనకు న్యాయం చేయాలనుకుంటే ఉద్యోగానికి బదులు తన ధర్మ ప్రచారానికి ఉపయోగపడేలా సహాయం చేస్తే స్వీకరిస్తానని ఆమె చెప్పారు. తన గతం ఒక రీల్ మాదిరిగా కళ్ల ముందు కదులుతోందని ఆమె గుర్తుచేసుకున్నారు.కాగా ప్రస్తుతం నళిని తెలంగాణ ఉద్యమం ఉధృతంగా సాగుతున్న సమయంలో ఉద్యమకారులపై లాఠీఛార్జ్ చేయలేనంటూ తన డీఎస్పీ పదవికి రాజీనామా చేశారు. రాష్ట్ర విజభన జరిగి దాదావు తొమ్మిదిన్నరేళ్లు కావొస్తున్నా ఇప్పటి వరకు ఆమె ప్రస్తావనే రాలేదు. గత ప్రభుత్వం ఆమె త్యాగాన్ని గుర్తించలేదు. అయితే ఆమె ప్రస్తుతం ఆధ్యాత్మిక మార్గంలో నడుస్తున్నారు. యజ్ఞ బ్రహ్మగా, వేద ప్రచారకురాలిగా మారారు. కాగా ఉద్యోగం చేయాలనే ఆసక్తి ఉంటే వెంటనే నళిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలంటూ సీఎం రేవంత్ రెడ్డి ఇటీవలే ఆదేశాలు జారీ చేశారు. తాజాగా పోలీస్ శాఖ సమీక్ష సందర్భంగా నళినిని రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా ప్రస్తావించారు.

# పర్యావరణ భావజాలం అనివార్యం

- అందరిలో సామాజిక స్పృహ పెరగాలి ● మానవ తప్పిదాలతో ప్రమాదంలో సమాజం
- భావితరాల మనుగడ కోసం పర్యావరణ స్పృహ అవసరం ● కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి
- ఎన్విరాన్మెంట్ యాక్టివిస్ట్కు ఆవిష్కరణ ● పర్యావరణాన్ని ఇబ్బందులకు గురి చేసే ప్రతి అంశంపై పోరాట పంథాలో పయనిస్తాం : రంగయ్య ● పాల్గొన్న పర్యావరణ వాదులు, సీనియర్ పాత్రికేయులు తదితరులు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: మానవ తప్పిదాలతో సమాజం ప్రమాదంలో పడే పరిస్థితి వచ్చిందని, భావితరాల మనుగడకోసం ప్రతి ఒక్కరూ విధిగా పర్యావరణ భావజాలాన్ని అలవర్చుకోవాలని కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి అన్నారు. ఆదివారం బర్కత్ పురాలోని తన నివాసంలో ప్రముఖ పర్యావరణ పరిరక్షణ ఉద్యమ సంస్థ ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ ఆధ్వర్యంలో రూపుదాల్చిన ఎన్విరాన్మెంట్ యాక్టివిస్ట్ అనే మాసపత్రికను కిషన్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ పర్యావరణ భావజాలంతో ఒక ప్రత్యేక మాసపత్రికను తీసుకురావడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా పత్రిక సంపాదకులు, ఎన్విరాన్మెంట్ కౌన్సిల్ వ్యవస్థాపక అధ్యక్షులు రంగయ్య ను కేంద్ర మంత్రి అభినందించారు. పర్యావరణాన్ని ఇబ్బందులకు గురి చేసే ప్రతి అంశం మీద తమ సంస్థ పోరాట పంథాలో ముందుకు సాగుతోందని, దాంతోపాటు పర్యావరణ స్పృఎహ జనంలో మరింత తీసుకు వచ్చేందుకు ఈ పత్రిక తీసుకు వస్తున్నామని ఈ సందర్భంగా రంగయ్య మంత్రికి వివరించారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ వాదులు, సీనియర్ పాత్రికేయులు సతీష్, రవి తదితరులు పాల్గొన్నారు.

# బదలీల కుదుపు : ఐఏఎస్లకు స్థాన చలనం

- 11 మందికి పోస్టింగులు ● ఎలక్షన్ కమిషన్ బదలీ చేసిన శ్రీనివాస్ రాజు, శ్రీదేవిలకు సైతం పోస్టింగ్లు
- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: అధికారంలోకి వచ్చిన పది రోజులకి రాష్ట్ర ప్రభుత్వం రెండోసారి పలువురు ఐఏఎస్ అధికారులను బదిలీ చేసింది.తెలంగాణలో భారీగా ఆదివారం ఐఏఎస్ అధికారులు బదిలీ అయ్యారు. తెలంగాణ ప్రభుత్వం 11 మంది ఐఏఎస్ అధికారులను బదిలీ చేసింది. ఈ మేరకు సీఎస్ శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. ఐఏఎస్ అరవింద్ కుమార్ పై వేటు వేసింది కాంగ్రెస్ ప్రభుత్వం. విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక కార్యదర్శిగా అరవింద్ కుమార్ను నియిమించింది. ఎన్నికల ప్రక్రియ పూర్తి కావడంతో ఎలక్షన్ కమిషన్ బదిలీ చేసిన శ్రీనివాస్ రాజు, శ్రీదేవిలకు రాష్ట్ర ప్రభుత్వం పోస్టింగ్ ఇచ్చింది.

ఎవరు ఎక్కడ

మున్సిపల్ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీగా దాన కిషోర్,జీఏడీ కార్యదర్శిగా రాహుల్ బొజ్జా,వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్ గా శ్రీదేవి,మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రధాన కార్యదర్శిగా వాకాటి అరుణ,అటవీ పర్యావరణశాఖ కార్యదర్శిగా వాణి ప్రసాద్,ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖల డైరెక్టర్ గా ఆర్ .వి .కర్ణన్, వైద్య, ఆరోగ్యశాఖ కార్యదర్శిగా క్రిస్టినా, విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా వెంకటేశం, హైదరాబాద్ వాటర్ వర్క్స్ ఎండీగా సుదర్శన్ రెడ్డి , రోడ్లు, భవనాలతో పాటు రవాణా శాఖ కార్యదర్శిగా శ్రీనివాస్ రాజు,విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక కార్యదర్శిగా అరవింద్ కుమార్ ,కళాశాల, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ గా బుర్రా వెంకటేశంకు అడిషనల్ బాధ్యతలు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా ఈపీటీఆర్ఐ డైరెక్టర్ జనరల్ గా వాని ప్రసాద్ కు అదనపు బాధ్యతలు అప్పగించారు.తెలంగాణ ప్రభుత్వం ఇటీవల 9 మంది ఐఏఎస్ అధికారులకు పోస్టింగ్లు ఇచ్చింది. వీరిలో హనుమకొండ అడిషనల్ కలెక్టర్గా రాధికా గుప్తా, మహబూబ్నగర్ అడిషనల్ కలెక్టర్గా శివేంద్ర ప్రతాప్, ములుగు అడిషనల్ కలెక్టర్గా పి. శ్రీజ, నిర్మల్ అడిషనల్ కలెక్టర్గా ఫైజాన్ అహ్మద్, మహబూబాబాద్ అడిషనల్ కలెక్టర్గా లెనిన్ వత్సల్ తొప్పో, జనగామ అడిషనల్ కలెక్టర్గా పర్మర్ పింకేశ్ కుమార్ లలిత్ కుమార్, జయశంకర్ భూపాలపల్లి అడిషనల్ కలెక్టర్గా కదిరవన్, రాజన్న సిరిసిల్ల అడిషనల్ కలెక్టర్గా పి. గౌతమి, వనపర్తి అడిషనల్ కలెక్టర్గా సంచిత్ గంగ్వార్ లకు పోస్టింగ్లు ఇచ్చింది. ఈ క్రమంలో కేంద్రం నుంచి రాష్ట్ర సర్వీసులకు తిరిగొచ్చిన మహిళా ఐఏఎస్ అధికారిణి ఆమ్రపాలి డిసెంబర్ 15న హెచ్ఎండీఏ జాయింట్ కమిషనర్గా బాధ్యతలు తీసుకున్నారు.

# మీ ఆడబిడ్డనే... పథకాలన్నీ అమలు చేస్తాం

- మంత్రి అయినా మీ మనిషిని ● ములుగులో సీతక్కకు ఘన స్వాగతం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్:తెలంగాణ రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి ములుగు జిల్లా కు వచ్చిన సీతక్కకు ఘనస్వాగతం లభించింది. పంచాయత్ రాజ్, గ్రామీణాభివృఎద్ధి, మహిళా శిశు సంక్షేమం శాఖల మంత్రిగా సీతక్క ఇటీవల బాధ్యతలు స్వీకరించారు. ఈ క్రమంలో రాష్ట్ర మంత్రిగా ములుగు జిల్లాకు వెళ్లిన సీతక్కకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. హైదరాబాద్ నుంచి ములుగు నియోజక వర్గం చేరుకున్న మంత్రి సీతక్కకు అడుగడుగున ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ములుగు జిల్లాలోని మహమ్మద్ గౌస్ పల్లి వద్ద సీతక్కకు భారీ గజమాల వేసి, నృఎత్యాలతో ఘన స్వాగతం పలికారు.

ప్రజలకు ఎప్పుడూ రుణపడి ఉంటా భారీ మెజారిటీతో తనను గెలిపించి, అత్యున్నత హోదా మంత్రిని చేసిన ములుగు ప్రజలందరికి రుణపడి ఉంటానని మంత్రి సీతక్క అన్నారు. ములుగు నియోజకవర్గ ప్రజల అభిమానాన్ని ఎప్పుడు మరిచిపోనని అన్నారు. మాట మీద నిలబడే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, సోనియమ్మ ఇచ్చిన తెలంగాణలో పది సంవత్సరాల తరువాత ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని ఆమె హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో, నియోజకవర్గంలో కీలక పాత్ర పోషించి నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృఎద్ధి బాటలో నడిపిస్తానని మంత్రి భరోసా ఇచ్చారు. కాగా అక్కడి నుంచి గట్టమ్మ దేవాలయం వరకు దాదావు పదిహేను కిలోమీటర్ల మేర కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ర్యాలీగా బయల్దేరి వెళ్లారు. గట్టమ్మను దర్శించుకుని మంత్రి సీతక్క ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మంత్రి సీతక్క మేడారం వెళ్లారు. మేడారం జాతర నిధుల కేటాయింపులపై ఆరోపణలు వస్తున్నాయని,ఇప్పుడు ఇచ్చిన 75 కోట్ల నిధులు గత ప్రభుత్వం ప్రతిపాదనలు చేసినవేనని సీతక్క తెలిపారు. మేడారంలో త్వరలో నిర్వహించబోయే తెలంగాణ కుంభమేళా జాతరపై అధికారులతో మంత్రి సీతక్క సమీక్ష నిర్వహించనున్నారు. ములుగు ఆడబిడ్డ నే తాను ఏ స్థాయిలో ఉన్నా ములుగు ఆడబిడ్డనేనని, నిరంతరం అభివృఎద్ధి కోసం పాటుపడతా అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తుందన్నారు. ఆరు గ్యారంటీలలో ఇప్పటికే రెండు గ్యారంటీలపై సంతకం చేశాం, త్వరలో మిగతా గ్యారంటీలను అమలు చేసేందుకు సిద్ధమన్నారు. బీఆర్ఎస్ పాలనలో గజ్వేల్, సిద్దిపేట, సిరిసిల్లలు మాత్రమే అభివృఎద్ధి చెందాయని, కాంగ్రెస్ పాలనలో అన్ని ప్రాంతాలు అభివృఎద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.


ఇ-వేలం విక్రయ ప్రకటన
ముక్తార్ మినరల్స్ ప్రైవేట్ లిమిటెడ్ (లిక్విడేషన్లో)
(CIN: U13100GA2004PTC003585)

నమోదిత కార్యాలయం: ప్లాట్ నెం. B-2/B-3, ఫేజ్ I, వెర్నా ఇండస్ట్రియల్ ఎస్టేట్, వేమా, గోవా- 403722, భారతదేశం.
ముక్తార్ మినరల్స్ ప్రైవేట్ లిమిటెడ్ (లిక్విడేషన్లో) ("కార్పొరేట్ రుణగ్రహీత") యాజమాన్యంలోని ఆస్తుల విక్రయానికి సంబంధించి సాధారణంగా ప్రజలకు నోటీసు ఇవ్వబడుతుంది, గౌరవనీయమైన NCLT, ముంబై బెంచ్ ఆర్డర్ I.A 1211 ఆఫ్ 2022 ద్వారా నియమించబడిన లిక్విడేటర్ ద్వారా C.Pలో (IB) నం. C.P. నం. 1078/MB/C-IV/2020 తేదీ 01.02.2023 (ఆర్డర్ రసీదు తేదీ - 08.02.2023) దివాలా మరియు దివాలా కోడ్, 2016 ("కోడ్") కింద అందించబడుతుంది.
లిక్విడేషన్ ఎస్టేట్లో భాగమైన కార్పొరేట్ రుణగ్రహీత ఆస్తులు, దివాలా మరియు దివాలా బోర్డ్ ఆఫ్ ఇండియా (లిక్విడేషన్ ప్రాసెస్) రెగ్యులేషన్స్, 2016లోని 32వ నిబంధన నిబంధన (ఇ) పరంగా కొనసాగుతున్న ఆందోళనగా అమ్మకానికి అందించబడుతున్నాయి. బిడ్డింగ్ ఆన్లైన్ ఈ-వేలం సర్వీస్ ప్రొవైడర్ NeSL ద్వారా https://nbid.nesl.co.in/app/loginలో ఇమెయిల్ ఐడి: araventhanse@nesl.co.in, gunjann@nesl.co.in మొబైల్ నంబర్: +91 93846 76709, +91 84470 18554 జరుగుతుంది.

| SR. నెం. | వివరములు | వివరములు |
|---|---|---|
| 1 | వేలం తేదీ మరియు సమయం | తేదీ: సోమవారం, జనవరి 15, 2024<br>సమయం: మ॥ 3:00 గం॥ల నుండి మ॥ 4:00 గం॥లు. (5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో) |
| 2 | IBBIలో నమోదైనట్లుగా లిక్విడేటర్ చిరునామా మరియు ఇ-మెయిల్ | IBBI నమోదిత చిరునామా: 4వ అంతస్తు, ఫ్లాట్ 4A, బిద్యరాజ్ నికేత్, 22/28A, మనోహర్ పుకుర్ రోడ్, దేశప్రియ పార్క్ దగ్గర, కోల్కతా -700029, పశ్చిమ బెంగాల్.<br>నమోదిత ఇమెయిల్ ఐడి: anup_singh@stellarinsolvency.com |
| 3 | సంప్రదించాల్సిన చిరునామా | చిరునామా: సూట్-1B, 1వ అంతస్తు, 22/28A, మనోహర్పుకుర్ రోడ్ ఆఫ్ దేశ్ప్రియా పార్క్, కోల్కతా-700029, పశ్చిమ బెంగాల్, ఇండియా.<br>ప్రాజెక్ట్ నిర్దిష్ట ఈమెయిల్ ఐడి: muktarminerals.sipl@gmail.com |

| ఆస్తి వివరములు | రిజర్వ్ ధర (ఐఎన్ఆర్లో జమ) | ప్రారంభ ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (ఐఎన్ఆర్లో జమ) | ఇంక్రిమెంటల్ విలువ (ఐఎన్ఆర్లో జమ) |
|---|---|---|---|
| కార్పొరేట్ రుణగ్రహీత, ముక్తార్ మినరల్స్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క విక్రయం, ప్లాట్ నెం. B-2/B-3, ఫేజ్ I, వేమ ఇండస్ట్రియల్ ఎస్టేట్, వేమ, గోవా-403722, భారతదేశం వద్ద ఉన్న రిజిస్టర్డ్ కార్యాలయంగా కొనసాగుతోంది. | INR. 28,16,10,000 /- ( ఇరవై ఎనిమిది కోట్ల పదహారు లక్షల పదివేల ఇండియన్ రూపాయలు మాత్రమే | INR. 50,00,000/- ( ఒక యాభై లక్షల ఇండియన్ రూపాయలు మాత్రమే | INR. 1,00,00,000/- (ఒక కోటి ఇండియన్ రూపాయలు మాత్రమే |

ముఖ్యమైన గమనికలు:
1. అమ్మకం "ఎక్కడ ఉందో అలాగే", "ఉన్నట్లుగానే", "ఏదైనా ఉంది", "ఏదైనా ఉంది" మరియు "రికోర్స్ బేసిస్ లేకుండా" మరియు అందుకని, అమ్మకం ఎలాంటి వారెంటీలు మరియు నష్టపరిహారం లేకుండా ఉంటుంది. ఈ విక్రయం కోడ్ మరియు దివాలా మరియు దివాలా బోర్డ్ ఆఫ్ ఇండియా (లిక్విడేషన్ ప్రాసెస్) రెగ్యులేషన్స్, 2016 యొక్క నిబంధనల ప్రకారం నిర్వహించబడుతుంది.
2. ప్రస్తుత సేల్ నోటీసు తప్పనిసరిగా ఈ-వేలం ప్రక్రియ పత్రాలతో పాటు చదవాలి, ఇందులో ప్రాసెస్ మరియు అర్హత పత్రాల సమర్పణ కోసం సమయపాలన, VDR యాక్సెస్, సైట్ సందర్శన, తగిన శ్రద్ధ మొదలైనవి వివరించబడ్డాయి. ఈ-వేలం ప్రాసెస్ డాక్యుమెంట్ ఈ-వేలం సర్వీస్ ప్రొవైడర్ నేషనల్ ఈ-గవర్నెన్స్ సర్వీసెస్ లిమిటెడ్ (NeSL) వెబ్సైట్ https://nesl.co.in/auction-notices-under-ibc/లో 18 డిసెంబర్, 2023 నుండి అందుబాటులో ఉంటుంది:
3. ఆసక్తిగల బిడ్డర్లు తప్పనిసరిగా ఈ- వేలం ప్రక్రియ పత్రంలో నిర్దేశించబడిన సంబంధిత నిబంధనలు మరియు షరతులను చదివి అంగీకరించిన తర్వాత పాల్గొనాలి మరియు తదనుగుణంగా, ఈ- వేలం ప్రక్రియ పత్రంలో నిర్దేశించిన పద్ధతిలో 02-01-2024 లోపు వారి ఆసక్తి వ్యక్తీకరణను సమర్పించాలి.
4. లిక్విడేటర్కు ఏదైనా లేదా అన్ని ఆఫర్(ల)ని అంగీకరించడానికి లేదా తిరస్కరించడానికి లేదా ఈ-వేలంను వాయిదా వేయడానికి/వాయిదా వేయడానికి/రద్దు చేయడానికి/ సవరించడానికి/ముగింపు చేయడానికి లేదా వేలం నుండి ఏ దశలోనైనా ఎటువంటి కారణం చెప్పకుండానే వాటి ఆస్తులను ఉపసంహరించుకోవడానికి సంపూర్ణ హక్కు ఉంటుంది.
5. కోడ్లోని సెక్షన్ 35లోని క్లాజ్ (1)లోని సబ్-క్లాజ్ (ఎఫ్)కి సంబంధించిన ప్రావిసో ప్రకారం, సెక్షన్ 29ఏలోని సెక్షన్లో పేర్కొన్న అర్హత ప్రమాణాలను పాటించడంలో విఫలమైతే ఆసక్తిగల బిడ్డర్ బిడ్ను సమర్పించడానికి అర్హులు కాదు. కోడ్ (కాలానుగుణంగా సవరించబడింది).

తేదీ మరియు స్థలం: డిసెంబర్ 18, 2023, కోల్కతా
సం/-
అనూప్ కుమార్ సింగ్
IBBI/IPA-001/IP-P00153/2017-18/10322
లిక్విడేటర్ ఆఫ్ ముక్తార్ మినరల్స్ ప్రైవేట్ లిమిటెడ్ (లిక్విడేషన్లో)

'సూర్య' సాహిత్య సాంస్కృతిక వేదిక

అక్షరం

4 సోమవారం 18 డిసెంబర్ 2023

suryaeditpage@gmail.com

# మానవుడి సృష్టి ఆదిగా ఎదుగుతున్న ఒక మహా దివ్యవరం

## ఋగ్యజుస్సామాథర్వ వేదాల సారం-3



వనం జ్వాలా నరసింహారావు
80081 37012

'ఆలోచనకు అవధులు లేవు. ఆకాశాన్ని, సముద్రాన్ని వర్ణించడానికి ఉపమానాలు లేవు. అందువల్ల ఆకాశం ఆకాశంలాగా, సముద్రం సముద్రంలాగా వున్నాయని అన్నారు. అలాగే ఆలోచననకు ఆద్యంతాలు, ఎల్లలు, పరిథులు, అస్తి-నాస్తి లేవు. ఆలోచన ఉన్నదానిని గురించి మాత్రమే కాకుండా లేనిదానిని గురించి కూడా రావచ్చు. భూతం, అభూతం ఆలోచన సంతానాలే! ఆలోచనే మానవుడిని నాగరికుడిని, సభ్యత కలవాడిని, విజ్ఞానవంతుడిని, ఉన్నతుడిని చేసింది. "అహం బ్రహ్మోస్మి" అంటే, నేనే బ్రహ్మను అనుకునేట్లు చేసింది. ఆలోచనే మానవుడిని దానవుడిని, క్రూరుడిని, నరహంతకుడిని, మానవనాశకుడిని చేసింది. కాబట్టి సదాలోచన మాత్రమే మానవుడిని దైవాంశకు చేర్చగలదు'.


నిర్వచనం లేనిదే సదాలోచన? చాలావాటికి నిర్వచనాలు లేవు. ఎందుకంటే, జీవితం ప్రవాహం లాంటిది కాని స్థిరమైంది కాదు కాబట్టే. నిలకడలేనిదానికి నిర్వచనం అసాధ్యం. "ఏకం సద్విప్రాబహుధావదన్తి" అనేది వేదవాక్కు. ఒకే సత్యాన్ని మేధావులు బహువిధాలుగా చెప్పుతారు అని దీనర్థం. అసత్యం ఏది? మానవజాతి పుట్టినప్పటి నుండీ సత్యాన్వేషణే జరుగుతున్నది. సత్యం ఏదో తెలిసినప్పుడే కదా బహుధా చెప్పేనది? నిర్దిష్టత ప్రకృతికి లేదు. కాబట్టి ప్రాకృతములైన ఏ పదార్థానికీ లేదు. భగవానుడికి తన సృష్టిలో పరిపూర్ణత దేనికిని లేవు. సర్వం సాపేక్షమే!'.

'లోచనానికి అందనిది ఆలోచన. మానవుడి సర్వావయాలను శాసించేది మనసు. మనసు ఆదేశించనిది ఏ అవయవం పనిచేయదు. కన్ను చూసినట్లున్నా, మనసు లేకపోతే చూడలేం. మనిషి అక్కడే వుంటాడు. మనసులేకున్న గ్రహించలేడు. అలాగని ప్రాణం లేదనలేం. చలనం ఉన్నది. ప్రాణం జీవించడానికి మాత్రమే పనికివస్తుంది. జీవితానికి మనసు అవశ్యం. యాత్ర ప్రాణులకు లేనిది, మనిషికి ఉన్నది, విశిష్టమైనది మనసు మాత్రమే! మనువు సంతతి అయినందువల్ల కాకుండా, మనసు ఉన్నందు వల్ల మానవుడు అయినాడు. అయినా మనసు చెప్పినదంతా సత్యం కాదు. మానవుడు ఇంకా సత్యాన్ని తెలుసుకోవాల్సి ఉన్నది'.

'ప్రకృతికి జలం, జలానికి వర్షం ఆధారం. ఇది వేదం వెల్లడించిన పరమ సత్యం. పరమ సత్యమే శాశ్వత సత్యం అవుతుంది. "ఏకం సద్విప్రా బహుధా వదంతి" అన్నట్లు వర్షం రావడానికి, వచ్చేట్లు చేయడానికి కారణాల విషయంలో అనేక వాదనలు, మతాలు వున్నాయి. అందువల్ల వర్షాన్ని గురించి వేదంలోని వాదనలను, మతాలను, రీతులను ఆధునిక విజ్ఞాన వేత్తలు నిశితంగా పరిశీలించాల్సిన అవసరం ఉన్నది. ఎందుకంటే, ఆధునికమనబడే రాక్షస ఉత్పత్తి విధానం భూగోళాన్ని జలరహితం చేయడానికి ఉరుకులు పెట్టున్నది! మానవ ప్రగతిలో ఆహారపు అలవాట్లు ప్రధాన భూమిక నిర్వహిస్తాయి. మాంసాహారం పాశవికమని, శాకాహారం సాత్విక మని, మానవీయమని శాస్త్రాలు నిశ్చయించినప్పటికీ, వేదకాలంలో మాసం నిషేధం కాదు. మాంస భక్షణ ఒకనాటి ఆచారమనే సత్యాన్ని కాదనలేం'.

'అగస్త్యుడు రతిని దేవతను చేసి మానవ జీవితానికి రతి ఆవశ్యకతను గురించి చెప్పినాడు. రతికి చాటు అవసరమైనా రతి రహస్యంకాదు. రతి భార్యా భర్తల మధ్యనే జరగాలనేది ఒక విధి. ఆరోగ్యవంతమైన సమాజానికి రతి విషయంలో కట్టుబాట్లు తప్పనిసరి. ఎవరైనా జీవించినంతకాలం మంచిగా జీవించాలి. మానవుడి సృష్టి ఆదిగా ఎదుగుతున్న ఒక మహా దివ్యవరం, ఆలోచన. బాహ్యాలోచనకు అందనిది ఆలోచన. ఆలోచన భగవత్ సృష్టివలె ఆద్యంతరహితం, అనంతం, సర్వవ్యాపకం. ఆలోచనకు అందనిది సత్యం, భగవత్ స్వరూపం. దీనిని తెలుసుకోవడానికే మానవుడు నిరంతరం అన్వేషిస్తున్నాడు. సత్యస్వరూపం, భగవత్ స్వరూపం తెలిసినప్పుడే పండితులు దానిని అనేక రీతులు చెప్పగలరు. ఈ అన్వేషణలో మానవుడికి అర్థమైంది చాలా తక్కువ. సత్యస్వరూపం తెలుసుకోవడం, తెలియపరచడం, వేదం పరమావధి. ఈ ప్రయత్నంలోనే ఇంద్రాగ్నులు, మరుత్తులు, అశ్వినులు, ఆదిత్యులు, సకల దేవతలు దర్శనం ఇస్తున్నారు'.

'స్త్రీకి ఏకాలంలోనూ పురుషుడితో అన్ని విషయాలలో సమాన ప్రతిపత్తి కలిగించలేదు. కొందరు మహిళలు తమ ప్రతిభాపాటవములతో పురుషులను మించిన ఉదాహరణలు వున్నాయి. అవి వ్యక్తిగతమైనవి. సమాజంలో స్త్రీకి గౌరవం, ఆదరణ ఉన్న కాలాలు, లేని కాలాలు వున్నాయి. కాలం పాదరసం లాంటిది. ఒకచోట నిలువదు. అది పరిణామ



శీలం. అలాగే స్త్రీల విషయంలో హెచ్చుతగ్గులు కావడం సాధారణం. వేద కాలం మొత్తంలో స్త్రీకి ఏ స్థాయి ఉన్నది నిర్దిష్టంగా చెప్పడం సాధ్యపడదు. కాని స్త్రీకి పురుషుడి నుండి ఆదరాభిమానాలు లభించినవని మాత్రం చెప్పవచ్చును. స్త్రీకి నీచ దశ లేకుండెను'.

'ధనం, కీర్తికన్న అన్నానికి, ఆహారానికి ప్రాధాన్యత ఇస్తున్నాడు మానవుడు. ఆహారం లేని ప్రాణం నిలువదు. ప్రాణమున్నకదా ధనం, యశం! అందుకే "అన్నం బ్రహ్మేతి వ్యజనాత్" అని వేదం ఘోషించింది. అన్నమే బ్రహ్మమని తెలిసికొమ్మని వేదం చెప్పింది. అన్నం, ఆహార పదార్థాలు, ధనాన్ని సృష్టిస్తాయి. కేవలం ధనమే దేనిని సృష్టించలేదు. కనీసం తనను సృష్టించుకోలేదు. డబ్బు మాత్రం ధనం ఎన్నటికి కాజాలదు. అన్నపానాదులు, యశస్సు ధన ఉత్పత్తికి కారణాలవుతాయి. కావున ప్రాణికి అన్నమే ప్రదానమవుతుంది'.

'అవ్యయములైన ధనాలను పర్వతాలు పోషించాలని అని వేదం చెప్తున్నది. సమస్త జలాలు ఆ ధనాన్ని పోషించాలి. దాన పరాయణులైన దేవపత్నులు దానిని పోషించాలి. ఓషధులు ద్యులోకం సహితం పాలన పోషణ చేయాలి. వనస్పతులు సహితమై అంతరిక్షాన్ని సహితం పాలించాలి. అవ్యయ ధనాలు ప్రకృతి సంపదలు. వాటికి స్వయంగా పునరుత్పత్తి ఉన్నందున అవ్యయములైనాయి. ఆధునిక రాక్షస నాగరికతలో పునరుత్పత్తిగల ప్రకృతి సంపదల ఉత్పత్తిని నాశనము చేయు ప్రయత్నం నిరంతరం జరుగుతున్నది. భరించ కలిగినంత ధనంమాత్రమే వుండాలి. అది ప్రకృతి శక్తుల అనుమతి గలది కావాలి. ఈ యంత్ర నాగరికతకు పట్టిన రోగం ప్రకృతి అనుమతిలేని భరించలేని ధనం! ఆశ్చర్యమేమిటి అంటే ఆనాటి ఋషులు నేటి మానవుడిని ఇలా హెచ్చరించినారు'.

'శాంతి అనేది మానవాళికి ఈ నాటికి అందలేదు. ముందు అందగలదని నమ్మకం లేదు. ఎందుకంటే మనిషి, మనసు, ప్రకృతి అలజడిగలవి. వాటికి నిలకడలేదు. అందుకే శాంతికి నిలకడలేదు. శాంతి అందదు. అందుకని అందమైనది కాదు. అందని ప్రతిది అందం కాదు. శాంతికొరకని సాగిన యుద్ధాలెన్ని? శాంతి కొరకని చెలరేగిన అశాంతి ఎంత? ఒకనికి అశాంతి, మరొకరికి శాంతి. మానవ జీవితం మరీచిక. దానికి అన్నీ కనిపిస్తాయి. వాటివెంట పరుగే జీవితం. మనిషికి నిశ్చయంగా అందేది మృత్యువు మాత్రమే. జీవితం అనిశ్చితం. మృత్యువు నిశ్చితం. మానవుడి జీవితం వాస్తవం, సత్యం, ఋతం మీద ఆధారపడినది కాదు. అది ఆదర్శం, లక్ష్యం, గమ్యం మీద ఆధారపడినది. మానవుడు ఏనాటి కయినా ఆదర్శాన్ని అందుకొనగలడా? అదొక ప్రశ్న. మానవ జీవితం ప్రశ్నల తోరణం. అన్నింటికి సమాధానం ఉండదు'.

'పాపం మానవ దోషం కాదని వేదం చెప్తున్నది. అది అతని అధీనంలో లేదు. ఉదాహరణగా స్వప్నం తీసుకోవాలి. స్వప్నం మానవుడి అధీనంలో లేదు కదా! అది పాపమెందుకు కావాలి? సుర, భ్రమ, క్రోధం, జాదం, అజ్ఞానం, పాపానికి కారణాలు. ఇది నిత్య సత్యం. నిశ్చితం. ఈ దుర్గుణం, దైవకృతాలా? మనిషికి స్వాధీనంలో లేనిదానిని దైవ కృతం అంటాం. కామక్రోధాది అరిషడ్వర్గాలను మానవుడు తన ఆధీనంలో ఉంచుకోవాలని అంటారు. అది ఆదర్శం. అసాధ్యంకాదు. కాని దుస్సాధ్యం. అందరికీ సాధ్యమయ్యేదికాదు. కాబట్టి తాము చేసిన పనికి దైవాన్ని బాధ్యుడిని చేయడం సమంజసమా? కాకపోవచ్చును. కాని ఒక్కొక్కసారి తన పరిధిని దాటిపోయినపుడు దైవ కృతాలు కావచ్చును'.

'ఈ నేలమీద మానవుడు పుట్టి లక్షల సంవత్సరాలు దాటాయి. అయినా మనిషి స్వభావం, మనిషి గుణం, ఏ మాత్రం మారినట్లు కనిపించదు. మానవునిలో కామ, క్రోధ, లోభ, మోహ, మద మాత్సర్యాలు, సుఖ దుఃఖాలు, రాగ ద్వేషాలు మొదలైన లక్షనాలు మనిషిని అన్నికాలాలలో పట్టుకుని వున్నాయి. రాగాద్వేషాదులు మృత్యువుకన్న బలవత్తమైనవి. అవి మహాత్ములను తప్ప మానవులను విడవవు. అవి ప్రాణముతో వచ్చును కాని, ప్రాణంతో పోవు. మనకు పూర్వ, పర జన్మలమీద విశ్వాసం ఉన్నది. విశ్వాసం మాత్రమేకాదు. అది సత్యం. వాస్తవం. తథ్యం. ఎందుకనగా ప్రకృతిలో పదార్థాలన్నిటికి పరిణామం, మార్పు మాత్రమున్నది. నాశనం లేదు. ప్రకృతి వలయం లాంటిది. పదార్థాలన్నీ ఒక బిందువు వద్ద ఆరోహణ క్రమంలో పెరుగును. మరొక బిందువు వద్ద అవరోహణ క్రమంలో దిగును. దీనికి అంతం మనకు తెలియదు. నిరంతర పరిణామమే ప్రకృతి ధర్మం'.

'జీవితం అన్వేషణ మాత్రమే! వ్యక్తి జీవితం, వ్యష్టి జీవితం, సమిష్టి జీ జీవితం, సమాజ జీవితం, రాష్ట్ర జీవితం, లోక జీవితం సమస్తం అన్వేషణమే! అన్వేషణమే జీవితం. అందు లభించేది కొంత, అందనిది మరింత, మరింత, మరింత. ఎంతో తెలియదు. అందువల్ల మరింత. పార్థివ ప్రయాణానికి ఒక గమ్యం, ఒక లక్ష్యం ఉండవచ్చును. పార్థివ ప్రయాణమంటే నేల మీది నడక కావచ్చును. గమ్యం పార్థివమైనప్పుడు చేరుకొనె అవకాశమున్నది. తప్పక చేరగలమని మాత్రం చెప్పలేము. జీవితం పార్థివం, పదార్థం, అర్థం.ఆర్థికం మాత్రం కాదు. ఆర్థిక లక్ష్యాలను సహితం సాధించిన నిదర్శనాలు మానవజాతి చరిత్రలో అరుదాతి అరుదు. లేవని చెప్పినా అతిశయోక్తి మాత్రం కాదు. మానవుడు, సకల ప్రాణిజాలం పంచభూతాత్మకమైన ప్రకృతి, వట్టి ప్రాణంతోనూ, పిడికెడు అన్నంతో మాత్రం జీవించడం లేదనడానికి ఉదాహరణలు, ఉపమానాలు చెప్పపనిలేదు'.

'మనసుకు అవయవ నిర్మాణంలో చోటులేదు. అది కనిపించనిది. కనిపించక పోవడం వాస్తవం కావచ్చును. కాని మనసే జీవితాన్ని నడిపిస్తున్నది అనడం అనుభవైక సత్యం! మనసు నడపకపోతే వాల్మీకి ముందు నిషాదుడి బాణపు దెబ్బకు కూలిన మగ క్రౌంచాన్ని చూసి ఆడక్రౌంచం ఏడ్వవలసిన పనిలేదు. దీరోదాత్తుడగు రాముడు సీతనుబాసి చెట్టుకు, పుట్టకు చెప్పుకొని ఏడ్వవలసిన పనిలేదు. ఏడ్చినంత మాత్రాన సీత రాదనే విషయం ధర్మానికి విగ్రహరూపుడైన రాముడికి తెలియదని అనుకోవడం తప్పు. ఏడ్చినది రాముడు కాదు! ఏడ్పించినది మనసు!! మనసు రాముడి కన్న మిన్నా? కావచ్చును! కాకున్నా అదెట్లు ఏడిపిస్తుంది?'

'పార్థివమునకన్నా, అర్థానికన్నా, వినిపించి, కనిపించే ప్రకృతి కన్నా, కనిపించని మనసే మనను నడిపిస్తున్నదనడం కొంతవరకు మాత్రమే వాస్తవం. సత్యం మాత్రం కాదు. అట్లయితే ఈ మనిషిని, సమస్త సృష్టిని నడిపిస్తున్నది ఏది? ఎవడు? తెలియని నిరంత అన్వేషణము మాత్రమే! ఈ అన్వేషణలోని భాగం, లేక, ఈ అన్వేషణకు ఆది, లేక ఈ అన్వేషణకు మార్గదర్శి మహత్తరమైన వేదమే. ఈ జీవితం సాగడానికి కేవలం మానవ ప్రయత్నం మాత్రమే చాలదనే మూల సత్యాన్ని వేదం ఎలుగెత్తి చాటింది. అయితే మానవ ప్రయత్నానికి అతీతమైన శక్తి ఏది మనిషిని నడిపిస్తున్నది? ఇది ఒక మహాప్రశ్న! దీనికి సత్యమైన సమాధానం మానవుడికి లభించడం అసాధ్యం, అసంభవం. అలాగని అన్వేషణ ఆగదు. అది ఎందుకు? ఎందుకంటే జీవితమే అన్వేషణ! అన్వేషణ ఆగితే జీవితం నిలుస్తుంది, జీవితం నిలువదు. అన్వేషణ ఆగదు. అన్వేషణకు అంతం లేదు!!'.

'వేదం సకల ప్రాణులను సమానంగా పరిగణించింది. మానవులు, పశువులు, పక్షులు, వృక్షాలు, పర్వతాలు సమానమని దర్శించినది. వీటిలోలో కొన్నిటిని దేవతలలో చేర్చినది. దేవతలలో చేర్చుడం అంటే, అవి మానవజాతి జీవనానికి అత్యవసరమని గుర్తించడమే. అంతేకాదు, వాటికి హాని కలిగించరాదని పూజించాలని నిర్ణయించడమే. మానవుడు పంచభూతాలను, తన పిశాచ దాహానికి, విషపూరితం చేస్తున్న అత్యంత ఆధునికమని భావిస్తున్న ఈ రాక్షస యుగానికి, వేదం ఇచ్చిన సందేశం అమృతప్రాయం. కాని ఆశ రక్కసి. అది అమృతాన్ని హరిస్తుంది. మనిషిని యంత్రంగా మార్చినది, మనిషికి విషమిచ్చి ఆత్మహత్యకు పురికొల్పేది పురోగతి అనిపించుకోదు!! కృతజ్ఞత, దయ, కరుణ, ప్రేమ, అభిమానం, ఆత్మీయత, అనురాగం, అనుబంధం మానవత లక్షణాలు. ఇవి మచ్చుకైనా కనిపించని యంత్ర నాగరికతను పురోగతి అనడం రాక్షస లక్షణం!'.

## సంతోషపు పొంగులు దుఃఖపు ధారలు



ఒంటరిగా నేనుంటే
తుంటరి గా మారతావు
ఒళ్లంతా అల్లుకుని
తుళ్ళింతలు ఒంపుతావు

చలి మంటను కాచుకుంటే
వెనువెంటనే వస్తావు
సెగ తాకని వీపు పైన
తడి ముద్దులు నింపుతావు

ముసుగు తన్ని నిదరోతే
విసుక్కుంటూ చూస్తావు
సందు చూసి చలచల్లగా
చక్కిలిగిలి పెడతావు

చలీ! చల్లనైన నీ చేయి తాకి
వెచ్చనైన ప్రతి రేయీ
వెదజల్లి పోదా వింత హాయి.

– డా. డి.వి.జి.శంకర రావు , మాజీ ఎంపీ,
పార్వతీపురం. 94408 36931.

## తిరుప్పావై గానాలు



వటపత్రసాయికల్లిన మాలను..
తన మెడలో వేసుకొని మురిసి..
పాశురగానంతో పరవసించె..
అతివ ఆళ్వార్ భక్త శిఖామణి..
అండాళమ్మ ధనుర్మాస దీక్షలు !

హేమంతపు ప్రకృతి రమణీయతలు
మూడు పదుల పాటల నోములు
వైష్ణవ ఆలయాల్లో పూజల సందడి
కన్నయ్యపై ప్రణయ భావగీతాలాపనలు
తిరుప్పావై గానఝరి ప్రవాహ గోదాదేవి !

శ్రీవల్లి తులసివన పరమ భక్తురాలు
భక్తిని రంగరించి స్తోత్రపారాయణాలు
శ్రీహరిని పెళ్లాడేందుకే వ్రత దీక్షలు
రవి వృశ్చికం నుంచి ధనురాశిలోకి..
అడుగిడే పుణ్య ధనుస్సంక్రమణాలు !

ధనుర్మాసపు వేకువ జామున..
హృదయాంతరాల్లో భక్తి ఉప్పొంగ..
మధుర తిరుప్పావై గాన మాలలు
హరి నామ స్మరణల సౌభాగ్య శ్రీవ్రతాలు
శరణాగతియే సకల సౌభాగ్య దీవెనెలు !

మధుపాళీ
9949700037

## గజవాడ



మేడల బురుజల వాడ
వాడ వాడ బావులవాడ
పాడి పంటల గజ వాడ
ఘనమైన గజములవాడ
ఊరు చుట్టుముట్టు గట్టు
ఊరికి గజమాల వేసినట్టు
ఊరికి పొత్తి కట్టినట్టు
ఊరికి రక్ష చైనా గోడ అన్నట్టు
ఊరికి మధ్యన బొడ్డు రాయి

ఊరడమ్మ ముందు మొక్కు రాయి
ఊరు చివర హద్దు రాయి
ఊరు శివారు తెలుపు రాయి
పాము వలె పారేది పానాదట
ఇసుకలో గుజ్జన గూళ్ళ ఆట
ఎడ తెగక సాగుచుండునట
ఏరువాక పున్నంగా ఇంటింట
ఇంటి ముందు అందమైన గుమ్మాలు
ఆహ్వానించు గజముల తొండాలు
భగవంతునికి భక్తి చందనాలు
ధ్వజస్తంభానికి వేల వేల దండాలు
వాడ వాడలకు హనుమాన్ల కూడలి
కలివిడిగా కూర్చుందురు వదలి
మాటల్లో మంచి చెడుల జీవిత మజిలీ
వెళ్లబుద్ధి కాదు గజ వాడ ను వదిలి

పి.బక్కారెడ్డి
9705315250

## ఎన్నో మజిలీలు

జీవితంలో ఎన్నో మలుపులు
ప్రతి మజిలీలో ఎన్నో జ్ఞాపకాలు
గుర్తుచేసుకుంటే ఒక భావం
గుర్తుచేసుకుంటే ఒక తీపి జ్ఞాపకం
జీవితంలో దూరంగా కొందరు
వెళ్లిపోతారు
స్వప్నలోకంలోనే మనతో కలుస్తారు
ప్రేమలో మునిగిపోయిన పరిసరాలు
ఆ సుందరవదనం
ఆ యవ్వనకాలం
ఆ వసంతఋతువు
ఎక్కడికి వెళ్ళినా వదలని ఆ పరిమళం
అందమైన పువ్వులాగ మనసులోనే
దాచుకో
జ్ఞాపకాల దీపాలు వెలించి ఉంచుకో
జీవనయానం సుదీర్ఘమైన ప్రయాణం

ఎన్నో అందమైన సాయంత్రాలు
అన్ని మరపురాని సంపదలు
కలిసి జీవించిన ఆ క్షణాలు
ఆ విలువైన దినాలు
ఆ సున్నితమైన భావాలు
ఏది ఉన్నా
ఏది లేకున్నా
మనిషికి ఉన్న సంపద అదే
అరుదైన నిధి అదే
ఆ జ్ఞాపకాల జడివానలో
తడిసిముద్దై
మనిగిపోయి
జీవితం కొనసాగించు

అరుణ డేనియల్
9000606889

## నా ఎదపై ప్రేమ వీణను మీటింది



అందమైన జాబిలమ్మ అరుగు మీద
కూర్చొని
కనుల నిండా కలువపూలను పోగేసుకొని
పెయ్యి నిండా గులాబీలను పరుచుకొని
పలుచని నవ్వులను రువ్వుతూ
నా కాళ్ళకు బ్రేకులు వేసింది
ఓర చూపుల బాణాలను విసురుతూ
నా హార్ట్ బీట్ ను హైక్ చేసింది
చిలిపి సైగల సాగరాన్ని పారిస్తూ
నా మనసు పల్స్ రేటును మార్చింది
తన కనురెప్పల కౌగిట్లో నన్ను ఖైదీని చేసి
నా ఎదపై ప్రేమ వీణను మీటింది
మాటల చిగురులను తొడిగేసి
వలపుల వసంతపు కోకిలై కూసింది
మాటలో మాటను కలిపేసి
నన్ను సుడిగాలి లా చుట్టేసింది
పలకరింపుల పరిమాళాలను హైక్ చేసి
బలమైన మమతల పాదును నాటింది

మౌనానికి చివరి సంతకం చేసేసి
మా మధ్య దూరాన్ని శూన్యం చేసేసి
నా ఎదపై సీతాకోక చిలుక లా వాలి
నా మది మందిరంలో కోవెలై నిలిచింది
కష్ట సుఖాలలో నీడలా తోడుంటూ
నా బతుకు చక్రాన్ని సింగిడి గా
మార్చింది

తాటిపాముల రమేశ్
7981566031

## చందమామ కథల్లో చరితార్థుడు - మాచిరాజు కామేశ్వరరావు

అర్థ శతాబ్దంపైగా .. అచ్చంగా బాల సాహిత్య కృషి చేస్తూ.. ప్రత్యేకంగా బాలల్లో మనోవికాసం భాషాభివృద్ధికి విశేషంగా పాటుపడుతున్న "బాలల కథల మావయ్య" మాచిరాజు కామేశ్వరరావు. ఆయన చేస్తున్న అవిశ్రాంత అక్షర కృషిలో భాగంగా తను వ్రాసిన "పాపిష్టి డబ్బు" బాలల కథా సంపుటికి 2021 సం: శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విద్యాలయం వారి బాల సాహిత్య పురస్కారం లభించిన సందర్భంగా... ఆదర్శవంతమైన ఆయన సాహితీ సాధనలోని అంశాలు పరిశీలిద్దాం.

తెలుగు బాలసాహిత్యానికి పట్టుకొమ్మ గా నిలిచిన "చందమామ" పత్రికలో వందలాది కథలు రాయడమే కాక, తన తొలి కథ కూడా చందమామ పత్రికలోనే ప్రచురించడం ఒక విశేషం.!! మాచిరాజు కామేశ్వరరావు తండ్రి సీతారామయ్య జైలరుగా పనిచేయడం వల్ల ఉద్యోగరీత్యా... తక్కువకాలంలో ఎక్కువ ప్రాంతాలు తిరగడంతో ఆయన బాల్యం, ప్రాథమిక విద్య, చెల్లాచెదరు అయ్యాయి.


21మే 1955న అమ్మమ్మ గారి ఊరు తూర్పు గోదావరి జిల్లా పత్తిపాడు లో పుట్టిన కామేశ్వరరావు విద్యాభ్యాసం, బాలసాహిత్య ప్రవేశం, అంతా విచిత్రంగా సాగాయి. తల్లి రత్నకుమారి పాటించే క్రమశిక్షణ, ఆదరణ, గుణాలే ఇతడిని మంచి రచయితగా మార్చాయి అనవచ్చు. తండ్రి వరంగల్ కేంద్ర కారాగారంలో పనిచేస్తున్న సమయంలో.. ప్రత్యేక తెలంగాణ ఉద్యమ కాలం విద్యాలయాలు మూతపడి చదువులు సక్రమంగా సాగేవి కావు, దానికి తోడు వీరి తండ్రిగారి మధ్యంతర బదిలీలు ధర్మల ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యలు అన్ని అంతంత మాత్రమే అయ్యాయి, 14 ఏళ్ల వయసులో 8 స్కూళ్లు మారాల్సి వచ్చింది.

అయినా ఆయన నూనె సహజసిద్ధమైన పుస్తక పఠనం సృజనాత్మక ధోరణి సన్నగిల్లేవి కావు. బడులు మూతబడి ఏమీ తోచక తన ఆలోచనలు, తను చూసిన చూస్తున్న విషయాలను చుట్టాలకు ఉత్తరాల ద్వారా వ్రాసి పంపేవాడు బాల కామేశ్వరరావు.

అది చూసిన తండ్రి అలా సమయం వృధా చేయకపోతే?? వాటిని చిన్నచిన్న కథలుగా రాయవచ్చు కదా? ఉత్తరాలు ఎలాగు బాగా రాస్తున్నావు. అంటూ ప్రోత్సహించారు.

మొదట తండ్రి చెప్పిన సలహాలతో కథ రాసి ఆనాటి ప్రముఖ బాలల పత్రిక చందమామకు పంపారు, అది కొద్ది రోజుల్లోనే పత్రిక వారి ఆమోదం పొంది "గుడ్డివాడి డబ్బు" పేరుతో సెప్టెంబర్ 1969 చందమామ పత్రికలో ప్రచురించబడింది. అలా లభించిన ప్రోత్సహంతో తనలోని సహజసిద్ధమైన వ్యక్తీకరణలు జోడించి అదే పత్రికకు కథలు రాయడం మొదలుపెట్టారు.

ఒకవైపు జీవితానికి అత్యవసరమైన చదువు కొనసాగిస్తూనే మరోవైపు తనకు ఇష్టమైన కథ రచన కొనసాగించారు అలా చదువు ప్రధాన పంటగా కథా రచన అంతర్గత పంటగా సాగిన వీరి అక్షర కృషిలో భాగంగా ఇంటర్ సెకండియర్ కు చేరేసరికి కేవలం చందమామ పత్రికకే 100 కథలు రాసిన తొలి తెలుగు బాలల కథా రచయితగా చరిత్రకెక్కి చందమామ పత్రిక వారి నుంచి పార్కర్ పెన్ను కానుకగా పొందిన కారణజన్ముడు మన మాచిరాజు కామేశ్వరరావు.




ఆరోజుల్లో చందమామ పత్రిక వారు ప్రచురణ అయిన రచనకు పేజీకి 50 రూపాయలు చొప్పున పారితోషకం పంపేవారు. అలా లభించిన ప్రోత్సాహంతో మాచిరాజు వారి రచనా కృషి దినదిన ప్రవర్ధమానంగా పెరిగింది, జీవనభృతి కోసం బి కాం, డిగ్రీ పూర్తి చేసిన ఆయన బ్యాంకు పరీక్షలు రాసి 1977లో కెనరా బ్యాంకులో ఉద్యోగ జీవితం ప్రారంభించారు. ఒకపక్క బ్యాంకు ఉద్యోగం మరోపక్క కథా రచన చేస్తూ తన చక్కని జీవితాన్ని ఆనందమయంగా తీర్చిదిద్దుకున్నారు.

అప్పటి చందమామ పత్రిక సంపాదకులు కొడవటిగంటి కుటుంబరావు, దాసరి సుబ్రహ్మణ్యం, గార్లు ఇచ్చిన సలహాలు సూచనలు వీరి కథా రచనకు ఎంతగానో తోడ్పడ్డాయి.

మాచిరాజు గారి కథల్లో రాజులు దొంగలు, దెయ్యాలు భూతాలు, మంత్రగత్తెల పాత్రలు అధికంగా ఆగుపించిన. అవి పిల్లలను భయపెట్టవు నవ్విస్తూ వినోదం పంచుతాయి. పిల్లలు అతిగా ఇష్టపడె ఊహాత్మక, కల్పిత, కథలను హాస్యం రంగరించి వ్రాయడంలో కామేశ్వరరావు గారు సిద్ధహస్తులు.

చందమామతోపాటు బాలజ్యోతి స్నేహబాల ప్రమోద బుజ్జాయి తదితర పత్రికల్లో వీరి కథలు విరివిగా ప్రచురించబడ్డాయి పత్రికల వారే కామేశ్వరరావు గారికి కథలు పంపమని ఉత్తరాలు రాసేవారు, అంటే వారి రచనా పఠిమ ఏమిటో అర్థం చేసుకోవాలి.

ఆయనకు తెలుగు బాలసాహిత్యంలో సమున్నత స్థానం కల్పించిన చందమామ పత్రికలోనే సుమారు 250 కథల వరకు ప్రచురించబడ్డాయి అలాగే వీరి "పారిపోయిన దొంగ" కథను కేంబ్రిడ్జి యూనివర్సిటీ వారు 12వ తరగతి పాఠ్యాంశంగాను, "విధినిర్వహణ" అనే మరో బాలల కథను మహారాష్ట్ర ప్రభుత్వం అక్కడి ఆరవ తరగతి తెలుగు విద్యార్థులకు పాఠ్యాంశంగాను ఎంపిక చేశారు, అంటే మాచిరాజు వారి బాల సాహిత్య రచనల్లోని ప్రామాణికత గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

సాంఘిక, చారిత్రక, జానపద, కథాంశాలలో సాగే కామేశ్వరరావు గారి కథా వస్తువు నిత్య నూతనత్వం నిండి అన్ని కాలాల ఆబాల గోపాలాన్ని అలరిస్తుంది. బాలసాహిత్యానికి అవసరమైంది కూడా ఇదే..!!

"నిండుకుండ తొణకదు" అన్న సామెతకు అక్షరాలా సరిపోయే మాచిరాజు కామేశ్వరరావు గారి రచన జీవితం.. నేటితరం రచయితలకు అందరికీ ఆచరణీయం! ఆదర్శప్రాయం..!! వీరి కథలు అన్ని పలు ప్రచురణ సంస్థల ద్వారానే పుస్తకాలుగా ప్రశ్నించబడటం మరో విశేషం.

వీరి బాలల నీతి కథా స్రవంతి "పాపిష్టి డబ్బు"కు 2021 సంవత్సరపు" శ్రీపొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం"వారి బాలసాహితీ పురస్కారం లభించడం ఆనందించదగ్గ విషయం, మొత్తం పది కథలతో నిండి ఉన్న ఈబాల కథా సంపుటిలోని అన్ని కథలు సామాజిక ఇతివృత్తాలు కలిగి ఉన్నాయి, సభ్య సమాజానికి అద్దం పడుతూ సాగిన ఈ కథలు ఆధునిక విద్యార్థుల ఆలోచన ధోరణిలో మార్పులు రావడానికి ఎంతగానో సహకరిస్తాయి అనడంలో అతిశయం ఎంత మాత్రం లేదు.

విజ్ఞాన వినోదాల జమిలి కలయికల మేలైన సాహితీ సృజన కారుడు మన మాచిరాజు కామేశ్వరరావు గారి బాలసాహిత్యానికి ఆలస్యంగానైనా తెలుగు రాష్ట్రాల్లో రాష్ట్రస్థాయి ఉత్తమ పురస్కారం లభించడం నిజమైన సంతోషం కలిగిస్తున్న విషయం. నిరాడంబరుడు నిర్మల సృజన హృదయుడు, మాచిరాజు గారి బాలసాహితీ కృషి ఇదే చందంగా మరింత ఎదిగి జాతీయస్థాయికి చేరువ కావాలని అఖిలాంధ్ర తెలుగు సాహితీ కారుల పక్షాన ఆశిస్తూ... అభినందన వందనచందనాలు అందిద్దాం.

డా:అమ్మిన శ్రీనివాసరాజు
సెల్: 77298 83223.

## కారణం ఎవరు?

బీటలు వారిన దే(దా)హంతో
నేలతల్లి విలవిలలాడుతున్న వేళ
రైతన్న కన్నీటితో ఆకాశం వంక
నిరాశతో ఎదురు చూస్తున్నవేళ
తను కార్చిన కన్నీరు
సూర్యుని తా( కో)పానికి
ఆవిరై పోతున్న వేళ .
కర్షకుని కంటి నుండి ఉబికే
కన్నీటికి కారణం ఎవరు?
దేవుడు కరుణించాడని,
చిరుజల్లు కురిపించాడని
సంతోషంతో అప్పుచేసి,
పుస్తెలు కుదవ పెట్టి,
విత్తు నాటి సేద్యం చేసి
పెదవిపై నవ్వు పలకరించగా

కుటుంబంలో ధైర్యం నింపి
కాయ కష్టాన్ని పణంగా పెట్టి
ప్రకృతిని అమ్మగా నమ్మిన
పుడమి తల్లి ముద్దుబిడ్డ కు
అంతలోనే ప్రకృతి
వికృత రూపు దాల్చి
విలయ తాండవం చేస్తుంటే
రైతు మనసున రేగిన
ఆ కల్లోల విషాదాశ్రువులకు
కారణం ఎవరు?
పడుతున్న అకాల వర్షాలతో
పంట తడిచిముద్దవుతుంటే
ప్రతిసారీ ప్రకృతి పగబట్టి
రైతుపై కరాళ నృత్యం చేస్తుంటే)
ఆకలితీరని పుడమితల్లి
ఆక్రందనలతో అల్లాడుతుంటే
నాటు వేసిన రైతు గుండె
నేడు కోతకు గురవుతుంటే

పొట్టను నింపే సత్తా ఉన్న రైతు
నిస్సత్తువ గా మిగులుతుంటే
కర్షకుడు కారుస్తున్న కన్నీరు
వర్షపు నీటితో జత కడితే
ఆ కనపడని కన్నీటి కి కారణం
ఎవరు?

పంట చేతికొచ్చు సమయాన
వరదొచ్చి పంట నీట ముంచగా
ఆశలన్నీ నిరాశతో,
అప్పు తీర్చలేని స్థితిలో
కడుపున పుట్టిన పిల్లలకు
పట్టెడన్నం పెట్టలేని దుస్థితిలో
తను నాటిన చెట్టుకు
తనే ఉరి అవుతున్నాడు.
తను పడిన కష్టం కాష్టమై
కట్టెలతో కలిసి జ్వలిస్తుంటే
రైతు ఉసురు ఉసూరుమనడానికి

కారణం ఎవరు?
ప్రపంచం అభివృద్ధి వైపు
పరుగులు తీస్తుంటే
స్వయం సమృద్ధి లేక
రైతు చతికిలబడుతున్నాడు..
తరాలు మారుతున్నా
రైతు తలరాత మారడం లేదు.
చేతిగీత అరుగుతున్నా
బ్రతుకు గీత మారడం లేదు
ఆగని రైతన్న మరణాలకు
మూల్యం చెల్లించవలసిందెవరు?
ముంపుబారిన పడిన
రైతు కుటుంబానికి ఆసరా ఎవరు ?
ఈ అతుకుల చితుకుల
బ్రతుకు స్థితికి కారణం ఎవరు ?

ధూళిపాళ్ళ మాధవికిశోర్.
గుంటూరు.

# బిజినెస్

## ఏపిలో ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ సేవలు

ICICI Home Finance

డిసెంబర్ 17, 2023 – 25,000 కోట్లతో భారతదేశంలో అత్యంత వేగంగా అభివృఎద్ధి చెందుతున్న హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీలలో ఒకటైన ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ దాని విస్తరణ ప్రణాళికల్లో భాగంగా ఆంధ్రప్రదేశ్ భీమవరం, ఒంగోలు మచిలీపట్నంలలో కొత్త శాఖను ప్రారంభించింది. ఇది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ యొక్క 9వ, 10వ 11వ శాఖలు. మొత్తంమీద, దేశంలో 200 ప్లస్ శాఖలు ఉన్నాయి. కంపెనీ స్థానిక ప్రజలకు గృఎహ రుణాలు, గృఎహ మెరుగుదల రుణాలు, కార్యాలయ ప్రాంగణ రుణాలు మరియు ఆస్తిపై రుణం వంటి అనేక రకాల ఉత్పత్తులను అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది. కంపెనీ విస్తరణ ప్రణాళికలపై ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ ఎండి సిఈఓఅనిరుధ్ కమానీ మాట్లాడుతూ, అభివృఎద్ధి చెందుతున్న హౌసింగ్ మార్కెట్లు ఉన్న రాష్ట్రాల్లో మేము వ్యూహాత్మకంగా మా ఉనికిని విస్తరిస్తున్నాము, ఇక్కడ నివాసితులు తమ కలల గృఎహాల కోసం విశ్వసనీయమైన ఫైనాన్సింగ్ పరిష్కారాలను చురుకుగా వెతుకుతున్నారు. మా విస్తృఎతమైన వాటితో నెట్‌వర్క్ మరియు మెరుగైన రీచ్, వారి కలల గృఎహాలను సొంతం చేసుకోవాలని ఆకాంక్షించే కస్టమర్ల అవసరాలను తీర్చగల సామర్థ్యంపై మాకు నమ్మకం ఉంది. అని తెలిపారు.

## ఇండియా స్కిల్స్ 2023-24

# జాతీయ స్థాయి పోటీలకు రంగం సిద్ధం

న్యూఢిల్లీ: జాతీయ స్థాయిలో పేరు పొందిన పాన్ ఇండియా మెగా టోర్నీ అయినటువంటి ఇండియా స్కిల్ 22023-24 పోటీకి రంగం సిద్ధమైంది. మినిస్ట్రీ ఆఫ్ స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ పోటీలో నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషనం గంలో పనిచేసే లక్షలాది మంది ఔత్సాహికుల ఇందులో పాల్గొనవచ్చు. ఈ మెగా టోర్నీ ద్వారా అనేక నైపుణ్యాలను మరింత మెరుగుపర్చుకునే అవకాశం లభిస్తుంది. తద్వారా అవకాశాలతో నిండిన భవిష్యత్తును నిర్మించుకునేందుకు ఇది వ్యక్తులకు మరింత శక్తినిస్తుంది.

ఇండియా స్కిల్స్ పోటీని అత్యున్నత స్థాయిలో ఇంకా చెప్పాలంటే అంతకంటే ఎక్కువగా, గ్లోబల్ బెంచ్ మార్క్ ని సెట్ చేసేందుకు రూపొందించారు. 2024లో ఫ్రాన్స్‌లోని లియోన్‌లో జరిగే వరల్డ్ స్కిల్స్ కాంపిటీషన్‌లో భారతదేశం తరవున ప్రాతినిధ్యం వహించే వారు.. జిల్లా, రాష్ట్రం, జోనల్ మరియు జాతీయ స్థాయిలో బహుళ స్థాయిలలో కఠినమైన ఎంపిక ప్రక్రియను ద్వారా ఎన్నికవుతారు.

ఈ గ్రాండ్ ఈవెంట్ కోసం రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ స్కిల్ ఇండియా డిజిటల్ వెబ్‌సైట్‌లో ప్రారంభమైంది. దేశవ్యాప్తంగా ఉన్న ఔత్సాహికులను వారి ప్రతిభ మరియు నైపుణ్యాలను ప్రదర్శించడానికి ఇదే సరైన సమయం. అందుకు ఆహ్వానిస్తోంది స్కిల్ ఇండియా డిజిటల్. నైపుణ్యాలను మరింతగా మెరుగుపర్చుకునేందుకు అత్యంత అద్భుత అవకాశాంగా పరిగణించబడే ఈ పోటీలో... యువ పోటీదారులకు కొత్త శిఖరాలను అందుకోవడానికి అవకాశం ఏర్పడుతుంది. అంతేకాకుండా వారి అభిరుచిని వృఎత్తిగా మార్చడానికి ఇది ఒక వేదికగా ఉపయోగపడుతుంది.

ఈ సందర్భంగా ఎన్.ఎస్.డి.సి సీఈఓ మరియు ఎన్.ఎస్.డి.సి ఇంటర్నేషనల్ ఎండి వేద్ మణి తివారీ మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ... వర్ధమాన నిపుణుల కెరీర్‌ను అభివృఎద్ధి చేయడంలో ఇండియా స్కిల్స్ పాత్ర చాలా ప్రముఖమైనది. ఈ పోటీలో పాల్గొనేవారికి వారి నైపుణ్యాలను పరిపూర్ణతతో ప్రదర్శించే అద్భుతమ అవకాశం లభిస్తుంది అని అన్నారు ఆయన.

ఇంకా, ఇండియాస్కిల్స్ కాంపిటీషన్ ప్రభుత్వాలు, పరిశ్రమలు మరియు విద్యాసంస్థల మధ్య సహకారాన్ని సులభతరం చేస్తుంది మరియు నైపుణ్యం అంతరాన్ని తగ్గించడానికి మరియు ఎప్పటికప్పుడు అభివృఎద్ధి చెందుతున్న ఉద్యోగ మార్కెట్‌కు యువతను సిద్ధం చేస్తుంది, ప్రపంచ స్థాయి ప్రమాణాలు, నైపుణ్యం మరియు ఉత్పాదకతలను సాధించడంలో వారికి సహాయపడుతుంది.

కన్స్ట్రక్షన్ అండ్ బిల్డింగ్ టెక్నాలజీ, ఆటోమోటివ్ టెక్నాలజీ, ఫ్యాషన్ టెక్నాలజీ, ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ, మాన్యుఫ్యాక్చరింగ్ అండ్ ఇంజినీరింగ్ టెక్నాలజీ, సోషల్ అండ్ పర్సనల్ సర్వీసెస్, సోషల్

ఏపిలో ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ సేవలు

డిసెంబర్ 17, 2023 – 25,000 కోట్లతో భారతదేశంలో అత్యంత వేగంగా అభివృఎద్ధి చెందుతున్న హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీలలో ఒకటైన ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ దాని విస్తరణ ప్రణాళికల్లో భాగంగా ఆంధ్రప్రదేశ్ భీమవరం, ఒంగోలు మచిలీపట్నంలలో కొత్త శాఖను ప్రారంభించింది. ఇది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ యొక్క 9వ, 10వ 11వ శాఖలు. మొత్తంమీద, దేశంలో 200 ప్లస్ శాఖలు ఉన్నాయి. కంపెనీ స్థానిక ప్రజలకు గృఎహ రుణాలు, గృఎహ మెరుగుదల రుణాలు, కార్యాలయ ప్రాంగణ రుణాలు మరియు ఆస్తిపై రుణం వంటి అనేక రకాల ఉత్పత్తులను అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది.

కంపెనీ విస్తరణ ప్రణాళికలపై ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ ఎండి సిఈఓఅనిరుధ్ కమానీ మాట్లాడుతూ, అభివృఎద్ధి చెందుతున్న హౌసింగ్ మార్కెట్లు ఉన్న రాష్ట్రాల్లో మేము వ్యూహాత్మకంగా మా ఉనికిని విస్తరిస్తున్నాము, ఇక్కడ నివాసితులు తమ కలల గృఎహాల కోసం విశ్వసనీయమైన ఫైనాన్సింగ్ పరిష్కారాలను చురుకుగా వెతుకుతున్నారు. మా విస్తృఎతమైన వాటితో నెట్‌వర్క్ మరియు మెరుగైన రీచ్, వారి కలల గృఎహాలను సొంతం చేసుకోవాలని ఆకాంక్షించే కస్టమర్ల అవసరాలను తీర్చగల సామర్థ్యంపై మాకు నమ్మకం ఉంది. అని తెలిపారు.

అండ్ పర్సనల్ సర్వీసెస్ వంటి వివిధ డొమైన్‌లలో 26 రాష్ట్రాలు మరియు కేంద్ర పాలిత ప్రాంతాల నుండి వచ్చిన పాల్గొనేవారు 61 నైపుణ్యాలలో పోటీపడతారు. 4.0 మరియు సైబర్ సెక్యూరిటీ.

ఈ నైపుణ్యాల కలయిక మన యువత కెరీర్‌లను రూపొందించడమే కాకుండా ప్రభుత్వాలు, పరిశ్రమల ప్రముఖులు మరియు విద్యావేత్తల మధ్య సహకారానికి వునాది వేస్తుంది. ఈ పోటీని కేంద్ర స్కిల్ డెవలప్‌మెంట్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ మరియు ఎడ్యుకేషన్ మంత్రి శ్రీ. ధర్మేంద్ర ప్రధాన్ అక్టోబర్ 17, 2023న రాష్ట్ర ప్రభుత్వాలు, పరిశ్రమలు, సెక్టార్ స్కిల్ కౌన్సిల్‌లు (లు), స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ మిషన్‌లు (ాలు), కార్పొరేట్‌లు మరియు భాగస్వామ్య సంస్థల మద్దతుతో ద్వైవార్షికంగా నిర్వహిస్తున్నారు.

దేశంలోనే అతిపెద్ద నైపుణ్య పోటీగా పేర్కొనబడిన ఇండియాస్కిల్స్, నైపుణ్యం యొక్క అత్యున్నత ప్రమాణాలను ప్రదర్శించడానికి సిద్ధంగా ఉంది మరియు యువతకు వారి ప్రతిభను ప్రదర్శించడానికి ఒక వేదికను అందిస్తుంది. అట్టడుగు స్థాయికి చేరుకునే అవకాశం ఉన్నందున, ఇండియా స్కిల్స్ 2023-24 దేశం యొక్క నైపుణ్యం ప్రకృఎతి దృఎశ్యంపై శాశ్వత ప్రభావాన్ని చూపడానికి సిద్ధంగా ఉంది.

## నేటి నుంచి ఇసుజు ఐ-కేర్

# వింటర్ సర్వీస్ క్యాంప్



చెన్నై : వినియోగదారులకు సంతోషం అందించాలనే తమ అచంచలమైన నిబద్ధతలో భాగంగా, ఇసుజు మోటర్స్ ఇండియా, తమ వార్షిక ఇసుజు ఐ – కేర్ వింటర్ సర్వీస్ క్యాంప్‌ను ప్రారంభించినట్లు వెల్లడించింది. ఇది ఇసుజు డి – మాక్స్ పికప్ మరియు ఎస్‌యువిల శ్రేణిలో కస్టమర్‌లకు ఆకర్షణీయమైన ప్రయోజనాలను మరియు నివారణ నిర్వహణ తనిఖీలను అందిస్తుంది. ఇసుజు సర్వీస్ వద్ద , 'కేరింగ్ నెవర్ స్టాప్స్' మరియు ఈ శీతాకాలంలో ఇసుజు కస్టమర్‌లకు చురుకైన సేవ మరియు యాజమాన్య అనుభవాన్ని అందించాలనే దాని నిబద్ధతను పునరుద్ఘాటిస్తుంది. ' ఇసుజు కేర్' కార్యక్రమం లో భాగంగా నిర్వహించే ఈ శీతాకాలపు శిబిరం ను అన్ని ఇసుజు అధీకృఎత డీలర్ సర్వీస్ అవుట్‌లెట్‌లలో 18 నుండి 23 డిసెంబర్ 2023 మధ్య (ఈ రెండు రోజులు కలువుకొని) నిర్వహించబడుతుంది. ఈ కాలంలో, కస్టమర్‌లు తమ వాహనాలకు ప్రత్యేక ఆఫర్‌లు ప్రయోజనాలను కూడా పొందవచ్చు. ఇసుజు ఐ –కేర్ వింటర్ క్యాంప్ ను అహ్మదాబాద్, బారాముల్లా, బెంగళూరు, భీమవరం, భుజ్, భువనేశ్వర్, కాలికట్, చెన్నై, కోయంబత్తూర్, ఢిల్లీ, దిమాపూర్, దుర్గాపూర్, గాంధీధామ్, గోరఖ్‌పూర్, గురుగ్రామ్, గౌహతి, హైదరాబాద్, ఇండోర్, జైపూర్, జలంధర్, జమ్మూ, జోధ్‌పూర్, కొచ్చి, కోల్‌కతా, కొల్హాపూర్, కర్నూలు, లక్నో, మధురై, మంగళూరు, మెహసానా, మొహాలి, ముంబై, నవీ ముంబై, నాగ్‌పూర్, నాసిక్, నెల్లూరు, పూణే, రాయ్‌పూర్, రాజమండ్ర, రాజ్‌కోట్, సిలిగురి, సూరత్, తిరుపతి, త్రివేండ్రం, తిరుచ్చి, వడోదర, విజయవాడ మరియు విశాఖపట్నంలో ఉన్న ఇసుజు యొక్క అన్ని అధీకృఎత సేవా సౌకర్యాలలో నిర్వహించబడుతుంది.కస్టమర్‌లు సమీపంలోని ఇసుజు డీలర్ అవుట్‌లెట్‌కు కాల్ చేయవచ్చు లేదా సర్వీస్ బుకింగ్ కోసం 1800 4199 188 (టోల్ ఫ్రీ)ని సంప్రదించవచ్చు.

## ఏథర్ ఎలక్ట్రిక్ డిసెంబర్‌ను ప్రకటించిన ఏథర్ ఎనర్జీ

భారతదేశంలోని ప్రముఖ ఎలక్ట్రిక్ స్కూటర్ తయారీదారులలో ఒకటైన ఏథర్ ఎనర్జీ, తన వినియోగదారులకు లాభదాయకమైన నగదు ప్రయోజనాలు, ఈఎంఐ వడ్డీ ఆదా, విస్తరించిన ఉచిత వారంటీని అందించే తన తాజా ప్రయత్నం ఏథర్ ఎలక్ట్రిక్ డిసెంబర్‌ను ప్రకటించింది. విలువ జోడించిన సేవలతో ఈవీ ) ఔత్సాహికులకు వేగవంతమైన, అడ్డంకులు లేని మార్పు అనుభవాన్ని అందించడం మరియు దేశంలో ఈవీల స్వీకరణను వేగవంతం చేయడాన్ని లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. ఈ ప్రయత్నం ద్వారా రూ. 6,500 వరకు నగదు ప్రయోజనాలతో సహా రూ. 24,000 మొత్తం వరకు డీల్స్‌ను అందిస్తుంది. ఇది ఏథర్ ఎలక్ట్రిక్ డిసెంబర్ ప్రోగ్రామ్‌లో భాగంగా రూ. 5,000తో పాటు కార్పొరేట్ ఆఫర్ ప్రయోజనాలలో అదనంగా రూ. 1,500ని అందిస్తుంది. ఏథర్ ఎనర్జీ తన బెస్ట్ సెల్లింగ్ స్కూటర్ 450 ఎక్స్, 450 ఎస్ లపై ప్రకటించిన ఆఫర్‌లు 31 డిసెంబర్ 2023 వరకు జారీలో ఉంటాయి. అదనంగా, ఏథర్ అసాధారణమైన 5.99% వార్షిక ఫైనాన్సింగ్ ప్లాన్ అందిస్తూ, ఈఎంఐకు వెళ్లేందుకు ఆసక్తి ఉన్న వినియోగదారులకు రూ. 12,000 వరకు ఆదా చేసుకునేందుకు అవకాశం కల్పిస్తూ, వాహనాన్ని కొనుగోలు చేసుకోదలచిన వినియోగదారులకు సమర్థవంతమైన ఆర్థిక పరిష్కారాన్ని అందిస్తుంది. ఇది జీరో డౌన్ పేమెంట్ మరియు 60–నెలల ఈఎంఐ కాలపరిమితి వంటి అదనపు ఫైనాన్సింగ్ స్కీమ్‌లతో పాటు, ఏథర్ 450ఎక్స్, 450ఎస్ మోడళ్ల కొనుగోలును గణనీయంగా సులభతరం చేస్తుంది. ఈ ఆఫర్ కాంప్లిమెంటరీ ఏథర్ బ్యాటరీ ప్రొటెక్ట్‌ కూడా కలిగి ఉండగా, దీని విలువ రూ. 7,000గా అంచనా వేయబడింది.

## నోవా ఐవిఎఫ్ ఫెర్టిలిటీ సంతానోత్పత్తి సదస్సు



హైదరాబాద్ : భారతదేశంలోని అతిపెద్ద ఫెర్టిలిటీ చైన్ హాస్పిటల్స్ లో ఒకటైన నోవా ఐవిఎఫ్ ఫెర్టిలిటీ, ఇండియన్ మెడికల్ అసోసియేషన్, కూకట్‌పల్లి సహకారంతో, సహాయక పునరుత్పత్తి సాంకేతికత లలో పురోగతితో పాటుగా పురుషులు మరియు స్త్రీలలో సంతానోత్పత్తి గురించి చర్చించడానికి నిరంతర వైద్య విద్యా కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో సంతానోత్పత్తికి సంబంధించి విటమిన్ డి మరియు సంతానోత్పత్తిలో దాని పాత్ర, ఐవిఎఫ్ ల్యాబ్‌లోని సాంకేతికత, థైరాయిడ్ సమస్యలు, పీసీఓఎస్ వంటి ఎండోక్రైన్ సమస్యలు మరియు సంతానోత్పత్తితో దాని సంబంధం వంటి వివిధ సమస్యల గురించి చర్చించారు. ఈ కార్యక్రమం డిసెంబర్ 17, 2023న హైదరాబాద్‌లోని హోటల్ సితార గ్రాండ్‌లో జరిగింది.

సంతానలేమికి సంబంధించి ప్రబలంగా ఉన్న దురభిప్రాయం, తరచుగా పునరుత్పత్తి సవాళ్లకు స్త్రీలు మాత్రమే బాధ్యత వహిస్తారనే నమ్మకం చుట్టూ తిరుగుతుంది. వాస్తవానికి, సంతానోత్పత్తి సమస్యలు స్త్రీ మరియు పురుష కారకాల నుండి ఉత్పన్నమవుతాయని గుర్తించడం చాలా అవసరం. హైదరాబాద్‌లోని నోవా ఐవిఎఫ్ ఫెర్టిలిటీ నిపుణులు స్త్రీ మరియు పురుష సంతానలేమిలో పెరుగుదలను గుర్తించారు.

ఈ కార్యక్రమంలో పురుషుల సంతానలేమికి సంబంధించిన అంశాలపై నోవా ఐవీఎఫ్ ఫెర్టిలిటీ కన్సల్టెంట్ డాక్టర్ సరోజ కొప్పాల మాట్లాడుతూ, మెటా–విశ్లేషణ ప్రకారం, 1973 మరియు 2011 మధ్య స్పెర్మ్ కౌంట్ గణనీయంగా 50% తగ్గింది. సంతానలేమి, సకాలంలో సహాయం కోరకుండా జంటలను తరచుగా నిరుత్సాహపరుస్తుంది. హైదరాబాద్‌లో, ముఖ్యంగా పురుషులలో సంతానలేమి సమస్య గణనీయంగా పెరిగింది. మధుమేహం, వృఎషణ క్యాన్సర్, జన్యుపరమైన సమస్యలు వంటివి పురుషులలో కొన్ని అంతర్లీన వైద్య పరిస్థితులుగా కనిపిస్తున్నాయి. అందువల్ల కేవలం సాదారణ వీర్య విశ్లేషణ సంతానలేమి సమస్యలకు మూల కారణాన్ని నిర్ధారించదు. రోగి యొక్క వివరణాత్మక వైద్య చరిత్రను పొందడం మరియు వాటిని క్షుణ్ణంగా అంచనా వేయడం అత్యవసరం. పురుషులలో సమస్యను కనుగొనడంలో జాప్యం వారి చికిత్సపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది, ఉదాహరణకు వృఎషణాలు మరియు పిట్యూటరీ కణితులు రెండూ వేగంగా పెరుగుతున్నాయి, కానీ సమర్థవంతంగా నయం చేయగలము అని అన్నారు.

# సౌతాఫ్రికాపై భారత్ ఘన విజయం



**● టీ20లా ముగిసిందిగా ● సఫారీలను చిత్తు చేసిన యువ టీమిండియా ● బౌలింగ్, బ్యాటింగ్‌లో అదరగొట్టిన యువ భారత్ ● అరంగేట్రంలోనే అదరగొట్టిన కొత్త కుర్రాడు ● అర్ధ సెంచరీతో అలరించిన సాయి సుదర్శన్ ● 9 ఫోర్లతో 55 పరుగులు చేసిన తమిళనాడు కుర్రాడు ● జొహాన్నెస్‌బర్గ్‌లో తొలి వన్డే మ్యాచ్ ● దక్షిణాఫ్రికాపై 8 వికెట్ల తేడాతో నెగ్గిన టీమిండియా**

జొహాన్నెస్‌బర్గ్ : దక్షిణాఫ్రికా పర్యటనలో భాగంగా వన్డే మ్యాచ్‌ల సీరీస్‌లో టీమిండియా శుభారంభం చేసింది. బంతితో, బ్యాటుతో రాణించి సొంత గడ్డపై ప్రొటీస్ జట్టును భారత్ చిత్తు చేసింది. ఫలితంగా 3 మ్యాచ్‌ల సీరీస్‌లో 1–0తో ఆధిక్యంలోకి భారత్ వెళ్లింది. తొలుత సౌతాఫ్రికాను 116 పరుగులకే కుప్పకూల్చిన భారత్ ఆ తరువాత బ్యాటింగ్‌లోనూ అదరగొట్టింది. అరంగేట్రం ఆటగాడు సాయి సుదర్శన్ (55 నాటౌట్), శ్రేయస్ అయ్యర్ (52)తో రాణించడంతో 17 ఓవర్ల లోపే లక్ష్యాన్ని ఛేదించింది. జొహాన్నెస్‌బర్గ్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ప్రొటీస్ జట్టు భారత బౌలర్ల దాటికి బెంబేలెత్తిపోయింది. ముఖ్యంగా అర్ష్‌దీప్ సింగ్, ఆవేశ్ ఖాన్‌ను ఎదుర్కొనేందుకు ఆ జట్టు బ్యాటర్లు తీవ్రంగా ఇబ్బంది పడ్డారు. దీంతో దక్షిణాఫ్రికా 27.3 ఓవర్లలో 116 పరుగుల స్కోర్‌కు ఆలౌట్ అయింది. సఫారీ బ్యాటర్లలో ఆండిలే పెహ్లుక్వాయో (49 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో 33), టోనీ డీ జోర్జీ (22 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లతో 28) టాప్ స్కోరర్లుగా నిలిచారు. భారత బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్ 5 వికెట్లు, ఆవేశ్ ఖాన్ 4 వికెట్లు, కుల్‌దీప్ యాదవ్ ఒక వికెట్ పడగొట్టారు. అనంతరం స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన టీమిండియా ఆడుతూ పాడుతూ విజయం సాధించింది. రుతురాజ్ గైక్వాడ్ (5) స్వల్ప స్కోరుకే ఔట్ అయినా, డెబ్యూ ప్లేయర్ సాయి సుదర్శన్ (55 నాటౌట్), శ్రేయస్ అయ్యర్ (52) భారత్‌ను గెలిపించారు. భారత్ విజయానికి మరి 6 పరుగులు అవసరమైన దశలో అయ్యర్ ఔట్ అయ్యాడు. దీనితో తిలక్ వర్మ (1)తో కలసి సాయి సుదర్శన్ లాంఛనాన్ని పూర్తి చేశాడు. సుదర్శన్ ఆడిన తొలి అంతర్జాతీయ మ్యాచ్‌లోనే హాఫ్ సెంచరీతో రాణించాడు. బ్రెస్ట్ క్యాన్సర్‌పై అవగాహన కల్పించేందుకు దక్షిణాఫ్రికా జట్టు గులాబీ రంగు జెర్సీలో ఈ మ్యాచ్ లోకి బరిలోకి దిగింది. ఈ మ్యాచ్‌కు ముందు వరకు ఈ రంగు జెర్సీలో 11 మ్యాచ్‌లు ఆడిన ప్రొటీస్ జట్టు 10 మ్యాచ్‌లలో గెలుపొందింది. కేవలం ఒక్క దానిలో ఓడిపోయింది. తాజా ఓటమితో పింక్ జెర్సీలో ఓటముల సంఖ్య రెండుకు పెరిగింది. రెండవ వన్డే మ్యాచ్ మంగళవారం 19న జరగనున్నది.

## చరిత్ర సృష్టించిన అర్ష్‌దీప్ సింగ్

**● వన్డే క్రికెట్‌లో సౌతాఫ్రికా గడ్డపై 5 వికెట్లు తీసిన తొలి భారత పేసర్ ● మొత్తంగా నాలుగవ బౌలర్**



జొహాన్నెస్‌బర్గ్ : టీమిండియా యువ పేసర్ అర్ష్‌దీప్ సింగ్ చరిత్ర సృష్టించాడు. వన్డే క్రికెట్‌లో సౌతాఫ్రికా గడ్డపై ఐదు వికెట్లు తీసిన తొలి భారత పేసర్‌గా అతను రికార్డుకు ఎక్కాడు. మూడు వన్డే మ్యాచ్‌ల సీరీస్‌లో భాగంగా సౌతాఫ్రికాతో ఆదివారం జరిగిన తొలి వన్డే మ్యాచ్‌లో అర్ష్‌దీప్ సింగ్ 10 ఓవర్లు బౌలింగ్ చేసి 37 పరుగులు ఇచ్చి 5 వికెట్లు పడగొట్టాడు. ఓవరాల్‌గా సఫారీ గడ్డపై ఐదు వికెట్ల ఘనత అందుకున్న నాలుగవ బౌలర్‌గా నిలిచాడు. అర్ష్‌దీప్ సింగ్ కంటే ముందు భారత స్పిన్నర్లు అయిన సునీల్ జోషి (5/6), యుజ్వేంద్ర చాహల్ (5/22), రవీంద్ర జడేజా (5/33) ఐదు వికెట్ల ఘనత అందుకున్నారు. ఇన్నింగ్స్ రెండవ ఓవర్‌లోనే వరుస బంతుల్లో ఓపెనర్ రీజా హెండ్రిక్స్ (0), రాసీ వాన్ డెర్ డస్సెన్ (0)లను డకౌట్ చేసిన అర్ష్‌దీప్ సింగ్ ఆచి తూచి ఆడిన టోనీ డీ జోర్జీ (22 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లతో 28) మరుసటి ఓవర్‌లోనే పెవిలియన్‌కు చేర్చాడు. అనంతరం హెన్రీచ్ క్లాసెన్ (6)ను అతను క్లీన్ బౌల్డ్ చేసి కోలుకోలేని దెబ్బ తీసాడు. జట్టును ఆదుకునే ప్రయత్నం చేసిన హెహ్లుక్వాయోను ఔట్ చేసి అర్ష్‌దీప్ ఐదు వికెట్ల ఘనత అందుకున్నాడు. అర్ష్‌దీప్ సింగ్‌కు తోడుగా ఆవేశ్ ఖాన్ (4/27) రాణించడంతో ముందుగా బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా 116 పరుగుల స్కోర్‌కే కుప్పకూలింది. ఇక వన్డే క్రికెట్‌లో సొంతగడ్డపై సౌతాఫ్రికాకు ఇదే అత్యల్ప స్కోర్ కావడం విశేషం. 2018లో సఫారీ గడ్డపై ఇదే భారత జట్టుతో 118 పరుగులకు ఆలౌటైన సౌతాఫ్రికా తాజా మ్యాచ్‌లో 116 పరుగుల స్కోర్‌కే కుప్పకూలింది. ఓవరాల్‌గా సౌతాఫ్రికాకు ఇది పదవ అత్యల్ప స్కోర్. 1993లో ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌లో సౌతాఫ్రికా 69 పరుగులకు కుప్పకూలింది. అదే వన్డే క్రికెట్‌లో ఆ జట్టుకు అత్యల్ప స్కోర్‌గా ఉంది.

## కెప్టెన్సీ తొలగింపు
## తొలిసారి స్పందించిన రోహిత్ సతీమణి



**● ముంబయి ఇండియన్స్‌కు కొత్త కెప్టెన్ ● రోహిత్ స్థానంలో పాండ్యా ● తొలిసారి స్పందించిన రితిక ● పాండ్యాకు ముంబయి కెప్టెన్సీ బాధ్యతలపై క్రికెట్ వర్గాల్లో చర్చ**

ముంబయి : ముంబయి ఇండియన్స్ జట్టును ఐపీఎల్‌లో ఐదు సార్లు చాంపియన్‌గా నిలిపిన రోహిత్ శర్మను కెప్టెన్సీ నుంచి తప్పిస్తూ తీసుకున్న నిర్ణయం చర్చకు తెర లేపింది. దీనిపై రోహిత్ శర్మ ఫ్యాన్స్ తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియా వేదికగా పెద్ద ఎత్తున పోస్టులు పెడుతున్నారు. ఇకపై ముంబయి జట్టు గతంలో వలె ఉండబోదని కామెంట్లు చేస్తున్నారు. కొందరైతే 'మేము రోహిత్ శర్మ కోసం ముంబయి ఇండియన్స్ జట్టును అభిమానిస్తున్నాం. రోహిత్‌నే కెప్టెన్‌గా తీసేసిన తరువాత మేము ఇక ఆ జట్టు అభిమానులుగా కొనసాగబోం' అంటూ సోషల్ మీడియా వేదికగా ముంబయి ఫ్రాంచైజీ అధికారిక పేజీని అన్‌ఫాలో అవుతున్నారు. రోహిత్ కెప్టెన్‌గా ఉన్నప్పుడు ముంబయి ఇండియన్స్ జట్టుకు ట్విటర్‌లో 8.6 మిలియన్ల మంది ఫాలోయర్లు ఉన్నారు. కానీ ఇప్పుడు ఆ సంఖ్య 8.2 మిలియన్లకు ఆదివారం (17 ఉదయం 7 గంటల వరకు) పడిపోయింది. ఇక ఇన్‌స్టాలోనూ ఆ జట్టు ఫాలోయర్ల సంఖ్య గణనీయంగా తగ్గిపోతోంది. రోహిత్‌ను కెప్టెన్సీ నుంచి తొలగించడానికి ముందు ఇన్‌స్టాగ్రామ్‌లో ఆ ఫ్రాంచైజీకి 13.1 మిలియన్ల మంది ఫాలోయర్లు ఉండేవారు. కానీ ఇప్పుడు ఆ సంఖ్య 12.5 మిలియన్లకు (17 ఉదయం 7 గంటల వరకు) చేరింది. 6 లక్షల మంది ఫాలోయర్లు తగ్గిపోయారు. మరికొన్ని చోట్ల రోహిత్ శర్మ ఫ్యాన్స్ బాహాటంగానే నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఫ్రాంచైజీ నిర్ణయంపై తమ అసంతృప్తి, ఆగ్రహం ప్రదర్శిస్తున్నారు. కొందరు ముంబయి ఇండియన్స్ జెర్సీలు, టోపీలను తగలబెడుతున్నారు. మరికొందరేమో సోషల్ మీడియా వేదికగా తమ అసంతృప్తి వెళ్లగక్కుతున్నారు. దీనితో ట్విట్టర్‌లో 'షేమ్ ఆన్ ఎంఐ' అనే హ్యాష్ ట్యాగ్ ట్రెండింగ్‌లోకి వచ్చింది. ఇక ముంబయి ఇండియన్స్ ఫ్రాంచైజీ తీసుకున్న నిర్ణయంపై రోహిత్ శర్మ సతీమణి రితికా సజ్‌దేహ్ తొలిసారి స్పందించారు. ఆమె ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా తన అభిప్రాయం వెల్లడించారు. '2013 నుంచి పది సంవత్సరాల పాటు ఎన్నో సవాళ్లకు స్ఫూర్తిగా నిలిచావు. రోహిత్ మీ మీద గౌరవం ఉంది' అని ఆమె వ్యాఖ్యానించింది. ఆమె ఇంకా చెన్నై సూపర్ కింగ్స్ అధికారిక ఖాతా నుంచి పోస్టు చేసింది. ధోనీ–రోహిత్ శర్మ ఫోటో పంచుకుంది. ఆ పోస్టుకు కామెంట్ సెక్షన్‌లో రితికా ఎల్లో కలర్ హార్ట్ ఎమోజీని జోడించారు. దీనికి నెటిజన్ల నుంచి విశేష స్పందన వస్తోంది.

సూర్య
హైదరాబాద్
సోమవారం
18 డిసెంబర్ 2023


## రాజస్థాన్‌లో దొరికిన కాలిపోయిన ఫోన్ భాగాలు :పార్లమెంట్ భద్రత ఉల్లంఘన కేసు

న్యూఢిల్లీ : పార్లమెంటు భద్రత ఉల్లంఘన ఘటనకు సంబంధించి ఇప్పటి వరకు ఆరుగురు నిందితులు అరెస్టయ్యారు. నిందితులకు విజిటర్ పాస్‌లు ఇచ్చిన బీజేపీ ఎంపీ ప్రతాప్‌సింహను విచారించాలని ఈ కేసును దర్యాప్తు చేస్తున్న ఢిల్లీ పోలీస్ స్పెషల్ సెల్ భావిస్తోంది. ఈ కేసులో ఆరవ నిందితుడైన మహేశ్ కుమావత్‌ను ఢిల్లీ పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. ఈ మొత్తం ఘటనలో కుమావత్ పాత్ర ఉన్నట్లు నిర్ధారించుకున్న పోలీసులు అతనిని అరెస్ట్ చేసి కటకటాల వెనుకకు పంపారు. ఇంటరాగేషన్ కోసం కోర్టు అతనిని ఏడు రోజుల కస్టడీకి అనుమతి ఇచ్చింది. పార్లమెంటు భద్రత ఉల్లంఘన నిందితులకు సంబంధించిన కాలిపోయిన మొబైల్ ఫోన్లు, దుస్తులు, బూట్లను శనివారం పోలీసులు రాజస్థాన్‌లో గుర్తించారు. ఈ కేసులో ప్రధాన సూత్రధారి లలిత్ ఝా నిందితులు అందరి ఫోన్లు తీసుకుని తొలుత వాటిని పగలగొట్టాడు. ఆ తరువాత కాల్చివేశాడు. మీడియా దృష్టిని ఆకర్షించేందుకు నిందితులు తమను తాము గాయపరచుకోకుండా జాగ్రత్త పడుతూ తమ శరీరాలపై అగ్ని నిరోధక జెల్ పూసుకుని నిప్పంటించుకోవడం, లేదంటే కరపత్రాలు విసరడం వంటివి చేయాలనుకున్నారు. అయితే, ఆ తరువాత వారు ఆ ఆలోచన విరమించుకుని పొగ డబ్బాలతో లోక్‌సభ చాంబర్‌లోకి దూకాలని నిర్ణయానికి వచ్చి అదే అమలు చేసినట్లు విచారణాధికారులు తెలిపారు.



# ఇంటింటికి రాముడు వస్తాడు

**● అలాంటి వారు ఇతరుల దృష్టిని ఆకర్షించలేరు ● పార్లమెంట్‌లో భద్రత ఉల్లంఘనపై ఆందోళన ● పార్లమెంట్‌లో భద్రత ఉల్లంఘన సహించరానిది ● ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని ఆదేశం ● లోతైన దర్యాప్తు జరిపి సూత్రధారులను కఠినంగా శిక్షిస్తాం ● ప్రధాని మోడీ ప్రకటన ● దీనిపై రాజకీయం చేయవద్దని ప్రతిపక్షాలకు హితవు**



న్యూఢిల్లీ : పార్లమెంట్‌లో భద్రత ఉల్లంఘనపై ప్రధాని నరేంద్ర మోడీ మరొక సారి ఆందోళన వ్యక్తం చేశారు. పార్లమెంట్‌లో ఈ నెల 13న జరిగిన ఘటన ఆందోళన కలిగిస్తోందని, ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని, మూలాలను బయటకు తీయాలని ప్రధాని మోడీ సూచించారు. ఇది చాలా తీవ్రమైన విషయమని ప్రధాని మోడీ పేర్కొంటూ, దాడిపై లోతైన దర్యాప్తు జరిపి సూత్రధారులను కఠినంగా శిక్షిస్తామని చెప్పారు. ఘటనపై రాజకీయం చేయవద్దని ప్రతిపక్షాలకు ఆయన హితవు పలికారు. ఇదే కాకుండా జమ్మూ కాశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు, 5 రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు, బీజేపీ గెలిచిన మూడు రాష్ట్రాల్లో కొత్త వారిని ముఖ్యమంత్రిగా ఎన్నుకోవడం, రామ మందిరం, ఇండియా కూటమి, సంక్షేమ పథకాల అమలు, ప్రపంచ పరిస్థితులతో సహా అనేక అంశాలపై ప్రధాని మోడీ మాట్లాడారు. హిందీ పత్రిక 'దైనిక్ జాగరణ్'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రధాని పలు విషయాలు పంచుకున్నారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ మరొక సారి చరిత్రాత్మక విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అదే సమయంలో రామ మందిర ప్రారంభోత్సవాన్ని ప్రత్యేక రోజుగా మోడీ అభివర్ణించారు.

ప్రధాని మోడీ ఇంటర్వ్యూలో కీలక అంశాలు

పార్లమెంట్ కుట్ర ఘటనపై ఆందోళన వ్యక్తం చేసిన ప్రధాని మోడీ పార్లమెంట్‌లో జరిగిన ఘటనకు సంబంధించిన ఉద్దేశం ఏమిటో తెలుసుకోవాలని అన్నారు. ఘటనపై లోతుగా విచారణ జరిపించాలని సూచించారు.

జమ్మూ కాశ్మీర్‌లో తొలగించిన ఆర్టికల్ 370కి సంబంధించి మాట్లాడిన ప్రధాని మోడీ రద్దు చేసే శక్తి మరెవరికీ లేదని అన్నారు. ఇంకా ఆర్టికల్ 370ని తిరిగి తీసుకురాగల శక్తి మరెవరికీ లేదని మోడీ స్పష్టం చేశారు. జమ్మూ కాశ్మీర్‌లో ఆర్టికల్ 370ని రద్దు చేస్తూ కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని కొనసాగించాలని కొన్ని రోజుల క్రితం సుప్రీం కోర్టు ఆదేశించిన విషయం విదితమే.

మూడు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు (మధ్య ప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్) దేశ వాతావరణాన్ని మరొక సారి చాటి చెప్పాయని ప్రధాని మోడీ అన్నారు. స్థిరమైన, శాశ్వతమైన, సేవా ఆధారిత ప్రభుత్వం కోసం ప్రజలు తీర్పు ఇచ్చారన్నారు.

మోడీ హామీపై ప్రధాని మాట్లాడుతూ, సాధారణ పౌరుడి మనసులో హామీని చెప్పిన వెంటనే నాలుగు ప్రమాణాలు తెరపైకి వస్తాయని అన్నారు. విధానం, ఉద్దేశాలు, నియమాలు, పనికి సంబధించిన ట్రాక్ రికార్డ్.. ప్రజా న్యాయమూర్తులు ఈ నాలుగు ప్రమాణాలు చూస్తారు. తమ విధానాలకు ప్రజల మద్దతు ఉందని మోడీ అభిప్రాయపడ్డారు.

2014కి ముందు రాజకీయ అస్థిరత కారణంగా దేశం నష్టపోయిందని ప్రధాని అన్నారు. 2024 ఎన్నికల్లో మళ్లీ బీజేపీ విజయంపై కూడా ఆయన మాట్లాడారు. తప్పక బీజేపీ మరొక సారి విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

కొత్త నాయకులను ముఖ్యమంత్రులుగా చేయడంపై ప్రధాని మోడీ మాట్లాడుతూ, ఎవరైనా తనను తాను ముద్రించుకుంటే, ఇతరుల దృష్టిని ఆకర్షించరని అన్నారు. కొత్తవారి ప్రతిభ గురించి చర్చ లేదని, కొత్త వ్యక్తులు కూడా దీర్ఘ తపస్సుతో అనుభవాన్ని సంపాధించుకుంటారని అన్నారు. రామ మందిర ప్రారంభోత్సవం గురించి ప్రధాని మోడీ మాట్లాడుతూ, శ్రీరాముని దర్శనం ద్వారా జీవితం సఫలం అవుతుందని అన్నారు. ఈ పవిత్ర కార్యంలో పాలుపంచుకోవలసిందిగా ఆహ్వానం రావడం తన అదృష్టమని తెలిపారు. 'ఈ ఆనందం మోడీది కాదు. ఇది భారతదేశంలోని 140 కోట్ల హృదయాల సంతోషం. ఈ జనవరి 22 సందర్భం హర్ ఘర్ అయోధ్య, హర్ ఘర్ రామ్.. కల సాకారం అవుతుంది' అని అన్నారు.

ప్రపంచ ఆర్థిక పరిస్థితిపై ప్రధాని మోడీ మాట్లాడుతూ, ప్రపంచంలోని అతి పెద్ద, ధనిక ఆర్థిక వ్యవస్థల పరిస్థితి బాగా లేదని చెప్పారు. 'నేడు భారతదేశంలో ఆర్థిక వ్యవస్థకు ఊతమిచ్చే ప్రతి రంగం మెరుగైన పని తీరు కనబరుస్తోంది. కొత్త బడ్జెట్‌తో పాటు కొత్త పథకాలను కూడా ప్రభుత్వం రూపొందించనుంది' అని చెప్పారు.

## కువైట్ కొత్త ఎమిర్‌గా క్రౌన్ ప్రిన్స్ షేక్ మిషాల్

**● ప్రకటించిన కువైట్ కేబినెట్ ● 16వ అమిర్ షేక్ నవాజ్ మరణించడంతో నిర్ణయం ● ఈ మేరకు ప్రకటన చేసిన కువైట్ ఉప ప్రధాని ఇస్సా అల్ కందారీ**



కువైట్ సిటీ : కువైట్ కొత్త ఎమిర్‌గా క్రౌన్ ప్రిన్స్ షేక్ మిషాల్ అల్- అహ్మద్ అల్- జాబర్ అల్- సబాహ్ పేరును ఆ దేశ కేబినెట్ ప్రకటించింది. కువైట్ 16వ ఎమిర్, 82 ఏళ్ల షేక్ నవాఫ్ అల్- అహ్మద్ అల్- జాబెర్ అల్- సబాహ్ శనివారం కన్నుమూశారు. దీనితో ఆయన స్థానంలో షేక్ మిషాల్ సింహాసనం అధిష్ఠించారు. ఈ మేరకు కువైట్ ఉప ప్రధాని, క్యాబినెట్ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి ఇస్సా అల్- కందారీ ఒక ప్రకటన విడుదల చేశారు. రాజ్యాంగం, 1964 నాలుగవ చట్టంలోని ఆర్టికల్ 4ను అనుసరించి ఈ ప్రకటన చేస్తున్నామని తెలిపారు. కాగా, షేక్ నవాఫ్ స్మారకార్థం 40 రోజుల సంతాప దినాలను అక్కడి ప్రభుత్వం ప్రకటించింది. ఈ విషయాన్ని కువైట్ అధికారిక టీవీ అల్-కందారి తెలిపింది.

### నాగ్‌పూర్ సోలార్ కంపెనీలో పేలుడు

## 9 మంది దుర్మరణం

**● క్యాస్ట్ బూస్టర్ ప్లాంట్‌లో ఘోరం ● ప్యాకింగ్ చేస్తుండగా పేలుడు ● ఫ్యాక్టరీకి చేరుకున్న ఎమర్జెన్సీ టీమ్, అధికారులు**



నాగ్‌పూర్ : మహారాష్ట్రలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. ఆదివారం ఉదయం సోలార్ కంపెనీలో పేలుడు జరిగి తొమ్మిది మంది కార్మికులు చనిపోయారు. నాగ్‌పూర్‌లోని బజార్‌గావ్ గ్రామంలోని సోలార్ ఇండస్ట్రీస్ ఇండియా లిమిటెడ్ కంపెనీలో ఈ ఘోరం జరిగింది. కంపెనీలోని క్యాస్ట్ బూస్టర్ ప్లాంట్‌లో ప్యాకింగ్ సమయంలో సడెన్‌గా భారీ పేలుడు సంభవించింది. దీనితో అక్కడ విధులు నిర్వహిస్తున్న తొమ్మిది మంది కార్మికులు స్పాట్‌లోనే చనిపోయారు. మరికొంత మంది కార్మికులకు గాయాలయ్యాయని కంపెనీ వర్గాలు తెలిపాయి. పేలుడు జరిగిన సమాచారం అందగానే ఎమర్జెన్సీ రెస్పాన్స్ బృందాలు వెంటనే కంపెనీ వద్దకు చేరుకున్నాయి. ప్రమాద తీవ్రత నేపథ్యంలో ఉన్నతాధికారులు కూడా బజార్‌గావ్‌లోని కంపెనీ వద్దకు చేరుకున్నారు. గాయపడిన కార్మికులను వెంటనే దగ్గర్లోని ఆసుపత్రికి తరలించారు. కాగా, ఈ ప్రమాదం ఎలా జరిగింది, ఎందుకు జరిగిందనే వివరాలు తెలియవలసి ఉందని అధికారులు చెబుతున్నారు.

# ప్రపంచంలోనే అతిపెద్ద ఆఫీస్ బిల్డింగ్‌ను ప్రారంభించిన మోడీ

**● గుజరాత్‌లో సరికొత్త డైమండ్ ప్రపంచం సూరత్ డైమండ్ బోర్స్ ● 700 ఎకరాల్లో ఒక్కొక్కటి 15 అంతస్తుల 9 టవర్ల నిర్మాణం ● అన్నీ ఒకదానితో మరొకటి కనెక్ట్ చేస్తూ కట్టిన భవనం ● 4,200 ఆఫీసుల్లో 67 వేల మంది ఉద్యోగులు ● అమెరికాలోని పెంటగాన్ భవనం రికార్డును చెరిపేసిన బిల్డింగ్**



సూరత్ : ప్రపంచంలోనే అతిపెద్ద కార్పొరేట్ ఆఫీస్ బిల్డింగ్‌ను ప్రధాని నరేంద్ర మోడీ ఆదివారం ప్రారంభించారు. గుజరాత్‌లోని సూరత్‌లో నిర్మించిన సూరత్ డైమండ్ బోర్స్ భవనాన్ని ముఖ్యమంత్రి భూపేంద్ర పాటిల్‌తో కలసి ప్రారంభోత్సవం చేశారు. ఈ భవనం సూరత్‌లో సరికొత్త డైమండ్ ప్రపంచాన్ని సృష్టించనున్నది. ముడి వజ్రాల నుంచి వజ్రాభరణాల వరకు అన్ని రకాల వ్యాపారాలు నిర్వహించేలా ఇందులో ఏర్పాట్లు చేశారు. ముంబయి నుంచి డైమండ్ వ్యాపారం మొత్తం సూరత్‌కు షిఫ్ట్ అయ్యేలా ఈ బిల్డింగ్ నిర్మాణం జరిగింది. ఇప్పటి వరకు ప్రపంచంలోనే అతిపెద్ద ఆఫీస్ స్పేస్‌గా అమెరికాలోని పెంటగాన్ పేరొందింది. తాజాగా ఈ ఘనతను సూరత్ డైమండ్ బోర్స్ దక్కించుకుంది. ఈ బిల్డింగ్‌ను దాదాపు 700 ఎకరాల్లో నిర్మించారు. మొత్తం తొమ్మిది టవర్లు. ఒక్కోటీ పదిహేను అంతస్తులతో ఒకదానిని మరొకటి కనెక్ట్ చేస్తూ కట్టారు. ఇందులో మొత్తం 4,200 ఆఫీసులు, 67 వేల మంది ఉద్యోగులు పని చేసుకోవచ్చు. అంతర్జాతీయ వజ్రాభరణాల వ్యాపారానికి ఇది ప్రపంచంలోనే అతిపెద్ద, అత్యంత ఆధునిక కేంద్రం కాబోతోంది. ఈ భవనంలో 175 దేశాల నుంచి నాలుగు వేల మందికి పైగా వ్యాపారులు తమ కార్యకలాపాలు నిర్వహించనున్నారు. ప్రత్యక్షంగా పరోక్షంగా డైమండ్ బోర్స్ ద్వారా లక్షన్నర మందికి ఉపాధి లభించబోతోంది. ఇందులో మొత్తం 27 ఆభరణాల దుకాణాలు ఏర్పాటు చేశారు. మొత్తం నాలుగు వేలకు పైగా సీసీటీవీ కెమెరాలతో నిరంతరం నిఘా ఉంటుంది. బయోమెట్రిక్ విధానం ద్వారా ఉద్యోగులు, సిబ్బంది రాకపోకలు సాగించవచ్చు.

**బిల్డింగ్ కీలక ఫీచర్లు :**

డైమండ్ రీసెర్చ్ అండ్ మెర్కంటైల్ (డ్రీమ్) సిటీగా వ్యవహరించే ఈ బిల్డింగ్‌ను మొత్తం 66 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించారు. అమెరికాలోని పెంటగాన్ కన్నా సూరత్ డైమండ్ బోర్స్ పెద్దది.

మార్ఫోజెనిసిస్ అనే కంపెనీ ఈ బిల్డింగ్‌ను డిజైన్ చేసింది.

4,200 ఆఫీసులు ఒక్కోటీ 300 చదరపు అడుగుల నుంచి 75 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్నాయి.


ఒక్కోటి 15 అంతస్తుల టవర్లు మొత్తం 9 ఉన్నాయి. అన్నీ ఒకదానితో మరొకటి ఇంటర్ కనెక్ట్. 131 హైస్పీడ్ లిఫ్టులు ఏర్పాటు చేశారు.

ఈ బిల్డింగ్‌లో ముడి వజ్రాల నుంచి పాలిష్డ్ వజ్రాల వరకు, డైమండ్ మానుఫ్యాక్చరింగ్ మెషిన్ల నుంచి సాఫ్ట్‌వేర్ల వరకు, డైమండ్ సర్టిఫికెట్ సంస్థల నుంచి ల్యాబ్‌లో తయారు చేసిన డైమండ్ల వరకు.. ఒకటేమిటి మొత్తం డైమండ్లకు సంబంధించిన సమస్త వ్యాపారం ఇక్కడే ఉంటుంది.

మొత్తం 27 వజ్రాభరణాల రిటైల్ దుకాణాలతో పాటు దేశీయ, విదేశీ కొనుగోలుదారుల కోసం డైమండ్ జ్యుయెలరీ షాప్ కూడా ఏర్పాటు చేయనున్నారు.

సెక్యూరిటీ విషయానికి వస్తే, మొత్తం నాలుగు వేల కెమెరాలతో బిల్డింగ్ మొత్తం నిరంతరం నిఘా ఉంటుంది. ఉద్యోగులు, సిబ్బంది రాకపోకలు మొత్తం బయోమెట్రిక్ విధానంలో జరుగుతాయి.

## కేరళలో కరోనా కొత్త సబ్ వేరియంట్



తిరువనంతపురం : కేరళలో కొత్తగా కొవిడ్-19 జేఎన్.1 సబ్ వేరియంట్ వెలుగు చూసింది. 79 ఏళ్ల వృద్ధురాలిలో ఈ సబ్ వేరియంట్ బయట పడింది. భారత సార్స్-కోవ్-2 జీనోమిక్స్ కన్సార్షియం నిర్వహించిన పరిశీలనలో వృద్ధురాలు కరోనా కొత్త సబ్ వేరియంట్ బారిన పడినట్లు తేలింది. 'నవంబర్ 19న నిర్వహించిన ఆర్టీ-పీసీఆర్ పరీక్షలో ఆమెకు కొవిడ్ సోకినట్లు తేలింది. ఆ నమూనాలో జేఎన్.1 సబ్ వేరియంట్ ఉన్నట్లు ఈ నెల 8న తేలింది. ఈ సబ్ వేరియంట్ తొలిసారిగా ఈ ఏడాది నవంబర్‌లో అమెరికాలో వెలుగు చూసింది' అని సంబంధిత వర్గాలు తెలిపాయి. చైనా సహా పలు దేశాల్లో జేఎన్.1 కేసులు పెరుగుతున్నప్పటికీ టీకాలు, చికిత్సలతో ఈ ఉపరకం నుంచి రక్షణ పొందవచ్చు.

# ఆర్థిక కడగండ్లకు కాయకల్ప చికిత్స

**● శాఖల వారీగా శ్వేత పత్రాలు విడుదల చేయనున్న ప్రభుత్వం ● సంక్షోభ నివారణకు సీఎం భగీరథ కసరత్తు ● రంగంలోకి ఆర్థిక నిపుణులు ● గత సర్కారు డొల్లతనంపై ప్రజలకు వివరించే కసరత్తు ● ఆర్థిక కష్టాలు సృష్టించిన కేసీఆర్‌ను దోషిగా నిలబెట్టే ప్రయత్నం ● ఆరు గ్యారంటీల అమలుకు కృత నిశ్చయం ● సవాళ్లను అధిగమించే దిశగా సీఎం రేవంత్ రెడ్డి యత్నం**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: గత ప్రభుత్వాల కన్నా భిన్నంగా ముఖ్యమంత్రి హోదాలో రేవంత్ రెడ్డి పయనిస్తున్నారు. సమకాలిన రాజకీయాలలో ఫైర్ బ్రాండ్ గా ఆయనకు పేరుంది. కాంగ్రెస్ పార్టీని రాష్ట్రంలో అధికారంలోకి తెస్తానని చెప్పిన రేవంత్ రెడ్డి అన్నట్టే హైకమాండ్ మాట నిలపెట్టుకొని అగ్ర నేతల విశ్వాసాన్ని చూరగొన్నారు. అధికారంలోకి వచ్చి పది రోజులలో

సీఎం రేవంత్ పాలనలో కీలక నిర్ణయాల దిశగా అడుగులు వేస్తున్నారు. అదే సమయంలో ఆర్థికపరమైన అడ్డంకులను అధిగమించేందుకు కూడా ప్రయత్నాలు ప్రారంభించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన గ్యారెంటీ పథకాల అమలు ఇప్పుడు రేవంత్ రెడ్డి సమర్ధతకు పరీక్షగా మారుతున్నాయి. వంద రోజుల్లో హామీలు అమలు చేయాల్సి ఉంది. త్వరలో లోక్ సభ ఎన్నికలు జరగనున్నాయి. పార్టీ హైకమాండ్ రేవంత్ రెడ్డి మెజార్టీ సీట్లు గెలిపిస్తారనే నమ్మకంతో ఉంది. ఆర్థిక కష్టాలు రేవంత్ ను వెంటాడుతున్నాయి. ఈ సమయంలోనే రేవంత్ రెడ్డి ఆదివారం జరిపిన తాజా సమావేశం కీలకంగా మారుతోంది.తెలంగాణలో ప్రభుత్వం కొలువు తీరి పది రోజులైంది. పార్టీ ఇచ్చిన హామీల అమలుకు మరో 90 రోజుల సమయం ఉంది. ఇటు హామీలు అమలు చేయాలంటే ఆర్థికంగా అనేక ఇబ్బందులు ఉన్నాయి. కానీ, ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలనే సంకల్పం ముఖ్యమంత్రి లో బలంగా కనిపిస్తున్నది.దీంతో ఆర్థిక నిర్వహణ పైన రేవంత్ ఫోకస్ చేసారు. నిపుణులతో సమావేశాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా సీఎం రేవంత్ రెడ్డితో ఆర్బీఐ మాజీ గవర్నర్ రఘురామరాజన్ తో సమావేశమయ్యారు. కేంద్ర ప్రభుత్వ ఆర్థిక మాజీ ముఖ్య సలహాదారుగా కూడా పనిచేసిన రఘురామరాజన్ ,సీఎం రేవంత్ రెడ్డితో తన అనుభవాలను పంచుకున్నారు. రాష్ట్ర ప్రస్తుత ఆర్థిక పరిస్థితి, రాష్ట్ర ఆర్థిక అభివృద్ధికి అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. ఆర్థికపరిస్థితిని మెరుగుపరిచేందుకు పలు సూచనలు చేశారు.ఈ సమావేశానికి ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, శాసనసభ వ్యవహారాలు, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు తో సహా కీలక అధికారులు సీఎస్ శాంతి కుమారి, స్పెషల్ ఫైనాన్స్ సెక్రటరీ రామకృష్ణా రావు, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శేషాద్రి పాల్గొన్నారు. దీనికి సంబంధించి తమ తమ అభిప్రాయాలను తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారంతా ఆర్థిక పరిస్థితిని స్వయంగా రఘురామ రాజన్ కు వివరించారు. రాష్ట్రంలో నెలకొన్న ఆర్థిక పరిస్థితులు,తమ ముందున్న సవాళ్లను వివరించినట్లు తెలుస్తోంది. ఆర్థిక రంగంలో నిష్ణాతులు అయిన రఘురామరాజన్ నుంచి ప్రజల పై భారం పడకుండా ఏ విధంగా ముందుకెళ్లాలనే దాని పైన చర్చించినట్లు విశ్వసనీయ సమాచారం. ముందుగా ఆదాయ పెంపు మార్గాల పైన సూచనలు చేసినట్లు సమాచారం. కాగా, ప్రభుత్వాలు దివాలా తీసే స్థాయిలో ఉచితాలు ఇవ్వొద్దని, ఉంటే నిరుపేదలకు ఉపయోగపడే ఉచితాలు సమర్ధనీయమేనని రెండు రోజుల క్రితం రాఘురామ్ రాజ్న్ అన్నారు.కానీ, ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం హామీలు అమలు చేయాల్సిన పరిస్థితుల్లో ఈ భేటీ జరిగింది. ప్రభుత్వానికి సలహాదారుని పాత్రలో రఘురామ రాజన్ ఎప్పుడు అవసరమైనా, అందుబాటులో ఉంటానని చెప్పినట్లు తెలుస్తోంది. ఆర్బీఐ గవర్నర్ గా వ్యవహరించిన రఘురామ రాజన్ బీజేపీ ప్రభుత్వం తీసుకున్న పలు నిర్ణయాలపైన తన అభిప్రాయాలను స్పష్టం చేస్తూ వచ్చారు. ఇక ఇప్పుడు కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో రెండు అమలు ప్రారంభమయ్యాయి. దీంతో రఘురామ రాజన్ సలహాలు రేవంత్ ప్రభుత్వానికి కీలకం కానున్నాయి. రాష్ట్ర మరోవైపు రాష్ట్ర ప్రభుత్వానికి కరెంటు కష్టాలు కూడా ఎదురు కానున్నాయి. గత ప్రభుత్వం తప్పుడు సమాచారంతో తెలంగాణ రాష్ట్ర ప్రజలను తప్పుడు పట్టించిందని కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోపించింది. ఎన్నికల్లో జరిగిన ప్రచారం అంతా తప్పుడుదేనని కాంగ్రెస్ నేతలు తేల్చారు. ఒక్క విద్యుత్ శాఖ నే కాకుండా ఇతర శాఖలపై కూడా జరిగిన దుబారా పై ముఖ్యమంత్రి సమాచారాన్ని తెప్పించుకునే పనిలో బిజీగా ఉన్నారు. ఆయా శాఖల పనితీరు మరియు ఆర్థిక పరిస్థితిపై డిపార్ట్మెంట్ ల వారీగా శ్వేత పత్రం విడుదల చేయాలని నిర్ణయించారు. మరికొద్ది రోజుల్లో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి రాజకీయ ప్రకంపనలు సృష్టించే అవకాశాలు ఉన్నాయి. ఒకవైపు ఆర్థిక కష్టాలను అధిగమించాలని గట్టి నిర్ణయం తీసుకున్నారు. మరో అప్పులకు సంబంధించి వాస్తవాలను రాష్ట్ర ప్రజలకు వివరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలకమైన నిర్ణయాన్ని తీసుకున్నారు. తెలంగాణ రాష్ట్రం ఆర్థికంగా దివాలా తీసేందుకు కారణమైన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దోషిగా నిలబెట్టే ప్రయత్నాలు కూడా సాగుతున్నాయి.

## సీఎంను కలిసిన జోగులాంబ అర్చకులు

**అమ్మవారి ఆశీర్వచనాలు అందజేత : సమస్యలు పరిష్కరించాలని విన్నపం**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో కలిసి జోగులాంబ అమ్మవారి ఆశీర్వచనాలు అందించిన ఆలంపూర్ జోగులాంబ సమేత బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయ ప్రధాన అర్చకులు, అర్చక బృందం కలుసుకొని అమ్మవారి ఆశీర్వచనాలు అందించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అమ్మవారి జ్ఞాపికను అందజేశారు. అనంతరం ఆలయ అభివృద్ధికి చొరవ చూపాలని కోరుతూ సీఎం రేవంత్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు.

## సేవాభావం శ్రేయస్సుకు మూలం




తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ : రాష్ట్ర రాజధానికి కూత వేటు దూరంలో ఉన్న ఆర్కే వురం పరిధిలోని ఎన్టీఆర్ నగర్ ఫిఫ్టీ యాడ్స్ పరిధిలో కాంగ్రెస్ నేతలు నిధులతో దీర్ఘకాలం గా పెండింగ్ లో ఉన్న సమస్యను పరిష్కరించారు. గత మూడు సంవత్సరాలుగా నిరుపయోగంగా ఉన్న వాటర్ ట్యాంక్ సమస్యను స్థానిక ప్రజా ప్రతినిధులకు ఎన్ని సార్లు విన్నవించినా సమస్యను పట్టించుకున్న పాపాన పోలేదు. ఈ ప్రాంతానికి మంత్రిగా సబిత ప్రాతినిధ్యం వహించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది . తాజాగా జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా బస్తీ పర్యటనకు వచ్చిన రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డికి సమస్యను స్థానికులు వివరించడం జరిగింది. వ ఎన్నికలు అయిపోయిన తరువాత సమస్యకు శాశ్వత పరిష్కారం చేస్తానని అనాడు మాట ఇచ్చారు, ఇచ్చిన మాట ప్రకారం ఆదివారం చిలుక ఉపేందర్ రెడ్డి తన స్వంత నిధులతో కొత్త త్రీ ఫేజ్ బోరు మోటార్, వైరింగ్, కుళాయి లు ఏర్పాటు చేసి ఉదారతను చాటుకున్నారు. వాటర్ ట్యాంక్ ను ఉపయోగంలోకి తీసుకురావడంతో స్థానిక ప్రజలకు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉపేందర్ రెడ్డి ఇక్కడ మా ప్రతినిధితో మాట్లాడుతూ డివిజన్ లోని ప్రతి కాలనీ లో ఇదే విధంగా తమ దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ తరవున పోటీచేసిన అభ్యర్థి కిచ్చేన్నగారి లక్ష్మా రెడ్డి, టి పి సి సి ప్రతినిధి దేప భాస్కర్ రెడ్డిల సహకారంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి పత్రి ఒక్క సమస్యను పరిష్కరిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రేణుక, మమత, సంతోష, జయశ్రీ, రమాదేవి, లక్ష్మి, లావణ్య, కవిత, మాధవి, స్వరూప, రాజు నాయక్, విజయ్, భాస్కర్ నాయక్, శ్రావణ్, హరి నాయక్, ప్రేమ్ నాయక్, అనిల్, కుమార్, రాజు, స్వామి, వంగాల శ్రీకాంత్ రెడ్డి, జహంగీర్, వసుదేవుల నగేష్, భార్గవ్ బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## పీవీ పై హరీశ్‌కు అంత ప్రేమ ఆశ్చర్యం : ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



తెలంగాణ బ్యూరో(ప్రతినిధి: పీవీ నర్సింహారావు కాంగ్రెస్ వాదీ అని.. నిన్న (శనివారం) మాజీ మంత్రి హరీష్ రావు అసెంబ్లీలో ప్రేమ వలకపోసి మాట్లాడడం ఆశ్చర్యంగా వుందని కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ.. పీవీ సీఎంగా, పీఎంగా పనిచేశారని, ఆయన ఏ పదవీ చేపట్టిన ఆ పదవీకి వన్నెతెచ్చారని కొనియాడారు. పీవీ అంతిమ యాత్ర హైదరాబాద్‌లో చేపట్టాలని కుటుంబసభ్యులే కోరారని, అన్ని లాంఛనాలతో గౌరవ వందనలతో చేశారన్నారు. ఇప్పుడు బీఆర్ఎస్ నేతలు విమర్శలు చేయడం బాధాకరమన్నారు. ఉద్యమ పార్టీ అనిచెప్పుకునే బీఆర్ఎస్ నేతలు.. ఏపీ అక్రమంగా నీటిని తరలించుకుపోతున్న మౌనంగా వున్నారని జీవన్ రెడ్డి విమర్శించారు. భద్రాచలంకు చెందిన 7 మండలాలు కోల్పోయామని, స్వార్థ పూరిత రాజకీయాల కోసం ఇప్పుడు బీఆర్ఎస్ నేతలు ఈ విధంగా మాట్లాడుతున్నారని అన్నారు. సీలేరు పవర్ ప్రాజెక్టు కోల్పోవడానికి కేసీఆరే నైతిక బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఎన్టీపీసీ ద్వారా 4వేల మెగా వాట్ల విద్యుత్ పొందే హక్కు ఉందన్నారు. కానీ 2600 మెట్ల వాట్ల విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేయడంలో కేంద్రంపై ఒత్తిడి తేలేకపోయారని ఆరోపించారు. ఐటీఐఆర్ తేవడంలో విఫలమయ్యారని, విభజన చట్టం హక్కులను సాధించడంలో ఫెయిలయ్యారన్నారు. విమర్శలు చేయడం బంద్ చేయాలన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును టూరిస్ట్ స్పాట్‌గా చేసిందే బీఆర్ఎస్ అని, కాళేశ్వరం అవినీతి బయటపెడతామన్నారు. సీఎం రేవంత్ తీసుకునే నిర్ణయం శుభపరిణామమని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పేర్కొన్నారన్నారు.



# అలుపెరగని అమరావతి

## 4 ఏళ్లు పూర్తి చేసుకున్న ఉద్యమం

## అగ్రభాగాన నిలచిన మహిళాలోకం

2019 ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం వైఎస్ జగన్ మూడు రాజధానులు ప్రకటించారు. అమరావతిలో శాసన రాజధాని, కర్నూలులో న్యాయ రాజధాని, విశాఖలో పరిపాలన రాజధానిని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. మూడు రాజధానులను నిరసిస్తూ అమరావతి రైతులు ఆందోళనలకు దిగారు. అమరావతినే రాజధానిగా కొనసాగించాలని కోరుతూ గల్లీ నుంచి ఢిల్లీ వరకు పోరాటం సాగిస్తున్నారు. అంతేకాదు అమరావతి రైతులు న్యాయస్థానాలను సైతం ఆశ్రయించింది. ప్రస్తుతం సుప్రీంకోర్టులో ఈ వివాదం నడుస్తుంది. పోలీసులు ఎంత రాజ్యహింసకు పాల్పడినా వారు తగ్గలేదు. కేసుల విస్ఫోటం వారిపై పడింది. అయినా పోరాడుతున్నారు. మనో వ్యథతో ఎంతో మంది చనిపోయారు. అయినా ప్రపంచంలో సులువుగా ఏ అద్భుతమూ జరగలేదు అద్భుతమైన పోరాటాల తర్వాతే అద్భుతాలు జరిగాయి. అమరావతి కూడా అలాంటిదేనని.. రైతుల పోరాటం నిరూపిస్తోంది. అమరావతి ప్రాంత రైతులు నేటికి ఆందోళనలు చేస్తూనే ఉన్నారు. ఈ ఉద్యమానికి నాలుగేళ్లు పూర్తి అయిన సందర్భంగా ప్రత్యేక కథనం



ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి పరిరక్షణ ఉద్యమానికి నాలుగేళ్లు పూర్తి అయ్యాయి. ప్రభుత్వ దమన నీతిపై భగ్గుమన్న రాజధాని ప్రాంత రైతులు ఆ మరుసటి రోజే ఉద్యమబావుటా ఎగురవేశారు. నాటి నుంచి నేటి వరకు అమరావతి అంతమే లక్ష్యంగా ప్రభుత్వం రాజధానిపై విషం కక్కుతోంది. సర్కార్ అణచివేతలు, నిర్బంధాలు, కిరాతకాలను అన్నదాతలు పోరాట స్ఫూర్తితో సీఎం జగన్ మూడు రాజధానులపై ప్రకటన నిరసిస్తూ అమరావతి రైతులు, మహిళలు ఉద్యమ బాట పట్టారు. రాజధాని 29 గ్రామాల్లో దీక్షా శిబిరాలు ఏర్పాటు చేసి నాలుగేళ్లుగా రైతులు నిరసనలు కొనసాగిస్తున్నారు.

### హింసకు తావివ్వని ఉద్యమం

2020 జనవరి 20న చలో అసెంబ్లీకి పిలువనిచ్చిన రైతులు. శాసనసభ సమీపానికి చేరుకోవడంతో పోలీ సులు వారిపై లాఠీలు ఝుళిపించారు. ఇలా ఉద్యమాన్ని అణగదొక్కేందుకు, రైతుల గొంతు నొక్కేందుకు జగన్ ప్రభుత్వం చేయని దాష్టీకం లేదు. నాలుగేళ్లపాటు ప్రభుత్వ దమనకాండను తట్టుకుని, సంయమ నం కోల్పోకుండా, హింసకు తావివ్వకుండా రైతులు ఉద్యమాన్ని కొనసాగించారు

### అభివృద్ధి వికేంద్రీకరణ అంటూ...

మూడు రాజధానుల పేరిట వైసీపీ సర్కార్ తెరలేపిన నాటకానికి నాలుగేళ్లు పూర్తయ్యాయి. అధిగమిం చారు. అక్రమ కేసులు, అరెస్టులను తట్టుకుని ఒక్కరోజూ విరామం లేకుంటా ఉద్యమ ప్రస్థానాన్ని కొనసాగిస్తున్నారు. 2019 డిసెంబరు 17న శాసనసభ సాక్షిగా అభివృా ద్ధి వికేంద్రీకరణ పేరుతో జగన్ మూడు రాజధానుల ప్రతిపాదన చేయటంతో పాటు, దక్షిణాఫ్రికాకు మూడు రాజధానులు ఉన్నప్పుడు రాష్ట్రానికి ఉంటే తప్పేంటన్న వితండవాదాన్ని తెరపైకి తెచ్చారు. ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో రాజధాని అమరావతికి మద్దతిచ్చి, ఇక్కడే ఇల్లు కూడా కట్టుకుంటున్నా రాజధానిని ఎక్కడికీ మార్చబోమని ఎన్నికల ముందు ప్రజలను నమ్మించారు. అధికారం చేపట్టిన అనతికాలంలోనే మాట తప్పి, మడమతిప్పి తన నిజస్వరూపాన్ని బయటపెట్టారు.

### ప్రధాన పాత్ర పోషిస్తున్న మహిళలు

అమరావతి పరిరక్షణ వేదిక పేరుతో సాగుతున్న ఈ ఉద్యమంలో మహిళలు ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. రోజూ ఆందోళన కార్యక్రమాలకు పెద్ద సంఖ్యలో హాజరవుతున్నారు. ఆందోళనకారుల్లో మహిళలే ఎక్కువగా కనిపిస్తున్నారు. గుంటూరు, విజయవాడ, తెనాలి వంటి ప్రాంతాల్లో కూడా మహిళలు అమరావతిని రాజధానిగా కొనసాగించాలంటూ ప్రత్యేకంగా ర్యాలీలు నిర్వహించారు. గతంలో ఎన్నడూ నిరసన కార్యక్రమాల్లో పాల్గొన్న అనుభవం లేని మహిళలు కూడా పెద్ద సంఖ్యలో తరలి వస్తున్నారు. ఉద్యమంలో పలు సందర్భాల్లో పోలీసులకు, ఆందోళనకారులకు మధ్య వివాదాలు ఏర్పడ్డాయి. పోలీసుల ఆంక్షలను దాటుకుని ఆందోళనకారులు ముందుకెళ్లే ప్రయత్నాలు చేయడంతో పలు చోట్ల అరెస్టులు జరిగాయి. ఇలా అరెస్టైనవారిలోనూ మహిళలే ఎక్కువగా ఉన్నారు.



### వేలకోట్ల రూపాయల పనుల నిలిపివేత

వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టగానే గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ప్రారంభించిన వేలకోట్ల రూపాయల విలువైన పనులను నిలిపేసింది. 70నుంచి 90శాతం నిర్మితమైన భవనాలు సైతం పూర్తి చేయకుండా గుత్తేదార్లను పంపించివేశారు. రైతులకిచ్చిన ప్లాట్లనూ అభివృా ఎద్ధి చేయలేదు. అమరావతి బృాహత్ ప్రణాళికను విచ్ఛిన్నం చేసేందుకు జగన్ ప్రభుత్వం చేయని ప్రయత్నం లేదు. అమరావతి నగరపాలక సంస్థ పేరుతో ఓసారి, అమరావతి పురపాలక సంఘం పేరుతో మరోసారి రాజధాని గ్రామాల్ని విడదీయాలని చూసింది.

### పరిరక్షణ ఉద్యమానికి అంకురార్పణ

ముఖ్యమంత్రి నమ్మకద్రోహాన్ని నిరసిస్తూ రాజధాని రైతులు పిడికిలి బిగించారు. అమరావతి పరిరక్షణ ఉద్యమానికి అంకురార్పణ చేశారు. వివిధ ప్రజాసంఘాలు, మేధావులు, వివిధ రంగాల్లోని నిపుణులు, దేశవిదేశాల్లోని ప్రవాసాంధ్రులు వారికి మద్దతుగా నిలిచారు. మూడు రాజధానుల నిర్ణయంతో మనస్థాపం చెంది 247 మంది రైతులు, రైతు కూలీలు అశువులు బాశారు. పోలీసుల లాఠీదెబ్బల్ని, హింసాకాండను తట్టుకుని, మహిళలు ముందువరుసలో ఉండి అమరావతి ఉద్యమాన్ని నడిపించారు. ఇలా ఉద్యమజెండా దించకుండా రాజధాని గ్రామాల ప్రజలు, రైతులు చేస్తున్న అమరావతి పరిరక్షణ పోరాటం నాలుగేళ్లకు చేరింది. ఈ క్రమంలో సుమారు 3 వేల మంది రైతులు, మహిళలు, రైతు కూలీలు, ఉద్యమకారులపై 720కి పైగా కేసులు నమోదయ్యాయి. అయినా వారు వెరవకుండా ప్రభుత్వ అణచివేతకు, పోలీసుల దమనకాండకు ఎదురొడ్డి నిలిచారు.



### పోలీసుల ఉక్కు పిడికిలి



ఉద్యమాన్ని ఉద్ధృతం చేసే క్రమంలో 2020 జనవరి 7న చినకాకాని వద్ద జాతీయ రహదారిని అన్నదాతలు దిగ్బంధిం చారు. దీంతో ఉద్యమాన్ని అణచివేసేందుకు వైసీపీ సర్కార్ దుర్మార్గమైన చర్యలకు ఒడిగట్టింది. 144 సెక్షన్, సెక్షన్ 30 వంటివి ప్రయోగించింది. రాజధాని వీధుల్లో పోలీసు కవాతులతో ఉద్రిక్త వాతావరణం సృష్టించింది. పోలీసులు అర్ధరాత్రి, అపరాత్రి అన్న తేడా లేకుండా రాజధాని ప్రాంతంలోని రైతుల ఇళ్లలోకి వెళ్లి తనిఖీలు చేయడం, బెదిరించడం వంటి చర్యలకు పాల్పడ్డారు. మహిళలపై లాఠీలతో విరుచుకుపడుతూ: 2020 జనవరి 10న విజయవాడ కనకదుర్గమ్మకు పొంగళ్లు సమర్పించి, గోడు వెళ్లబోసుకునేందుకు వెళుతున్న రాజధాని మహిళలపై పోలీసులు లాఠీచార్జి చేశారు. మందడంలో దీక్ష చేస్తున్న మహిళలపై లాఠీలతో విరుచుకుపడ్డారు. ఈ విషయంలో హైకోర్టు జోక్యం చేసుకుని తీవ్రంగా మందలించడంతో పోలీసుల ఉక్కు పిడికిలిని ప్రభుత్వం కొంత సడలించింది.

### ఆర్-5 పేరుతో మరో నాటకం

గ్రామసభల ద్వారా వాటికి రైతులు చెక్ పెట్టారు. ప్రభుత్వం ఆర్-5 పేరుతో మరో నాటకానికి తెరలేపింది. రాజధాని వెలుపల ప్రాంతాలకు చెందిన 50 వేల మంది పేదలకు రాజధానిలో సెంటు చొప్పున ఇళ్ల స్థలాలు కేటాయించింది. దీనిపై రైతులు కోర్టుకు వెళ్లారు. ఇళ్ల నిర్మాణం చేపట్టకుండా నిలుపుదల చేయించారు. రాజధానిలో భూముల్ని విక్రయించేందుకు పన్నిన కుట్రలను సైతం రైతులు అడ్డుకున్నారు

### న్యాయస్థానం నుంచి దేవస్థానం వరకు

అమరావతి పరిరక్షణకు రాష్ట్రవ్యాప్తంగా ప్రజల మద్దతు కూడగట్టేందుకు రాజధాని రైతులు 2021 నవంబరు 1న న్యాయస్థానం నుంచి దేవస్థానం వరకు పేరుతో తుళ్లూరు నుంచి తిరుమలకు పాదయాత్ర ప్రారంభించారు. వారికి దారిపొడవునా ప్రజల నుంచి విశేష స్పందన లభించడంతో ప్రభుత్వం తన అక్కసు ప్రదర్శించింది. అడుగడుగునా ఆంక్షలు పెట్టింది. రైతులకు ఆశ్రయమిచ్చినవారిపై వేధింపులకు దిగింది. ప్రకాశం జిల్లాలో రైతులపై పోలీసులు వీరంగం చేసి, లారీఛార్జికి దిగడంతో పలువురు గాయపడ్డారు. ప్రజల అండతో ఆ పాదయాత్రను రైతులు విజయవంతంగా పూర్తిచేశారు.

### ఆంక్షల నడుమ అరసవల్లి వరకు పాదయాత్ర

అమరావతి పరిరక్షణ ఉద్యమం వెయ్యో రోజుకు చేరిన వేళ 2022 సెప్టెంబరు 12 నుంచి రాజధాని రైతులు శ్రీకాకుళం జిల్లాలోని అరసవల్లి వరకు పాదయాత్ర ప్రారంభించారు. ఈసారి దారిపొడవునా వైసీపీ నాయకులే వారికి అడ్డుతగిలారు. రాజధాని రైతులు తమ ప్రాంతానికి ఎలా వస్తారో చూస్తామంటూ ఉత్తరాంధ్రకు చెందిన మంత్రులు, వైసీపీ నాయకులు బెదిరింపులకు దిగారు. ప్రతికూల పరిస్థితుల్లో రామచంద్రపురంలోనే ఆ యాత్రను రైతులు నిలిపేశారు. అయినా తమ గళాన్ని మాత్రం రైతులు వినిపిస్తూనే వచ్చారు.

### దొడ్డిదారిన విశాఖకు తరలించే కుట్ర

రాజధాని రైతులు ఉద్యమం కొనసాగిస్తూనే కోర్టుల్లోనూ న్యాయపోరాటం కొనసాగిస్తున్నారు. రాష్ట్రానికి ఏకైక రాజధానిగా అమరావతినే కొనసాగించాలని 2022 మార్చిలో హైకోర్టు స్పష్టమైన తీర్పు వెలువరించింది. ఆ తీర్పుపై రాష్ట్రప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్లింది. అక్కడ కేసు విచారణ లో ఉండగానే సీఎం క్యాంపు కార్యాలయం, వివిధ శాఖల కార్యాలయాలను దొడ్డిదారిన విశాఖకు తరలించేందుకు కుట్రచేసింది. ఈ ప్రయత్నాల్ని అడ్డుకునేందుకు రైతులు మళ్లీ కోర్టుకు వెళ్లారు. ప్రస్తుతం ఆ కేసు విచారణలో ఉంది.

### 1,461వ రోజుకు చేరిన సందర్భంగా

ఈ ఉద్యమం 1,461వ రోజుకు చేరిన సందర్భంగా తుళ్లూరులో ఆదివారం జెండా వందన కార్యక్రమం నిర్వహించారు. రాజధాని రైతులు సర్వమత ప్రార్థనలు చేసి.. ఉద్యమ అమరవీరులకు నివాళులు అర్పించారు. మూడు రాజధానుల నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.



సూర్య
cinema@suryaa.com
హైదరాబాద్
సోమవారం
18 డిసెంబర్ 2023


సూర్య సినిమా

# నా సామిరంగ మ్యాసివ్ టీజర్ విడుదల

కింగ్ నాగార్జున అక్కినేని మాస్, ఫ్యామిలీ ఎంటర్టైనర్ 'నా సామిరంగ'తో 2024 సంక్రాంతి పండుగకి తెలుగు ప్రేక్షకులను అలరించడానికి సిద్ధంగా ఉన్నారు. ఫస్ట్- టైమర్ విజయ్ బిన్నీ డైరెక్షన్ లో తెరకెక్కిన ఈ సినిమాలో యాక్షన్, రొమాన్స్ తో పాటు ఫ్రెండ్షిప్ కూడా కోర్ ఎలిమెంట్. ఈ చిత్రానికి సంబంధించిన ప్రచార కార్యక్రమాలు జోరుగా సాగుతున్నాయి. ప్రధాన నటీనటులను పరిచయం చేసి, మొదటి సింగిల్‌ని విడుదల చేసిన తర్వాత, ఇప్పుడు మేకర్స్ టీజర్‌ను విడుదల చేశారు. ఇటీవల విడుదలైన గ్లింప్స్ నాగార్జున, అల్లరి నరేష్‌ల స్నేహాన్ని ఎలివేట్ చేయగా, టీజర్ సినిమాలోని అన్ని ఇతర లేయర్స్ ని పరిచయం చేసింది. నాగార్జున గురించి ఆషికా రంగనాథ్, అల్లరి నరేష్ మధ్య జరిగిన ఆసక్తికరమైన సంభాషణతో టీజర్ ప్రారంభమవుతుంది. కింగ్ నాగార్జున మామిడి తోట ఫైట్ యాక్షన్ సీక్వెన్స్‌తో పవర్ ఫుల్ ఎంట్రీ ఇచ్చారు. నాగ్, ఆషికా పదేళ్లుగా మాట్లాడుకోరు. కానీ కళ్లతో కమ్యునికేట్ చేసుకుంటారు. యంగ్ ఏజ్ లో వీరిద్దరి ప్రేమ, నాగ్ తన స్నేహితులైన అల్లరి నరేష్, రాజ్ తరుణ్‌లతో స్నేహం చాలా అద్భుతంగా టీజర్ లో ప్రజెంట్ చేశారు. ముఖ్యంగా టీజర్ చివరి సగం మాస్ స్టఫ్, యాక్షన్స్ సీక్వెన్స్ గూస్ బంప్స్ తెచ్చింది. అన్ని కోణాలను అద్భుతంగా ప్రజెంట్ చేసిన టీజర్.. ఇది పర్ఫెక్ట్ సంక్రాంతి ట్రీట్‌ని ప్రామిస్ చేస్తోంది. ప్రతి సీక్వెన్స్ ని విజయ్ బిన్నీ ఎక్స్ ట్రార్డినరీగా తీర్చిదిద్దారు. రొమాన్స్, స్నేహం, యాక్షన్ ఎలిమెంట్స్ ని పర్ఫెక్ట్ గా ప్రజెంట్ చేశారు. నాగార్జున తన అద్భుతమైన స్క్రీన్ ప్రెజెన్స్‌తో అలరించారు. నాగార్జున గోదావరి యాస చాలా బాగుంది. ఆషికతో అతని కెమిస్ట్రీ అలరించింది. నాగ్, నరేష్, రాజ్ తరుణ్ స్నేహం మరొక ప్రధాన ఆకర్షణ. శివేంద్ర దాశరధి ఫ్రేమ్‌లను అద్భుతంగా చూపించారు. ఎంఎం కీరవాణి తన ఆకర్షణీయమైన స్కోర్‌తో డిఫరెంట్ మూడ్‌లను సెట్ చేసారు. నాగ్ ఇంట్రోకి ట్రెండీ, జాజీ మ్యూజిక్ పాత్రను మరింత అద్భుతంగా మలిచింది. చంద్రబోస్ లిరిక్స్ అందిస్తుండగా, బ్లాక్ బస్టర్ రైటర్ ప్రసన్న కుమార్ బెజవాడ ఈ చిత్రానికి కథ, సంభాషణలు రాశారు. 'నా సామిరంగ' 2024లో సంక్రాంతికి థియేట్రికల్ రిలీజ్ అవుతుంది.



# భారీ బడ్జెట్ మూవీ డంకీ బుకింగ్స్ ఓపెన్




కింగ్ ఖాన్ షారూక్, సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ రాజ్‌కుమార్ హిరాని కాంబినేషన్‌లో రూపొందుతోన్న భారీ బడ్జెట్ మూవీ డంకీ. డిసెంబర్ 21న ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ అవుతున్న ఈ సినిమాపై అంచనాలు పీక్స్‌కి చేరుకున్నాయి. ఇప్పటికే డంకీ సినిమా నుంచి విడుదలైన సాంగ్స్, ట్రైలర్‌తో డైరెక్టర్ ప్రేక్షకులకు హృదయాలను హత్తుకునే ఓ కొత్త ప్రపంచాన్ని పరిచయం చేయబోతున్నారని స్పష్టమైంది. సినిమాను ఎప్పుడెప్పుడు చూస్తామా అని ఫ్యాన్స్, ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ప్రస్తు తం డంకీ అడ్వాన్స్ బుకిం గ్స్ ఓపెన్ అయ్యాయి. దీంతో సినిమాపై తమకున్న అభిమానాన్ని ప్రేక్షకులు చూపిస్తున్నారు. మన దేశంలోనే కాదు, ఓవర్ సీస్‌లోనూ డంకీ అడ్వాన్స్ బుకింగ్స్‌లో టికెట్స్ చకచకా బుక్ అవుతు న్నాయి. ఈ ఏడాది షారూక్ వర్సెస్ షారూక్ అనేలా తన రికార్డులను తనే తిరగ రాసుకుంటున్నారు కింగ్ ఖాన్. డంకీ చిత్రంలో టాలెంటెడ్ ఆర్టిస్టులు ప్రేక్షకులను మెప్పించటానికి సిద్ధమవుతున్నారు. బోమన్ ఇరాని, తాప్సీ పన్ను, విక్కీ కౌశల్, విక్రమ్ కొచ్చర్, అనీల్ గ్రోవర్ సహా బాలీవుడ్ బాద్ షా షారూక్ ఖాన్ ప్రేక్షకుల హృాద యాలను దోచుకోనున్నారు. ఏ జియో స్టూడి యోస్, రెడ్ చిల్లీస్ ఎంటర్‌టైన్మెంట్, రాజ్‌కుమార్ హిరాణి ఫిల్మ్స్ బ్యానర్స్ ప్రొ రాజ్ కుమార్ హిరాణి, గౌరి ఖాన్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అభిజీత్ జోషి, రాజ్ కుమార్ హిరాణి, కణిక థిల్లాన్ ఈ చిత్రా నికి ర్చ్యితలు. ఈ చిత్రం క్రిస్మస్ సందర్భంగా ప్రపంచ వ్యాప్తంగా భారీ ఎత్తున డిసెంబర్ 21న రిలీజ్ అవుతుంది.

# సలార్
## రాజమౌళి టీజర్ కే

పాన్ ఇండియా హీరో ప్రభాస్ నటించిన 'సలార్' మూవీ మరో ఐదు రోజుల్లో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. రిలీజ్ టైం దగ్గర పడటంతో మూవీ టీం సినిమాకు సంబంధించి మరో యాక్షన్ టీజర్ ను రిలీజ్ చేసేందుకు రెడీ అయింది. దాంతోపాటు దర్శక ధీరుడు ఎస్. ఎస్ రాజమౌళితో ఓ స్పెషల్ ఇంటర్వ్యూ ని కూడా ప్లాన్ చేసింది. ప్రభాస్, ప్రశాంత్ నీల్, పృాఎధ్వీరాజ్ సుకుమారన్.. ఈ ముగ్గురిని రాజమౌళి తనదైన స్టైల్ లో ఇంటర్వ్యూ చేయబోతున్నారు. యాక్షన్ ట్రైలర్ ఏమోగానీ ఫ్యాన్స్ తో పాటు సినీ లవర్స్ అంతా ఈ స్పెషల్ ఇంటర్వ్యూ కోసం ఎంతో ఎక్సైటింగ్ గా వెయిట్ చేస్తున్నారు. ఈ క్రమంలోనే తాజాగా ఈ ఇంటర్వ్యూకి సంబంధించి ఓ శాంపిల్ ని వదిలారు మేకర్స్. అంటే ఇంటర్వ్యూ కు సంబంధించి ఇది ఓ చిన్న టీజర్ అని అనుకోవచ్చు. తాజాగా రిలీజ్ అయిన ఈ వీడియో క్లిప్ లో కేవలం రాజమౌళి మాత్రమే కనిపించాడు. రాజమౌళి అని చెబుతుంటే బ్యాగ్రౌండ్ లో సలార్ బీజీయం వస్తుంది. జస్ట్ శాంపిల్ గా వదిలిన టీజర్ ఇలా ఉందంటే రిలీజ్ అవ్వబోయే ప్రోమో, ఆ తర్వాత ఫుల్ ఇంటర్వ్యూ ఇంకే రేంజ్ లో ఉంటుందో అని డార్లింగ్ ఫ్యాన్స్ అంతా ఈ ఇంటర్వ్యూ కోసం ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట వైరల్ గా మారింది. రాజమౌళితో ఈ ఒక్క ఇంటర్వ్యూ తప్పితే మూవీ టీం ఇంకెలాంటి ప్రమోషన్స్ ని ప్లాన్ చేయలేదు. ఆఖరికి ప్రీ రిలీజ్ ఈవెంట్ ని కూడా క్యాన్సిల్ చేశారు. ప్రభాస్ సినిమా కాబట్టి ప్రమోషన్ చేయకపోయినా సలార్ కి హైప్ మాత్రం నెక్స్ట లెవెల్ లో ఉంది.





# సోదరా నుంచి సెకండ్ సింగిల్


సంపూర్ణేష్ బాబు, సంజోష్, ప్రాచీ బంసాల్, ఆరతి గుప్తా హీరో హీరోయిన్లుగా మన్ మోహన్ మేనంపల్లి దర్శకత్వంలో వస్తున్న సినిమా సోదరా. క్యాన్స్ ఎంటర్‌టైన్మెంట్స్ మరియు మాంక్ ఫిలిమ్స్ పై చంద్ర చగంలా నిర్మాత గా నిర్మిస్తున్నారు. ఇప్పటికే సినిమా నుంచి విడుదలైన ఫస్ట్ లుక్ మరియు ఫస్ట్ సాంగ్ అన్నంటే దోస్తే సోదరా మంచి సక్సెస్ అందుకోగా ఇప్పుడు ఈ సినిమాకి సంబంధించిన సెకండ్ సింగిల్ పిల్లా పిల్లా సాంగ్ విడుదలైంది. ఇంతకుముందు విడుదలైన అన్నంటే దోస్తే సోదరా సాంగ్ అన్నదమ్ముల మధ్యన అనుబంధాన్ని తెలిపితే ఇప్పుడు రిలీజ్ అయిన పిల్ల పిల్ల సాంగ్ ఒక ఫ్రెష్ ఫీల్ తో మంచి లవ్ రొమాంటిక్ సాంగ్ గా ఉంది. ఈ సాంగ్ లో సంపూర్ణేష్ బాబు లుక్స్ చాలా కొత్తగా ఉన్నాయి. నన్ను చూసి నావే పిల్ల నా కలలే నిజమయ్యేలా అంటూ సాగే సెకండ్ సింగిల్ చాలా బావుంది.



# మిస్టర్ బచ్చన్ ఘనంగా ప్రారంభం



మాస్ మహారాజా రవితేజ బిగ్ బి అమితాబ్ బచ్చన్‌కి వీరాభిమాని, హిందీలో అనర్గళంగా మాట్లాడగలరు. తన కొన్ని సినిమాలలో బిగ్ బిని అనుకరిస్తూ అలరించారు. అసలు విషయానికి వస్తే.. బ్లాక్‌బస్టర్ డైరెక్టర్ హరీష్ శంకర్‌తో రవితేజ చేస్తున్న క్రేజీ ప్రాజెక్ట్‌కు 'మిస్టర్ బచ్చన్' అనే పవర్ టైటిల్ ఖరారు చేశారు. టైటిల్ పోస్టర్ రవితేజ అమితాబ్ బచ్చన్ ఐకానిక్ పోజ్‌ను అనుకరిస్తున్నట్లు అద్భుతంగా ప్రజెంట్ చేస్తోంది. రవితేజ పాత స్కూటర్‌పై షేడ్స్‌తో స్టైల్‌గా కూర్చుని కనిపిస్తున్నారు. అతని వెనుక నటరాజ్ థియేటర్, అమితాబ్ బచ్చన్ ఇమేజ్ చూడవచ్చు. అతను సినిమా లవరా? సినిమాలో అమితాబ్ బచ్చన్‌కి వీరాభిమానా? 'బిగ్ బి-నామ్ తో సునా హోగా' అనే పాపులర్ డైలాగ్ ఈ సినిమా ట్యాగ్ లైన్. టైటిల్ పోస్టర్ మాస్, అభిమానులు, అన్ని వర్గాల ప్రేక్షకులను ఖచ్చితంగా మెప్పిస్తుంది. ఈ మ్యాజికల్ మాస్ కాంబోలో రవితేజ సరసన భాగ్యశ్రీ బోర్సే కథానాయిక గా నటిస్తోంది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి వివేక్ కూచిభొట్ల సహ నిర్మాత. పనోరమా స్టూడియోస్, టి-సిరీస్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని ప్రజెంట్ చేస్తున్నాయి. మిక్కీ జె మేయర్ సంగీతం అందిస్తుండగా, అయనంక బోస్ సినిమాటోగ్రఫీని అందిస్తున్నారు. ఈ చిత్రానికి అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైనర్ కాగా, ఎడిటింగ్ ఉజ్వల్ కులకర్ణి. చిత్రబృాఎందం, అతిధుల సమక్షంలో ఈ చిత్రం గ్రాండ్‌గా లాంచ్ అయింది. హీరో రవితేజ, నిర్మాత టీజీ విశ్వ ప్రసాద్, వివేక్ కూచిభొట్ల, రఘు రామకృాఎష్ణ స్క్రిప్ట్‌ను దర్శకుడు హరీష్ శంకర్‌కి అందజేశారు. రవితేజపై చిత్రీకరించిన ముహూర్తపు షాట్ కు కుమార్ మంగత్ పాఠక్ క్లాప్ కొట్టగా, కె రఘు రామకృాఎష్ణ, టిజి భరత్ కలిసి కెమెరా స్విచాన్ చేసారు. ముహూర్తం షాట్‌కు వివి వినాయక్ గౌరవ దర్శకత్వం వహించారు.



# డిసెంబర్ 29న ఉమాపతి

గ్రామీణ ప్రేమ కథా చిత్రాలకు ఆడియెన్స్ సపోర్ట్ ఎల్లప్పుడూ ఉంటుంది. ఇప్పుడు అలాంటి ఓ కథతో ఉమాపతి అనే చిత్రం రాబోతోంది. ఈ సినిమాలో అనురాగ్ హీరోగా నటిస్తుండగా.. చిన్నారి పెళ్లికూతురు ఫేమ్ అవికా గోర్ హీరోయిన్‌గా నటిస్తోంది. క్రిషి క్రియేషన్స్ బ్యానర్ మీద ఈ చిత్రాన్ని కే.కోటేశ్వర రావు నిర్మిస్తుండగా.. సత్య ద్వారంపూడి దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి విడుదలైన పోస్టర్లు, పాటలు, టీజర్ ఇలా అన్నీ కూడా పాజిటివ్ బజ్ను సొంతం చేసుకున్నాయి. తాజాగా ఈ చిత్రం నుంచి ట్రైలర్ను విడుదల చేశారు. ఇక ఈ ట్రైలర్ చూస్తుంటే అందమైన గ్రామీణ వాతావరణం, ఊర్లోని రకరకాల మనస్తత్వాలున్న మనుషులు, అల్లరి చిల్లరగా తిరిగే హీరో.. రెండు ఊర్ల మధ్య ఏవో గొడవలు ఉన్నట్టు.. ఆ గొడవలే హీరో హీరోయిన్ల ప్రేమకు అడ్డంకిలా మారేట్టు చూపించిన సీన్లు బాగున్నాయి. ట్రైలర్లో సహజత్వం ఉట్టి పడుతోంది. విజువల్స్ ఎంతో నేచురల్గా ఉన్నాయి. ఆర్ఆర్ చక్కగా ఉంది. కుటుంబ సమేతంగా చూడదగ్గ వినోదాత్మకంగా చిత్రంగా తెరకెక్కించినట్టు ట్రైలర్ చూస్తే తెలుస్తోంది. ఫిదా వంటి బ్లాక్ బస్టర్ మూవీకి పని చేసిన మ్యూజిక్ డైరెక్టర్ శక్తికాంత్ కార్తీక్ ఈ చిత్రానికి సంగీతం అందించారు. ఈ సినిమాకు రాఘవేంద్ర కెమెరామెన్గా, గౌతమ్ రాజు, నానిలు ఎడిటర్లుగా పని చేశారు. వెంకట్ ఆరే ఆర్ట్ డిపార్ట్మెంట్ను, చంద్రబోస్, మూర్తి దేవగుప్తపు, భాస్కర భట్ల పాటల రచయితలుగా పని చేశారు. ఈ మూవీ డిసెంబర్ 29న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.



# శోభిత హ్యాండ్ బ్యాగ్ గుట్టు

గూఢాచారి చిత్రంలో అద్భుత నోట్స్ ఆక్టుకున్న శోభిత ధూళిపాళ 'మేజ్ర్' చిత్రంలోను అతిథి పాత్రతో మెప్పించింది. 'మేడ్ ఇన్ హెవెన్ సీజన్ 2', 'ది నైట్ మేనేజర్' సిరీస్ ల్లో తన నటనతో మంత్రముగ్ధం చేసింది. శోభితా ధూళిపాళ స్టైగా అద్భుతమైన సమీక్షలను పొందింది. ఈ బ్యూటీ సోష్ల మీడియాల్లో ఎంతో యాక్టివ్‌గా ఉంది. తాజాగా మేకప్ సీక్రెట్స్, ఫిట్‌నెస్ రొటీన్ కి సంబంధించిన చాలా సంగ్తుల్ని ముచ్చటించింది. మీ హ్యాండ్ బ్యాగ్‌లో ఎల్లప్పుడూ ఏం తీసుకెళ్తారు? నా ఇంటి తాళాలు, చాక్లెట్, ఫోన్, ఇయర్‌ఫోన్‌లు, లిప్ బామ్, ఆ బ్రౌన్ పింక్ .. రోజీ బ్రౌన్ లాంటి లిప్ కలర్ ఉంటాయి. ఎందుకంటే ఈ క్ర్ష పెదవి చెంపపైకి వెళ్లవచ్చని నాకు అనిపిస్తుంది. నేను మల్టీటాస్క్, లిప్ బామ్ , ఒక చెంప రంగులో ఉండే ఉత్పత్తులను ఇష్టపడుతున్నాను. ఎందుకంటే ఇది రెండింటికీ వర్తిస్తుంది. మీరు ఆహారం, తాళాలు, ఇయర్‌ఫోన్‌లు, పుస్తకం, పెన్సిల్ లేదా చిన్న నోట్‌ప్యాడ్ వంటివి కూడా నా బ్యాగ్‌లో ఉంటాయి. ఆల్వేస్ ఆన్ స్కిన్ ఫౌండేషన్.. ఇది కొత్త ఫార్ములా .. వారు చర్మ సంరక్షణ పదార్థాలను చేర్చడం ఆశ్చర్యంగా ఉంది. నిజానికి నాకు పొడి చర్మం ఉంది. కాబట్టి నాకు ఇలాంటి ఫార్ములా అద్భుతమైనది. మన దేశంలో నాలా డీహైడ్రేషన్‌కు గురైన చాలా మంది ప్రజలు ఒత్తిడి లేకుండా సంతోషంగా దీన్ని ఉపయోగించవచ్చని నేను భావిస్తున్నాను. సెట్‌లో నేను నిద్రలేచి, కాఫీ తాగి, సెట్‌కి వెళ్లి, సిద్ధంగా ఉండాలి అని అనుకుంటాను. అన్ని సమయాలలో చాలా సంగీతం వింటాను. షూటింగ్ చేయ్డం తిన్డం అల్వాటు. నేను పని చేస్తున్నప్పుడు నా ఫోన్‌లో ఎక్కువ సమయాన్ని వెచ్చించను. ఎందుకంటే నేను రోజూ చాలా నిజాయితీగా వినోదాన్ని పొంద్ను. ఉత్సాహంగా ఉంటాను. నిజాయితీగా ఉంటాను. అంద్రితో మాట్లాడుతూనే మ్ధ్య మధ్యలో కూడా షూట్ కి వెళ్తాను. నాకు అది ఇష్టం. ఆ ప్రపంచం నుండి విడిపోయి నా ఫోన్‌లోకి రావడం నాకు ఇష్టం లేదు. సెలవు రోజున ఇదంతా చాలా యాదృాఎచ్ఛికంగా ఉంటుంది. నేను నా డ్యాన్స్ క్లాస్‌ని ఆస్వాధిస్తాను. ఇటీవల వర్కవుట్ చేయడం ప్రారంభిస్తానని అనుకుంటున్నాను.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.